


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

బుధవారం | 13 నవంబర్ 2024 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 22

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, కార్తీక మాసం ద్వాదశి ఉ.10.02, రేవతి రా.1.47 వర్జ్యం మ.2.37 నుంచి 4.06 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.23 నుంచి 1.08 వరకు

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్‌లు



5 లో

● అమ్మకాల ఎఫెక్ట్... ● నిన్న ఫ్లాట్ గా ముగిసిన స్టాక్ మార్కెట్ ● నేడు 820 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్ ● నిఫ్టీకి 257 పాయింట్ల నష్టం ● భారీగా నష్టపోయిన బ్యాంకింగ్ షేర్లు

## నాకు నువ్వు.. నీకు నేను..



6 లో

● కిమ్-పుతిన్ మధ్య రక్షణ ఒప్పందం ● రెండు దేశాల స్నేహంపై పాశ్చాత్య దేశాలు ఆందోళన

ఉత్తరకొరియా-రష్యా మధ్య స్నేహం మరింత బలపడుతోంది. శత్రుదేశం నుంచి దాడి జరిగితే ఈ రెండు ఒకదానికొకటి సహకరించుకునేలా రక్షణ ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి.

## అభివృద్ధిని అడ్డుకోవటంలో

# ప్రతిపక్షాలు పీహెచ్‌డీ

● ప్రతిపక్షాలు పీహెచ్‌డీ చేశాయి ● మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని మోడీ ● గత రెండున్నరేళ్లలో డబుల్ స్పీడ్‌తో అభివృద్ధి ● ఇక్కడ 12 వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి ● నూతన విమానాశ్రయాలు కూడా అందుబాటులోకి ● ఆదివాసీ కమ్యూనిటీని విచ్ఛిన్నం చేయాలని కాంగ్రెస్ చూస్తోంది

ప్రతిపక్షాలపై ప్రధాని నరేంద్రమోడీ మరోసారి విరుచుకుపడ్డారు. అభివృద్ధిని అడ్డుకోవడంలో వారు పీహెచ్‌డీ చేశారంటూ దుయ్యబట్టారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. చంద్రాపుర్‌లో నిర్వహించిన సభలో పాల్గొన్న ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. భాజపా, శివసేన, ఎన్‌సీపీ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో మహారాష్ట్ర గత రెండున్నరేళ్లలో డబుల్ స్పీడ్‌తో అభివృద్ధి చెందిందన్నారు. అయితే.. అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు.



6 లో



2 లో

## సమస్యల పరిష్కారానికి వేదిక

# అసెంబ్లీ

● అసెంబ్లీలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో వర్క్ షాప్ ● అసెంబ్లీ సమావేశాలు, బడ్జెట్ వంటి అవకాశాలపై వర్క్ షాపు ● తొలిసారి ఎమ్మెల్యేలైన వారికి బడ్జెట్‌పై అవగాహన కోసం వర్క్ షాప్ ● బడ్జెట్‌పై పిఆర్‌ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ సంస్థ ప్రతినిధుల ప్రజెంటేషన్

బడ్జెట్ సమావేశాలపై ఎమ్మెల్యేలకు అవగాహన ఉండాలని, మీకు వచ్చే మంచి ఆలోచనలు సభలో పంచుకోండిని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కోరారు. మంగళవారం అసెంబ్లీలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో వర్క్ షాప్ జరిగింది.



6 లో

## బెదిరింపు కాల్స్‌తో ఢిల్లీ వ్యాపారులు హడల్

● కొంతకాలంగా గ్యాంగ్‌స్టర్ల నుంచి కాల్స్ ● బిల్డర్లు, స్థిరాస్తి వ్యాపారులు, నగలు, కార్ల షోరూం యజమానులే లక్ష్యం ● ఇప్పటికి 160 కాల్స్ వచ్చినట్లు పోలీసులు నిర్ధారణ

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## డ్రోన్లతో గంజాయిపై

# యుద్ధం

● బాబు సక్సెస్ ● సీఎం విజన్‌ను వాస్తవం చేసిన పోలీసులు ● అల్లూరి సీతారామరాజు జిల్లాలో గంజాయి సాగును గుర్తించి, ధ్వంసం చేసిన పోలీసులు ● సోషల్ మీడియాలో బాబును ప్రశంసిస్తున్న ప్రజలు

వివరాలు-6లో



కొద్ది రోజుల క్రితం అమరావతి డ్రోన్ సమ్మిట్ 2024ను ఏపీ ప్రభుత్వం ఘనంగా నిర్వహించిన సంగతి తెలిసిందే. డ్రోన్ల టెక్నాలజీ ఓ గేమ్ ఛేంజర్ అని, డ్రోన్ల సాయంతో రౌడీ షీటర్లకు, అసాంఘిక శక్తులకు చంద్రబాబు ఛాలెంజ్ విసిరారు. డ్రోన్ల ద్వారా విజిబుల్ పోలీసింగ్ తగ్గిస్తామని, ఇన్విజిబుల్ పోలీసింగ్ ద్వారా అసాంఘిక శక్తులు, రౌడీ షీటర్ల ఆట కట్టిస్తామని అన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్‌ల అధ్యయనం కోసం

# రూ. 2.27 కోట్ల నిధులు

● కుప్పం, శ్రీకాకుళం, నాగార్జునసాగర్, తుని - అన్నవరం, తాడేపల్లి గూడెం, ఒంగోలులో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల అభివృద్ధికి ప్రతిపాదనలు.. ● ఎయిర్ పోర్టు ఆథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 9 అంశాలపై అధ్యయనం ● మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



3 లో

## ఏపీపీఎస్సీ గ్రూప్ 2 మెయిన్స్ పరీక్ష వాయిదా



2 లో

● షెడ్యూల్ ప్రకారం 2025 జనవరి 5వ తేదీన గ్రూప్ -2 మెయిన్స్ పరీక్ష ● 2025 ఫిబ్రవరి 23వ తేదీకి గ్రూప్ -2 మెయిన్స్ వాయిదా వేసిన ఏపీపీఎస్సీ

## యూపీపీఎస్సీ కార్యాలయం వద్ద

# తీవ్ర ఉద్రిక్తత



6 లో

● భారీగా తరలివచ్చిన నిరుద్యోగులు ● పరీక్షలన్నీ ఒకే రోజు నిర్వహించాలని డిమాండ్

ఉత్తరప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయం దగ్గర తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పెద్ద ఎత్తున నిరుద్యోగులు, ఆశావహులు ప్రయాగ్‌రాజ్‌లోని యూపీపీఎస్సీ కార్యాలయం ఎదుట మోహరించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థి సంఘాలు తమ నిరసనను కొనసాగిస్తున్నారు.

## అంతా ఇంతే!




అందుకేనేమో సార్ కేసులు పెట్టి ఇక్కడికి పంపిస్తున్నారు

## నేడే జార్ఖండ్‌లో

# పోలింగ్



6 లో

● పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటున్న సిబ్బంది ● ఏర్పాట్లు పూర్తి

జార్ఖండ్‌లో బుధవారం తొలి విడత పోలింగ్ జరగనుంది. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎన్నికల సిబ్బంది.. ఈవీఎంలు తీసుకుని పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్తున్నారు. మరోవైపు ఎన్నికల అధికారులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ భద్రత ఏర్పాటు చేశారు.

## ప్రజ్వల్ రేవణ్ణ బెయిల్ పిటిషన్ కొట్టివేత



6 లో

## బెంచ్ మారిన పిటిషన్

● న్యాయమూర్తి నాట్ బిఫోర్ మి ప్రకటన చేయడం వల్ల ● జగన్ అక్రమాల కేసుపై దాఖలైన పిటిషన్ ● సుప్రీంకోర్టులో కీలక పరిణామం



2 లో

## పెట్టుబడుల సాధనలో

# జోరుమీదున్న ఏపీ

● ప్రభుత్వ నూతన పాలసీలు సత్ఫలితాలను ఇస్తున్నాయి ● భారీ ప్రాజెక్టులకు ఎస్కార్ట్ ఆఫీసర్లుగా ఐఎఎస్ అధికారులు ● స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు ఏపీ కేంద్రంగా నిలుస్తుంది ● ప్రాజెక్టు ద్వారా రాష్ట్రానికి రూ.57,650 కోట్ల ఆదాయంతో పాటు 2. 5 లక్షల మందికి ఉద్యోగ , ఉపాధి అవకాశాలు



2 లో

## భారతీయ మద్దతుదారులకు

# ట్రంప్ పెద్దపీట



6 లో

● ఇప్పటికే ఎన్‌ఎస్‌ఏగా మైక్ వాల్జ్ నియామకం ● విదేశాంగ కార్యదర్శిగా మార్కో రుబియో ఎంపిక..?

డొనాల్డ్ ట్రంప్ ఘన విజయం తర్వాత తన అడ్మినిస్ట్రేషన్ కూర్పును సిద్ధం చేసుకునే పనిలో ఉన్నారు. ముఖ్యంగా భారతీయ అనుకూల అమెరికన్లకు ట్రంప్ పెద్దపీట వేస్తున్నారు. ఇప్పటికే జాతీయ భద్రతా సలహాదారుగా మైక్ వాల్జ్‌ని నియమించుకున్నారు. యూఎస్ సెనెట్‌లో ఇండియా కాకస్ అధిపతిగా ఉన్నారు.

సూర్య
విజయవాడ
బుధవారం
13 నవంబర్ 2024





## మీరేం మాట్లాడుతున్నారో నేను గమనిస్తున్నా

ఏపీలో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు, రెండోసారి ఎన్నికైన ఎమ్మెల్యేలకు నేడు బడ్జెట్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. అసెంబ్లీ కమిటీ హాల్ లో జరిగిన ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు శాసనసభ్యులతో మాట్లాడారు. వారికి సభా కార్యక్రమాలపై అవగాహన కలిగించడంతో పాటు, రాజకీయ కెరీర్ పైనా విలువైన సూచనలు అందించారు. చంద్రబాబు వ్యాఖ్యల హైలైట్స్ : బడ్జెట్ సమావేశాలపై ఎమ్మెల్యేలకు అవగాహన ఉండాలి... మీకు వచ్చే మంచి ఆలోచనలు సభలో పంచుకోండి. ప్రభుత్వం తెచ్చే బిల్లులు, పాలసీలపై ప్రతి ఎమ్మెల్యే అధ్యయనం చేయాలి. పబ్లిక్ గవర్నెన్స్ లో ఎమ్మెల్యేలనూ భాగస్వామలను చేస్తాం. ప్రజలు మనపై అనేక ఆశలు పెట్టుకున్నారు... నమ్మకం పెట్టుకున్నారు. ప్రజల నమ్మకం మేరకు వారి సమస్యలపై సభలో చర్చించాలి. అర్థవంతమైన చర్చలకు సభ వేదిక కావాలి నేను 1978లో మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచాను... 1980లో మంత్రి అయ్యాను. ఇప్పటికి 9 సార్లు ఎమ్మెల్యేగా గెలిచాను... 4 సార్లు సీఎం అయ్యాను. వరుసగా విజయం సాధించడం అనేది మన పనితనం, పార్టీ నిర్మాణాన్ని బట్టి ఉంటుంది. మొన్నటి ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పోటీ చేశాయి. చాలామంది కొత్త వ్యక్తులు ఎమ్మెల్యేలుగా వచ్చారు. టీడీపీ నుండి 61 మంది, జనసేన నుండి 15 మంది, బీజేపీ నుండి నలుగురు, వైసీపీ నుండి నలుగురు ఎమ్మెల్యేలు కొత్తగా ఎన్నికయ్యారు. మొత్తం 84 మంది కొత్తవారు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రెండో సారి ఎమ్మెల్యేలుగా గెలిచిన వారు 30 మంది టీడీపీ నుంచి ఉన్నారు. ఒకప్పుడు అసెంబ్లీ ప్రొసిడింగ్స్ ఆల్ ఇండియా రేడియో, దూరదర్శన్ లో వచ్చేవి. కానీ ఇప్పుడు లైవ్, సోషల్ మీడియాలో కూడా ప్రసారం అయ్యే దాకా టెక్నాలజీ వచ్చింది ఎమ్మెల్యేలుగా గెలిచిన వాళ్ళం సభలో పబ్లిక్ పాలసీలు రూపొందిస్తాం.

# సమస్యల పరిష్కారానికి శాసన సభే వేదిక

**● అసెంబ్లీలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో వర్క్ షాప్ ● అసెంబ్లీ సమావేశాలు, బడ్జెట్ వంటి అవకాశాలపై వర్క్ షాపు ● తొలిసారి ఎమ్మెల్యేలైన వారికి బడ్జెట్ పై అవగాహణ కోసం వర్క్ షాప్ ● బడ్జెట్ పై పిఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ సంస్థ ప్రతినిధుల ప్రజెంటేషన్**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బడ్జెట్ సమావేశాలపై ఎమ్మెల్యేలకు అవగాహన ఉండాలని, మీకు వచ్చే మంచి ఆలోచనలు సభలో పంచుకోండిని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కోరారు. మంగళవారం అసెంబ్లీలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో వర్క్ షాప్ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ...ప్రభుత్వం తెచ్చే బిల్లులు, పాలసీలపై ప్రతి ఎమ్మెల్యే అధ్యయనం చేయాలని, పబ్లిక్ గవర్నెన్స్ లో ఎమ్మెల్యేలనూ భాగస్వామలను చేస్తామని చెప్పారు. ప్రజలు మనపై అనేక ఆశలు పెట్టుకున్నారని, ఆ మేరకు వారి సమస్యలపై సభలో చర్చించాలన్నారు. అర్థవంతమైన చర్చలకు సభ వేదిక కావాలని కోరారు. తాను 1978లో మొదటి సారి ఎమ్మెల్యేగా గెలిచానని, 1980లో మంత్రి అయ్యానని చెప్పారు. నేను ఇప్పటికి 9 సార్లు ఎమ్మెల్యేగా గెలిచాను...4 సార్లు సీఎం అయ్యానని చెప్పారు. వరుసగా విజయం సాధించడం అనేది మన పనితనం, పార్టీ నిర్మాణాన్నిబట్టి ఉంటుందన్నారు. మొన్నటి ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పోటీ చేశాయి. చాలామంది కొత్త వ్యక్తులు



ఎమ్మెల్యేలుగా వచ్చారు. ఒకప్పుడు అసెంబ్లీ ప్రొసెడింగ్స్ ఆల్ ఇండియా రేడియో, దూరదర్శన్ లో వచ్చేవి. కానీ ఇప్పుడు లైవ్, సోషల్ మీడియాలో కూడా ప్రసారం అయ్యే దాకా టెక్నాలజీ వచ్చిందన్నారు. ఎమ్మెల్యేలుగా గెలిచిన వాళ్ళం సభలో పబ్లిక్ పాలసీలు రూపొందిస్తామని, ఈ పాలసీలు ప్రజా జీవితంలో మార్పులు తెస్తాయన్నారు. గతంలో కొందరు ఎమ్మెల్యేలను విదేశాలకు పంపి ఆయా దేశాలు సాధించే ఫాస్ట్ గ్రోత్ రేట్ గురించి స్టడీ చేయించామని చెప్పారు. మనం తెచ్చే పాలసీలే రాష్ట్రంలోని సమస్యలకు శాశ్వత పరిష్కారాలను చూపిస్తాయని చెప్పారు. గతంలో ఒక సబ్జెక్టుపై ఎంత సమయమైనా చర్చించేవాళ్లం. రానురాను ఎమ్మెల్యేలకు సబ్జెక్టు నేర్చుకోవాలనే ఆసక్తి తగ్గుతోందన్నారు. ఇది మంచిది కాదు. నిరంతరం నేర్చుకోవాలి. తెలుసుకోవాలన్నారు. మీలో ఇప్పుడు ఎవరు ఏ సబ్జెక్టు మాట్లాడుతున్నారో నేను కూడా నోట్ చేసుకుంటున్నానని చెప్పారు. శాఖల్లో ఏం జరుగుతుందో మీకు అవగాహన లేకపోతే నియోజకవర్గానికి ఏం అవసరమో మీకు తెలియదన్నారు. బడ్జెట్ సమావేశాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం. అసెంబ్లీలో నాడు ఎన్టీఆర్, సుందరయ్య ఏం మాట్లాడారో ఇప్పుడు పుస్తకాల రూపంలో వస్తున్నాయని చెప్పారు. కేంద్రం కూడా ఎంపీలకు ట్రైనింగ్ ప్రోగ్రామ్ లు పెడుతోంది. మీ నాలెడ్జ్, వినూత్న ఆలోచనలను సభలో పంచుకుంటే తప్పకుండా వినియోగించుకుంటామని వివరించారు. కేంద్ర బడ్జెట్ లో కూడా ఏ విధమైన నిధుల కేటాయింపులు ఉన్నాయో స్టడీ చేసుకుంటే మీకు ఉపయోగపడుతుంది.పని చేయాలన్న ఆసక్తి మీలో ఉంటే ఏదైనా సాధ్యమవుతుంది. మీరంతా ఆదర్శవంతమైన ఎమ్మెల్యేలుగా ఉండాలన్నారు. సభలో ప్రతిపక్షం లేదు కదా మనకేముంది అని అనుకోవద్దు. వాళ్లకు బాధ్యత లేదు...కానీ మనకు ఉంది. మనం ప్రజలకు జవాబుదారీగా పనిచేద్దామన్నారు. ప్రజలకు ఏం అవసరమో...ప్రజలకు ఏం చేశామో చెప్పడానికి అసెంబ్లీ ఒక వేదిక. అసెంబ్లీకి మేము పంపిన ప్రతినిధి మా కోసం ఏం మాట్లాడుతున్నారని ప్రజలు ఎప్పుడూ గమనిస్తారని వివరించారు. సమస్యలపై మాట్లాడకుండా బూతులు తిడితే ప్రజలు ఎట్టిపరిస్థితుల్లో స్వాగతించరు. గతంలో అదే జరిగిందన్నారు. విజన్-2047పై మీ అందరి అభిప్రాయాలు తెలియజేయండి. మంచి చర్చ, సమస్యల పరిష్కారానికి శాసన సభ, శాసన మండలి ఇకపై వేదికగా నిలవాలని కోరారు.

## మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి పవన్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. ఇటీవల కేంద్ర హోంమంత్రి అమిత్ షాను పవన్ కళ్యాన్ న్యూఢిల్లీలో కలిసిన సమయంలో మహారాష్ట్ర ఎన్నికల ప్రస్తావన వచ్చాంది. ఈ సందర్భంగా మహారాష్ట్రలో తెలుగు ప్రజలు ఉన్న ప్రాంతాల్లో బీజేపి తరఫున ప్రచారం చేయాలని అమిత్ షా కోరారు. ఈ ప్రతిపాదనకు పవన్ అంగీకరించడంతో ఈ నెల 16, 17న ప్రచారానికి సంబంధించిన షెడ్యూల్ ఖరారు అయింది. ఈ నెల 20న జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం విదితమే.

## ఏపీపీఎస్సీ గ్రూప్ 2
## మెయిన్స్ పరీక్ష వాయిదా




అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో గ్రూప్-2 పరీక్షలు వాయిదా పడ్డాయి.. గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష వాయిదా వేస్తున్నట్టు ప్రకటించింది ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ).. మెయిన్స్ పరీక్షను వాయిదా వేయాలంటూ గ్రూప్-2 అభ్యర్థుల నుంచి వస్తోన్న విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న ఏపీపీఎస్సీ.. గ్రూప్-2 మెయిన్స్ ను రీషెడ్యూల్ చేస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది.. పాత షెడ్యూల్ ప్రకారం 2025 జనవరి 5వ తేదీన గ్రూప్ -2 మెయిన్స్ పరీక్ష నిర్వహించాల్సి ఉండగా.. 2025 ఫిబ్రవరి 23వ తేదీకి గ్రూప్ -2 మెయిన్స్ వాయిదా వేసినట్టు ప్రకటించింది ఏపీపీఎస్సీ.. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను వెబ్ సైట్లో సందర్శించాలని పేర్కొంది ఏపీపీఎస్సీ.కాగా, గతేడాది డిసెంబర్ 7న 897 ఉద్యోగాల భర్తీకి ఏపీపీఎస్సీ గ్రూప్-2 నోటిఫికేషన్ జారీ చేసింది. గ్రూప్-2కు 4 లక్షల 83వేల 535 మంది అభ్యర్థులు అప్లికేషన్లు పెట్టుకోగా.. ఈ ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్షకు 4 లక్షల 4 వేల 37 మంది హాజరయ్యారు. వారిలో 92 వేల 250 మంది మాత్రమే ప్రధాన పరీక్షకు అర్హత సాధించిన విషయం విదితమే.. ఇక, ఈ ఏడాది జులై 28న మెయిన్స్ పరీక్షలు జరగాల్సి ఉండగా అభ్యర్థుల విజ్ఞప్తితో కూటమి సర్కారు జనవరి 5న గ్రూప్-2 మెయిన్స్ నిర్వహించాలని నిర్ణయించారు. కానీ, మరోసారి అభ్యర్థుల నుంచి విజ్ఞప్తి వస్తుండడంతో.. 2025 జనవరి 5వ తేదీన జరగాల్సిన గ్రూప్ -2 మెయిన్స్ పరీక్ష.. ఫిబ్రవరి 23వ తేదీకి వాయిదా వేసినట్టు ఏపీపీఎస్సీ ప్రకటించింది.

# పెట్టుబడుల సాధనలో ఏపీ జోరు

**● ప్రభుత్వ నూతన పాలసీలు సత్ఫలితాలను ఇస్తున్నాయి ● భారీ ప్రాజెక్టులకు ఎస్కార్ట్ ఆఫీసర్లుగా ఐఎఎస్ అధికారులు ● స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు ఏపీ కేంద్రంగా నిలుస్తుంది ● కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్రాజెక్టులపై రిలయన్స్‌తో ఒప్పందం చారిత్రాత్మకం ● ఏపీలో రూ.65 వేల కోట్లతో కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రభుత్వంతో రిలయన్స్ ఇండస్ట్రీస్ ఒప్పందం ● ప్రాజెక్టు ద్వారా రాష్ట్రానికి రూ.57,650 కోట్ల ఆదాయంతో పాటు 2. 5 లక్షల మందికి ఉద్యోగ , ఉపాధి అవకాశాలు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పెట్టుబడుల సాధనలో ఏపీ జోరు మీద ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన పారిశ్రామిక పాలసీలు సత్ఫలితాలను ఇస్తున్నాయని సీఎం నారా చంద్రబాబు నాయుడు అభిప్రాయ పడ్డారు. ఏపీలో రూ. 65 వేల కోట్లతో కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రభుత్వంతో రిలయన్స్ ఇండస్ట్రీస్ ఒప్పందం చేసుకుంది. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఈ ఎంవోయూ జరిగింది. ఈ ఒప్పందం ద్వారా 500 కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల ద్వారా రాష్ట్రానికి రూ.57,650 కోట్ల ఆదాయంతో పాటు 2.5 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రానున్నాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...నేటి ఒప్పందం గొప్ప ముందడుగు అన్నారు. పెట్టుబడులకు రాష్ట్రంలో అనుకూల పరిస్థితులు ఉన్నాయని..స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు ఏపి కేంద్రంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఇలాంటి భారీ ప్రాజెక్టులకు ఎస్కార్ట్ ఆఫీసర్లుగా ఐఎఎస్ అధికారులను నియమించి....ఎటువంటి ఇబ్బందులు లేకుండా వేగంగా ప్రాజెక్టులు పూర్తి చేస్తామని సిఎం అన్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ నేడు ఇంధన శాఖతో చేసుకున్న ఈ ఒప్పందాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు ట్రాన్స్ కో జెయింట్ మేనేజింగ్ డైరెక్టర్ కీర్తిని ఎస్కార్ట్ ఆఫీసర్ గా నియమిస్తున్నామని సీఎం తెలిపారు. రిలయన్స్ తో ఒప్పందం సంతోషకరమని....500 సిబిజి ప్లాంట్స్ మూడేళ్లలో ఏర్పాటు అవుతాయని అన్నారు. ఒక్కో ప్లాంట్ రూ. 130 కోట్లతో రూ. 65 వేల కోట్ల పెట్టుబడులు....2.5 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు వస్తాయని సీఎం తెలిపారు. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం రావడంతో పాటు...పర్యావరణానికి మేలు జరుగుతుందని సీఎం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరువున సాలిడ్ వేస్ట్ ను ప్లాంట్స్ కు ఇస్తామని...వాటి ద్వారా కూడా గ్యాస్ ఉత్పత్తి చేయాలని సిఎం సూచించారు. మున్సిపల్ సాలిడ్ వేస్ట్ ద్వారా కూడా ఉత్పత్తి సాధ్యం అయ్యేలా ప్లాంట్ల నిర్మాణం చేపడతామని రిలయన్స్ ప్రతినిధులు తెలిపారు. క్లీన్ ఎనర్జీ పాలసీ 2024 తెచ్చాం. దీని ద్వారా రూ.10 లక్షల కోట్లు పెట్టుబడులు సాధించాలి అని లక్ష్యంగా పెట్టుకున్నామని, క్లీన్ ఎనర్జీపై యూనివర్సిటీ కూడా ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నామని సీఎం అన్నారు. క్లీన్ ఎనర్జీ పాలసీ మంచి ఫలితాలు తెస్తుందని, సోలార్, విండ్ తో పాటు పంప్డ్ ఎనర్జీ కోసం వెళుతున్నాం అని సిఎం అన్నారు. ఒక కుటుంబం, ఒక పారిశ్రామిక వేత్త అనేది మా నినాదమని, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా కొత్త ఆవిష్కరణలు తీసుకువస్తామని తెలిపారు. రిలయన్స్ లాంటి సంస్థలు దీనికి సహకరించాలని కోరారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనకు మంత్రి లోకేష్ సబ్ క్యాబినెట్ చైర్మన్ గా ఉన్నారని...ఆ బాధ్యతను నెరవేర్చే క్రమంలో నేటి ఒప్పందం కీలక ముందడుగు అన్నారు. మంత్రులు గొట్టిపాటి రవి కుమార్, టీజీ భరత్ లు వేగంగా నిర్ణయాలు తీసుకుని ప్రాజెక్టు ఒప్పందం జరగడానికి దోహద పడ్డారని ముఖ్యమంత్రి ప్రశంసించారు.

**20 లక్షల ఉద్యోగాల కల్పనలో కీలక అడుగు:- నారా లోకేష్**

రిలయన్స్ ఇండస్ట్రీస్ సంస్థతో జరిగిన నేటి ఒప్పందం 20 లక్షల ఉద్యోగాల కల్పనకు ఇది ముందడుగని మంత్రి నారా లోకేష్ అన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పన పై ఏర్పాటైన మంత్రుల సబ్ కమిటీకి చైర్మన్‌గా ఉన్న మంత్రి లోకేష్ మాట్లా డుతూ.....తమ లక్ష్య సాధనలో 2.5 లక్షల ఉద్యోగాలు ఈ ఒప్పందం ద్వారా వస్తాయని చెప్పారు. కొద్ది రోజుల ముందు ముఖేష్ అంబానీ, అనంత్ అంబానీలతో జరిగిన చర్చల్లో వచ్చిన ప్రతిపాదనపై నేడు ప్రభుత్వం ఒప్పందంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. మొత్తం 2 వేల ప్లాంట్లు దేశ వ్యాప్తంగా పెట్టాలని రిలయన్స్ లక్ష్యంగా పెట్టుకోగా అందులో 500 ప్లాంట్లు ఎపిలో పెట్టడం శుభపరిణామం అన్నారు. ఒప్పందం మేరకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని...సాధ్యమైనంత వేగంగా ప్రాజెక్టను ముందుకు తీసుకువెళ్లాలని లోకేష్ కోరారు. ఈ క్రమంలో ఏ అవసరం వచ్చినా తాను వెంటనే స్పందిస్తానని....ఏ సమస్య వచ్చినా వాట్సాప్ మేసేజ్ ఇస్తే చాలని రిలయన్స్ ప్రతినిధులకు సూచించారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ రిలయన్స్ 8 జిల్లాల్లో ప్లాంట్లు పెడుతుందని తెలిపారు. మొదటి ప్లాంట్ ప్రకాశం జిల్లా కనిగిరిలో పెడుతున్నట్లు తెలిపారు. సమక్షంలో జరిగిన ఈ ఒప్పంద కార్యక్రమంలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, ముంబై ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, బోర్డు సభ్యుడు పి.ఎం.ఎస్. ప్రసాద్, రిలయన్స్ బయోఎనర్జీ లిమిటెడ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బషీర్ షిరాజీ తో పాటు ఆ సంస్థ ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేశ్ కృషితో
## రాష్ట్రానికి భారీ పెట్టుబడులు



రాష్ట్రానికి పెట్టుబడుల కోసం మంత్రి నారా లోకేశ్ చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. రానున్న 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యాన్ని చేరుకునేందుకు ఉద్యోగాల కల్పన సబ్ కమిటీ చైర్మన్‌గా లోకేశ్ ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నారు. అమెరికా పర్యటనకు ముందు ముంబైలో రిలయన్స్ సంస్థతో జరిపిన చర్చలు ఫలవంతం అయ్యాయి. ఆయన కృషితో రాష్ట్రంలో రూ. 65 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సిద్ధమైంది. గుజరాత్ తర్వాత రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఏపీలో మాత్రమే ఇంత పెద్దఎత్తున పెట్టుబడులకు సిద్ధమైంది. ఏపీలో 500 అధునాతన బయో గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేయబోతోంది. అమెరికా పర్యటనకు ముందు ముంబైలో పలువురు పారిశ్రామిక వేత్తలతో లోకేశ్ భేటీ అయ్యారు. ఆ సమయంలో రిలయన్స్ చైర్మన్ ముకేశ్ అంబానీ, రిలయన్స్ క్లీన్ ఎనర్జీకి నేతృత్వం వహిస్తున్న అనంత్ అంబానీని కూడా కలిశారు. గ్రీన్ ఎనర్జీ, క్లీన్ ఎనర్జీ రంగాలకు ఏపీ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. రాష్ట్రంలో పెట్టబడులకు సంబంధించి అనంత్ అంబానీ, లోకేశ్ మధ్య అప్పుడే ఓ అవగాహన కుదిరింది. రాష్ట్రంలో పెట్టుబడులకు పూర్తిస్థాయి రోడ్ మ్యాప్‌తో ఇవాళ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో అమరావతిలో ఏపీ పరిశ్రమల శాఖ, రిలయన్స్ ఇండస్ట్రీస్ మధ్య అవగాహన ఒప్పందం చేసుకోనున్నారు. లోకేశ్ కృషితో ఇప్పటికే ఏపీలో సౌర, పవన విద్యుత్ రంగంలో రూ. 40 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు టాటా పవర్ ముందుకు వచ్చింది. రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణ కోసం ఎటువంటి హడావుడి లేకుండా లోకేశ్ జరువుతున్న చర్చలపై దేశవ్యాప్తంగా పరిశ్రమ వర్గాలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయి. స్టీల్ దిగ్గజం ఆదిత్య మిట్టల్‌తో ఒక్క వీడియో కాన్ఫరెన్స్‌తో రూ. 1.4 లక్షల కోట్ల పెట్టుబడిని ఖరారు చేయడం, తాజాగా రిలయన్స్ పెట్టుబడులపై ఏపీ పారిశ్రామక వర్గాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. రిలయన్స్ పెట్టుబడులతో రాష్ట్రంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా 2,50,000 మంది ఉపాధి అవశాకాలు లభించనున్నాయి.

# సోషల్ మీడియాలో నాపై దుష్ప్రచారాన్ని జగన్ ప్రోత్సహించారు

**● సోషల్ మీడియా పోస్టుల అంశంపై షర్మిల స్పందన ● జగన్ వద్దు అని చెప్పి ఉంటే తప్పుడు ప్రచారం ఆగేదని వెల్లడి ● వైసీపీ సోషల్ మీడియా ఓ సైతాన్ ఆర్మీలా తయారైందని విమర్శలు ● ఇప్పటివరకు పట్టుబడింది విషనాగులేనని వ్యాఖ్యలు ● విషనాగులతో పాటు అనకొండను కూడా పట్టుకోవాలని సూచన**




స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తన సోదరుడు, వైసీపీ అధినేత జగన్ పై తీవ్ర ఆరోపణలు చేశారు. సోషల్ మీడియాలో తాను కూడా బాధితురాలినేనని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టుల ద్వారా తనపై ప్రచారం వెనుక ఉన్నది జగనే అని స్పష్టం చేశారు. నాపై దుష్ప్రచారం జరుగుతుంటే ఆయన ఆపలేదు... దానర్థం ఏమిటి? ఆ అసభ్యకర ప్రచారాన్ని ఒకరకంగా ఆయన ప్రోత్సహించినట్టే కదా! అని షర్మిల వ్యాఖ్యానించారు. జగన్ వద్దు అని చెప్పి ఉంటే ఆ ప్రచారం అప్పుడే ఆగిపోయి ఉండేదని అన్నారు. వైసీపీ సోషల్ మీడియా ఓ సైతాన్ ఆర్మీలా తయారైందని పేర్కొన్నారు. వాళ్లకు వ్యతిరేకంగా ఉండేవారిపై సోషల్ మీడియాలో దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. మహిళలు రాజకీయాల్లో కొనసాగాలంటే భయపడే పరిస్థితి తెచ్చారని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పుడు పట్టుబడ్డ వాళ్లంతా విషనాగులేనని, ఆ సోషల్ మీడియా విషనాగులతో పాటు అనకొండను కూడా అరెస్ట్ చేయాల్సిన అవసరం ఉందని షర్మిల ఉద్ఘాటించారు. ఇక, అసెంబ్లీ సమావేశాలకు వెళ్లను అనడం జగన్ అహంకారానికి నిదర్శనం అని విమర్శించారు. జగన్ కు ఒకప్పుడు 151 స్థానాలు ఇచ్చిన ప్రజలు, ఇప్పుడు 11 స్థానాలకే పరిమితం చేశారని, జగన్ అక్రమాలు, అవినీతిని ప్రజలు గమనించారని షర్మిల వివరించారు. ప్రజల తీర్పుపై జగన్ కు గౌరవం ఉండాలని హితవు పలికారు. సభలో మైకు ఇవ్వలేదంటే, అది మీ స్వయంకృతాపరాధమే అని వ్యాఖ్యానించారు. వైసీపీ ఎమ్మెల్యేలకు ప్రజలు ఓట్లు వేసింది అసెంబ్లీకి వెళ్లడానికి కాదా? మరి ప్రజల ఓట్లతో గెలిచి అసెంబ్లీకి హాజరుకాకపోవడం అంటే ప్రజలను వెన్నుపోటు పొడిచినట్టు కాదా? అని షర్మిల విమర్శించారు. అసెంబ్లీకి గైర్హాజరవడం ద్వారా వైసీపీ ఎమ్మెల్యేల అజ్ఞానం ఏంటో బయటపడిందని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసేటప్పుడు, అసెంబ్లీకి వెళ్లబోమని చెప్పి ఓట్లు అడిగారా? అని నిలదీశారు. మీకు సత్తా లేకపోతే రాజీనామా చేయండి అంటూ డిమాండ్ చేశారు.

## సజ్జల భార్గవ్ కోసం
## లుక్ ఔట్ నోటీసు జారీ చేసిన పోలీస్

ఏపీస్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలతో గతంలో విపక్ష నేతలైన చంద్రబాబు, పవన్ కళ్యాణ్, వంగలపూడి అనిత సహా ఇతర నేతలపై, వారి కుటుంబ సభ్యులపై అనుచిత పోస్టులు పెట్టించిన వ్యవహారంలో పోలీసుల ఉచ్చు బిగుస్తోంది. ఇప్పటికే వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలు వర్రా రవీందర్ రెడ్డి, ఇంటూరి రవికిరణ్ తో పాటు మరికొందరిని అరెస్టు చేసిన పోలీసులు.. విచారణలో వారు ఇచ్చిన వివరాల ఆధారంగా ఇవాళ మరికొందరికి లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. వైసీపీ సోషల్ మీడియా పోస్టులకు బాధ్యుడైన పార్టీ సోషల్ మీడియా విభాగం ఇన్ ఛార్జ్ సజ్జల భార్గవ్ రెడ్డిని అరెస్టు చేసేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన భార్గవ్ రెడ్డిని అరెస్టు చేసేందుకు పోలీసులు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. హైదరాబాద్, విజయవాడతో పాటు పలు చోట్ల గాలింపు చర్యలు చేపట్టారు. అదే సమయంలో విదేశాలకు పారిపోకుండా సజ్జల కుమారుడిపై కడప పోలీసులు లుక్ అవుట్ నోటీసులు కూడా జారీ చేసారు.

## బెంచ్ మారిన పిటిషన్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసుపై దాఖలైన పిటిషన్ పై ఇవాళ సుప్రీంకోర్టులో కీలక పరిణామం చోటు చేసుకుంది. టీడీపీ ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు దాఖలు చేసిన పిటిషన్ పై కొత్తగా వచ్చిన సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో ఈ పిటిషన్ కాస్తా మరో బెంచ్ విచారణకు రాబోతోంది. అలాగే ఇప్పటికే పలు మలుపులు తిరిగిన ఈ పిటిషన్ విచారణ ఇప్పుడు తాజాగా మరో టర్న్ తీసుకున్నట్లయింది. గతంలో వైసీపీ ఎంపీగా ఉన్న సమయంలో రఘురామకృష్ణంరాజు.. పార్టీ అధిష్టానంతో విభేదించారు. అనంతరం పార్టీ అధినేత జగన్ కు గతంలో అక్రమాస్తుల కేసులో ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలని, అలాగే హైదరాబాద్ సీబీఐ కోర్టులో జరుగుతున్న విచారణను మరో రాష్ట్రానికి మార్చాలని రెండు పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై సుప్రీంకోర్టులోని సీజేఐ బెంచ్ లో విచారణ జరిగింది. అయితే తాజాగా సుప్రీంకోర్టు ఛీఫ్ జస్టిస్ మారారు. అలాగే బెంచ్ లో ఉన్న న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కుమార్ ఈ పిటిషన్లను విచారించలేనంటూ నాట్ బిఫోర్ మీ అన్నారు. దీంతో సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా అనివార్యంగా మరో బెంచ్ కు వీటిని మార్చాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో రఘురామరాజు దాఖలు చేసిన రెండు పిటిషన్లను జస్టిస్ అభయ్ ఓకా నేతృత్వంలోని మరో బెంచ్ కు సీజే బదిలీ చేశారు. అలాగే డిసెంబర్ వీటిపై విచారణ జరిగేలా రిజిస్ట్రీకి ఆదేశాలు ఇచ్చారు. దీంతో ఈ పిటిషన్ల విచారణ డిసెంబర్ 2కు వాయిదా పడినట్లయింది.

# డ్రోన్లతో గంజాయిపై యుద్ధం.. బాబు సక్సెస్

**● సీఎం విజన్ ను వాస్తవం చేసిన పోలీసులు ● అల్లూరి సీతారామరాజు జిల్లాలో గంజాయి సాగును గుర్తించి, ధ్వంసం చేసిన పోలీసులు ● సోషల్ మీడియాలో బాబును ప్రశంసిస్తున్న ప్రజలు**



స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కొద్ది రోజుల క్రితం అమరావతి డ్రోన్ సమ్మిట్ 2024ను ఏపీ ప్రభుత్వం ఘనంగా నిర్వహించిన సంగతి తెలిసిందే. డ్రోన్ల టెక్నాలజీ ఓ గేమ్ ఛేంజర్ అని, డ్రోన్ల సాయంతో రౌడీ షీటర్లకు, అసాంఘిక శక్తులకు చంద్రబాబు ఛాలెంజ్ విసిరారు.డ్రోన్ల ద్వారా విజిబుల్ పోలీసింగ్ తగ్గిస్తామని, ఇన్విజిబుల్ పోలీసింగ్ ద్వారా అసాంఘిక శక్తులు, రౌడీ షీటర్ల ఆట కట్టిస్తామని అన్నారు. ఈ క్రమంలోనే చంద్రబాబు విజన్ ను ఏపీ పోలీసులు రియాలిటీలో చేసి చూపించారు. డ్రోన్ టెక్నాలజీ ఉపయోగించి గంజాయి పంటను ఏపీ పోలీసులు ధ్వంసం చేసిన వైనం చంద్రబాబు విజన్ కు తాజా నిలువెత్తు తార్కాణంగా నిలిచింది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో భారీగా సాగు చేస్తున్న గంజాయి పంటను డ్రోన్ టెక్నాలజీ ఉపయోగించి ఏపీ పోలీసులు ధ్వంసం చేశారు. డ్రోన్ అడ్వాన్స్ డ్ టెక్నాలజీని ఉపయోగించిన అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసులు5 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేస్తున్న గంజాయి పంటను గుర్తించారు. జీ మాడుగుల మండలంలోని దేగలరాయి గ్రామంలో గుర్తించిన ఆ గంజాయి పంటను పోలీసులు తగులబెట్టారు. ఆ గంజాయి పంటను పండిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. తాజా ఘటన నేపథ్యంలో చంద్రబాబుపై సోషల్ మీడియాలో ప్రశంసలు కురుస్తున్నాయి. టెక్నాలజీని వాడడంలో, ఆ టెక్నాలజీని సమాజహితం కోసం ఉపయోగించడంలో సీఎం చంద్రబాబు ఎప్పుడూ ఒక అడుగు ముందే ఉంటారని నెటిజన్లు పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. విజన్ 2020 అంటూ ఆనాడు ఐటీ రంగంలో జరగబోయే డెవలప్ మెంట్ ను చంద్రబాబు 20 ఏళ్ల ముందే గుర్తించారని, అదే తరహాలో డ్రోన్ టెక్నాలజీ వినియోగం గురించి విజన్ 2047 అంటూ చంద్రబాబు 20 ఏళ్ల ముందే చెప్పారని అంటున్నారు. అమరావతిని డ్రోన్ క్యాపిటల్ చేస్తే ప్రపంచం మొత్తం ఏపీవైపు చూస్తుందని చెబుతున్నారు.

# జగన్ అక్రమాస్తుల కేసు డిసెంబర్ 2కు వాయిదా

## సీబీఐ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోరిక మేరకు వాయిదా



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ అధ్యక్షుడు జగన్ అక్రమాస్తుల కేసు వ్యవహారంలో సుప్రీంకోర్టులో కీలక పరిణామం చోటు చేసుకుంది. టీడీపీ ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను సీజేఐ ధర్మాసనం మరో బెంచ్‌కు మార్చింది. జగన్ బెయిల్ రద్దు చేయాలని, విచారణను హైదరాబాద్ నుంచి మార్చాలని టీడీపీ ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు గతంలో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు.
దీనిపై సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం విచారణ జరిపి పిటిషన్లపై విచారణ బెంచ్‌ను మార్చింది. సీజేఐ ధర్మాసనంలో జస్టిస్ సంజయ్‌కుమార్ సభ్యుడిగా ఉన్నారు. విచారణ ప్రారంభం కాగానే.. ఈ పిటిషన్లు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవి అని జగన్ తరఫు న్యాయవాది రంజిత్‌కుమార్ తెలిపారు.
మారిన పరిస్థితుల నేపథ్యంలో కౌంటర్ దాఖలు చేసేందుకు తమకు కూడా కొంత సమయం కావాలని సీబీఐ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోరారు. ఈ క్రమంలో జస్టిస్ సంజయ్ కుమార్ నాట్ బిఫోర్ మీ అనడంతో రఘురామకృష్ణరాజు దాఖలు చేసిన పిటిషన్లను మరో ధర్మాసనానికి సీజేఐ బదిలీ చేశారు. జస్టిస్ అభయ్ ఎస్ ఓకా నేతృత్వంలోని ధర్మాసనం ముందు డిసెంబర్ 2న విచారణకు పంపాలని రిజిస్ట్రీని ఆదేశించారు.

## మంత్రి సవితను కలిసిన వన్యకుల క్షత్రియ చైర్మన్ రాజన్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవితను నూతనంగా నియమితులైన ఏపీ వన్యకుల క్షత్రియ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సీఆర్ రాజన్ మర్యాద పూర్వకంగా కలిశారు. తాడేపల్లిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను సీఆర్ రాజన్ మంగళ వారం కలిశారు. తనపై ఎంతో నమ్మకంతో ఏపీ వన్యకుల క్షత్రియ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా అవకాశమిచ్చినందుకు సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్ తో పాటు మంత్రి సవితకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయబోనని, ప్రభుత్వ కార్యాక్రమాలను, పథకాలను ప్రజల్లో తీసుకెళతానని మంత్రికి వివరించారు. వన్యకుల క్షత్రియుల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని వెల్లడించారు. ఏపీ వన్యకుల క్షత్రియ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా ఎంపికైన సీఆర్ రాజన్‌కు మంత్రి సవిత అభినందనలు తెలిపారు. కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వ మందించే పథకాలను అర్హులకు అందేలా కృషి చేయాలని రాజన్ కు మంత్రి సవిత సవిత సూచించారు. అనంతరం మంత్రి సవితను రాజన్ దుశ్శాలువాతో సత్కరించారు. ఈసమావేశంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### సజ్జల భార్గవ్ రెడ్డి కోసం

## ప్రత్యేక పోలీస్ బృందాలు గాలింపు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రభుత్వ మాజీ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి కుమారుడు సజ్జల భార్గవ్ రెడ్డి కోసం పోలీసులు గాలిస్తున్నారు. అతనిపై రాష్ట్రంలోని అనేక పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు కావడంతో పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. సోషల్ మీడియా కార్యకర్త సోషల్ మీడియా వలంటీర్ వర్రా రవీందర్ రెడ్డి రిమాండ్ లోని నివేదికలు సజ్జల భార్గవ్ పైనే అధికంగా ఉన్నాయి. ఆయన పోలీసులకు ఇచ్చిన నివేదికలో సజ్జల భార్గవరెడ్డి బాధ్యత తీసుకున్నాక తాము మరింత రెచ్చిపోయామని వివరించారు. జడ్జిలకు వ్యతిరే కంగా పోస్టులు పెట్టాలని భార్గవరెడ్డి తమను బెదిరించాడన్నారు. ఇటువంటి వివరా లెన్నో ఉండటంతో పోలీసులు ఆయన్ను పట్టుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

## మానవ హక్కుల కమిషన్‌కు వైసీపీ ఫిర్యాదు

- సోషల్ మీడియా కార్యకర్తల అరెస్టు నేపథ్యం
- ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వంలో చోటు చేసుకుంటోన్న వరుస అరెస్టుల వ్యవహారం జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు చేరింది. పార్టీకి చెందిన సోషల్ మీడియా కార్యకర్తల అరెస్ట్ అంశాన్ని వైఎస్ఆర్సీపీ నాయకులు హక్కుల కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో మానవ హక్కుల ఉల్లంఘన యథేచ్ఛగా సాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్‌హెచ్ఆర్సీ తాత్కాలిక చైర్‌పర్సన్ విజయ భారతికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.
వైఎస్ఆర్సీపీ రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, మేడా రఘునాథ్ రెడ్డి, గొల్ల బాబురావు, లోక్‌సభ సభ్యురాలు డాక్టర్ తనూజా రాణి.. జాతీయ మానవ హక్కుల కమిషన్ యాక్టింగ్ చైర్‌పర్సన్‌ను కలిసిన వారిలో ఉన్నారు. రాష్ట్రంలో సోషల్ మీడియా అరెస్టులపై తమ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎన్‌హెచ్ఆర్సీని ఆశ్రయించినట్లు చెప్పారు. ఏపీలో తమ పార్టీకి చెందిన సోషల్ మీడియా కార్యకర్తలను టీడీపీ- జనసేన- బీజేపీ కూటమి ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుందని, ఉద్దేశపూరకంగా కేసులను బనాయిస్తోందని వైవీ సుబ్బారెడ్డి, తనూజా రాణి, బాబురావు ఆరోపించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. ఈ క్రమంలోనే తమ సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతూ.. చిత్రహింసలకు గురి చేస్తోందంటూ వైసీపీ నాయకులు మండిపడ్డారు. ఆయా విషయాలన్నింటినీ కూడా మానవ హక్కుల కమిషన్ యాక్టింగ్ చైర్‌పర్స్‌కు వివరించామని, లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశామని చెప్పారు.

### గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల అధ్యయనం కోసం

# రూ. 2.27 కోట్ల నిధులు విడుదల

- కుప్పం, శ్రీకాకుళం, నాగార్జునసాగర్, తుని - అన్నవరం, తాడేపల్లి గూడెం, ఒంగోలులో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల అభివృద్ధికి ప్రతిపాదనలు..
- ఎయిర్ పోర్టు ఆథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 9 అంశాలపై అధ్యయనం
- మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి..

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ లో అదనంగా మరో 6 గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల అభివృద్ధిలో భాగంగా.. ఆ ప్రాజెక్టుల సాధ్యాసాధ్యాల అధ్యయనం కోసం రూ.2.27 కోట్ల నిధులు విడుదల చేయనున్నట్లు రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా రాష్ట్రంలోని కుప్పం, శ్రీకాకుళం, నాగార్జునసాగర్, తుని – అన్నవరం, తాడేపల్లి గూడెం, ఒంగోలు ఎయిర్ పోర్టులను అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి తెలిపారు.
ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలకు అనుగుణంగా ఈ ప్రతిపాదిత ఎయిర్ పోర్టులను అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్రంలో ఎయిర్ కనెక్టివిటీని, కార్గో సేవలను పెంచడం ద్వారా ప్రయాణీకులకు మరింత విస్తృతంగా సేవలు అందించాలన్న ఆలోచన సాకారం అవుతుందన్నారు.. ఇందులో భాగంగా రాష్ట్రంలోని గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల అభివృద్ధి సాధ్యాసాధ్యాలపై ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియాకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు...
దీంతో ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా ప్రతిపాదిత ఎయిర్ పోర్టుల అభివృద్ధికి తగిన భూమి గుర్తించి, నివేదికలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. దీనికి సంబంధించి కుప్పంలో 1501 ఎకరాలు, నాగార్జున సాగర్ 1670 ఎకరాలు, తాడేపల్లి గూడెం 1123 ఎకరాలు, శ్రీకాకుళం 1383 ఎకరాలు, తుని అన్నవరం – 787 ఎకరాలు, ఒంగోలు 657 ఎకరాలు ఎయిర్ పోర్టు అభివృద్ధికి తగిన భూమి అందుబాటులో ఉన్నట్లు కలెక్టర్ ల ఆధ్వర్యంలో ప్రభుత్వానికి నివేదికను అందించడం జరిగింది. అనంతరం ప్రతిపాదిత 6 గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల అభివృద్ధికి గుర్తించిన భూమిలో సాధ్యాసాధ్యాలపై ముందస్తు అధ్యయనంకు ప్రాథమికంగా 9 అంశాలకు సంబంధించి, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఒక సాంకేతిక కమిటీ, అక్కడ అధ్యయనం చేయనుందన్నారు.. ఈ అధ్యయనంలో 9 అంశాలు (ప్రతిపాదిత భూమిలో వ్యవస్థ, రెవెన్యూ మ్యాప్, ప్రతిపాదిత భూమి లైన్ డైయాగ్రమ్ స్కెచ్, ప్రతిపాదిత భూమి విండోర్స్ దయాగ్రమ్, కాంటూర్ మ్యాప్, ప్రతిపాదిత సైట్ లో ప్లాన్ చేయబడిన క్రిటికల్ ఎయిర్ క్రాఫ్ట్ టైప్, 1:50000 లో సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్, గత 10 ఏళ్లలో మెటలార్జికల్ డిపార్ట్ మెంట్ డేటా, టైప్ ఆఫ్ ఆఫరేషన్స్ డిసైర్డ్ – ప్రతిపాదిత ఎయిర్ పోర్టు ప్రాంత అభివృద్ధికి సంబంధించిన భూమిలో అధ్యయనం



చేయనున్నారు. ఈ అధ్యయనం చేయడానికి ఒక్కో ఎయిర్ పోర్టుకు రూ. 37.87 లక్షలు ఖర్చు అవుతోందని.. మొత్తంగా ఈ 6 ఎయిర్ పోర్టులకు కలిపి దాదావుగా రూ. 2.27 కోట్లు వ్యయం అవుతోందన్నారు.. ముఖ్యమంత్రి సూచనల మేరకు మొత్తంగా రూ. 2.27 కోట్లతో ఈ 6 ఎయిర్ పోర్టుల అభివృద్ధికై సాధ్యాసాధ్యాల అధ్యయనం చేయడానికి నిధులు కేటాయించినట్లు మంత్రి తెలియజేయడం జరిగింది. ఈ నివేదికల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఆయా ప్రాంతాల్లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల అభివృద్ధికి ఒక నిర్ణయానికి రానుంది. మరోవైపు ఇప్పటికే నెల్లూరు (దగదర్తి) ఎయిర్ పోర్టుకు సంబంధించి, ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా తగిన భూమి కోసం అధ్యయనం చేయడం, కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు ఇవ్వడం జరిగింది.. మొత్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనలో కీలకమైన 7 గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల నిర్మించాలన్న, కల అతి త్వరలో సాకారం కావడం పట్ల మంత్రి ఆనందం వ్యక్తం చేశారు.

## వర్రా రవీందర్‌రెడ్డి రిమాండ్

### రిపోర్ట్‌లోని వివరాలు..

భార్గవరెడ్డి, అర్జున్‌రెడ్డి, సుమారెడ్డిలు వైసీపీ సోషల్ మీడియాలో కీలకం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సోషల్ మీడియా వలంటీర్ వర్రా రవీందర్ రెడ్డి రిమాండ్ లోని నివేదికలు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశం అయ్యాయి. ఐప్యాక్ టీం కంటెంట్ ఇస్తే తాను ఫేస్బుక్లో పోస్ట్ చేసేవాళ్లమని పోలీసులకు వివరించారు. జగనే కావాలి, జగనన్న రావాలి యాప్లో పోస్ట్ చేసేవాళ్లం వైసీపీకి వ్యతిరేకంగా మాట్లాడేవారిని లక్ష్యంగా చేసుకుని పోస్టులు పెట్టేవారమని వివరించారు. నాయకులు, వారి కుటుంబసభ్యులపై పోస్టులు పెట్టేవాళ్లం. వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ వివేక్రెడ్డి సూచనలతో పోస్టులు పెట్టేవారమని వివరించారు.
సజ్జల భార్గవరెడ్డి బాధ్యత తీసుకున్నాక మరింత రెచ్చిపోయామని, జడ్జిలకు వ్యతిరేకంగా పోస్టులు పెట్టాలని భార్గవరెడ్డి బెదిరించాడన్నారు. 2023 నుంచి నా ఫేస్బుక్ ఐడీతో భార్గవరెడ్డి పోస్టులు పెట్టేవారు. షర్మిల, సునీత, విజయమ్మపై అసభ్యకర పోస్టులు పెట్టామని అంగీకరించారు. ఆ పోస్టులు పెట్టాలని అవినాష్ పీఏ రాఘవరెడ్డి మాకు కంటెంట్ ఇచ్చారు. ఎలాంటి పోస్టులు పెట్టాలనేది అవినాష్రెడ్డి, రాఘవరెడ్డి చర్చించేవారని వివరించారు. పవన్, ఆయన పిల్లలపై అసభ్యకరమైన పోస్టులు పెట్టాను. వైసీపీ సోషల్ మీడియాలో భార్గవరెడ్డి, అర్జున్రెడ్డి, సుమారెడ్డి కీలకమని వర్రా రవీంద్రరెడ్డి.రిమాండ్ లో వివరించారు.

## ఏపీలో 6 కార్పొరేషన్లకు డైరెక్టర్ల నియామకం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో 6 కార్పొరేషన్లకు డైరెక్టర్ల ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.
ఒక్కో కార్పొరేషన్‌కు 15 మంది డైరెక్టర్ల చొప్పున 90 మందిని నియమించింది. కురుబ, కళింగ, వన్యకుల, ఆర్యవైశ్య, శెట్టిబలిజ, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్లకు డైరెక్టర్లను నియమించింది. ప్రతీ కార్పొరేషన్‌లో ఇద్దరు జనసేన, ఒక బీజేపీ నేతకు డైరెక్టర్లగా అవకాశం కల్పించింది.

# అత్యవసర పరిస్థితుల్లో విధులు..

- 30 మంది సభ్యులతో స్వాట్ టీమ్ ఏర్పాటు
- అందుబాటులోకి తీసుకొచ్చిన పోలీసు శాఖ



విశాఖ: అనకాపల్లి జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాలు, ఇతర ప్రదేశాల్లో అత్యవసర పరిస్థితుల్లో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రత్యేక శిక్షణ తీసుకున్న 30 మంది పోలీసు సిబ్బందితో స్వా టీమ్ ను పోలీసు శాఖ అందుబాటులోకి తీసుకొచ్చింది. ఆందోళనకారులు, నిరసనకారులను అదువు చేసేందుకు, గుంపులను చెదరగొట్టేందుకు ఈ స్వాట్ టీం ఉపయోగపడుతుందని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. విశాఖ కైలాసగిరిలోని ఆర్మ్ రిజర్వ్ పోలీసు ప్రధాన కార్యాలయం వద్ద శిక్షణ పూర్తి చేసుకున్న స్వాట్ టీంతో జిల్లా ఎస్పీ మాట్లాడారు.
30 మందితో ఉన్న ఈ బృందంలో మహిళా సిబ్బంది సైతం ఉన్నారని ఎస్పీ తెలిపారు. వీరంతా ప్రత్యేకమైన యూనిఫామ్ ధరించి విధులు నిర్వహిస్తారన్నారు. ఈ సందర్భంగా వారికి అందించిన హెల్మెట్, లాఠీ, స్టోన్ గార్డ్, లాంగ్ రేంజ్, షార్ట్ రేంజ్ షెల్స్, స్మోక్ షెల్స్, గ్యాస్గన్, రైట్ గేర్ ఎక్విప్మెంట్లను ఎస్పీ తనిఖీ చేశారు. ఆందోళనకారులను వాహనాలు ఎక్కించే క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెళకువలను ఎస్పీ వివరించారు. స్వాట్ టీం తమ విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉండొద్దన్నారు.

THE COSMOS CO-OP. BANK LTD.
(Multistate Scheduled Bank)
*Enriching Life!*
**Registered Office :** Cosmos Tower, Plot No. 6, ICS Colony, University Road, Ganeshkhind, Shivajinagar, Pune - 411 007.
**Phone :** 020 - 6708 6708

**Notice for Members**

The Cosmos Co-operative Bank Ltd. is registered under the Multistate Co-operative Societies Act, 2002 and carrying out banking business under the license issued by Reserve Bank of India as per the Banking Regulation Act , 1949.

Area of operations of the Bank is spread across 170 branches in 7 states. The business of the Bank is governed by the Banking Regulation Act, 1949, Multistate Co-operative Societies Act, 2002 and its rules and regulations and also according to the bye-laws approved by the Central Registrar for Co-operative Societies.

As per bye-law No. 28 (iv) Bank's defaulter will not have right to vote in the Elections and the General Body Meeting of the Bank. The term of the present Board of Directors of the Bank is expiring in December 2024, hence Special General Meeting of the Members is called on 15/12/2024 at Pune for election of the Board of Directors. Therefore, all defaulters are hereby informed that to reclaim their right to vote and exercise their valuable vote in this election, they should immediately clear their overdues. In case the notice in this respect is not received by anyone, this should be considered as the final notice to clear the overdues and reclaim the right to vote for the Election.

As per Election Schedule declared by Co-operative Election Authority, New Delhi the Voters List will be declared on Friday, 22nd November 2024. Also the time line for raising objection related to the Voters List is from Saturday, 23rd November 2024 to Tuesday, 26th November 2024. Kindly note that if you pay your full dues (Personal & in the capacity of the guarantor) by the end of Tuesday, 26th November 2024, the details of the same will be communicated to the Returning Officer through the Bank so that you will be able to exercise your right to vote in the Election.

**Place :** Pune
**Date :** 13 November 2024
**Mrs. Apekshita Thipsay,**
**Managing Director**

# పోర్ట్-లెడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ తోడ్పాటుతో ఆర్థిక వృద్ధిపై ఆంధ్రప్రదేశ్ దృష్టి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోర్ట్–లెడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి ద్వార పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలను కల్పించి దీని ద్వార 2047 నాటికి 2 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఆంధ్రప్రదేశ్ మార్చాలనే లక్ష్యాన్ని సాధించడానికి అంతర్జాతీయ భాగస్వామ్యాలను అన్వేషిస్తుందని ఆంధ్రప్రదేశ్ పరిశ్రమ మరియు పెట్టుబడి శాఖ కార్యదర్శి సురేష్ కుమార్ తెలిపారు. 2030 సంవత్సరం నాటికి ప్రపంచ స్థాయి నౌకాశ్రయ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ మారాలని లక్ష్యంతో మరియు శ్రేష్ఠమైన అంతర్గత వ్యవస్థలను నిర్మించి, ప్రపంచ మరియు దేశీయ పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా స్థిరమైన ఆర్థిక వృద్ధిని మరియు తీర ప్రాంత అభివృద్ధిని ప్రోత్సహించాలని భావిస్తుంది.
మంగళవారం సెయోల్‌లో కెక్సిమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 29వ ఆర్థిక అభివృద్ధి సహకార నిధి సదస్సులో, ఆంధ్రప్రదేశ్ పరిశ్రమ మరియు పెట్టుబడి శాఖ కార్యదర్శి సురేష్ కుమార్ రాష్ట్ర దృక్పథాన్ని వివరించారు. సురేష్ కుమార్, కెక్సిమ్ ఆహ్వానం మేరకు, రిపబ్లిక్ కొరియాలో ఐదు రోజుల అధికారిక పర్యటనలో ఉన్నారు. ఈ పర్యటనలో భాగంగా, కొరియా నౌకా నిర్మాణ రంగంలోని అగ్రశ్రేణి సంస్థలతో సమావేశాలు నిర్వహించి, ఆంధ్రప్రదేశ్‌లో నౌకా నిర్మాణం మరియు నౌకా మరమ్మత్తుల సౌకర్యాలను ఏర్పాటు చేసుకోవడానికి భాగస్వామ్యాలను అన్వేషిస్తున్నారు.
అంతే కాకుండా బుసాన్ పోర్ట్ అథారిటీ, హాంజిన్ ఇండస్ట్రీస్ మరియు హ్యూండై ఇండస్ట్రీస్ అధికారులతో సమావేశమై, నౌకాశ్రయ రంగంలో పెట్టుబడి కోసం రాష్ట్ర సామర్థ్యం మరియు ప్రయోజనాలను వివరించడంతో పాటు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవడం, ప్రపంచవ్యాప్త మరియు దేశీయ పెట్టుబడులను ఆకర్షించడం మరియు ఆంధ్రప్రదేశ్‌ను ప్రముఖ పారిశ్రామిక కేంద్రంగా స్థాపించడం ద్వారా స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని 2030 నాటికి భారతదేశంలో ప్రముఖ నౌకాశ్రయ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను నిలబెట్టుకోవడమే లక్ష్యం అని సురేష్ కుమార్ సమావేశంలో తెలపడం జరిగింది. ఈ లక్ష్యాలను సాధించడానికి, రాష్ట్రం నూతన విధానాలను అవలంబిస్తోందని, సమర్థవంతమైన పాలన కూడా ఈ విషయంలో కీలకపాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. 2023లో రాష్ట్రంలోని ప్రధాన పోర్టు అయినటువంటి విశాఖపట్నం మరియు ఐదు మధ్య తరహా పోర్టులు కలిసి 198 మిలియన్ టన్నుల సరుకును సరపరా చేసాయని తెలిపారు.
16,000 కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడితో నిర్మించిన రామాయపట్నం, మచిలపట్నం, కాకినాడ (గేట్‌వే) మరియు మూలపేట వంటి మరో నాలుగు మధ్య తరహా పోర్టులు త్వరలోనే పనిచేయడానికి సిద్ధమవుతున్నాయని, 2025–26 నాటికి 110 మిలియన్ టన్నుల మేరకు రవాణా సామర్థ్యం పెరుగుతుందని పేర్కొన్నారు.
ప్రస్తుతం, రాష్ట్ర ప్రభుత్వం పోర్టు కు సంబంధించిన పారిశ్రామిక అభివృద్ధి ప్రధానంగ ప్రోత్సాహించాలని దీని ద్వార వేలాది ఉద్యోగాలను సృష్టించి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలపరిచే దిశగా అడుగులు వేస్తోందని ఆయన తెలిపారు. పోర్ట్ కు సమీపంలో గల ప్రాంతాల అభివృద్ధి, షిప్ యార్డ్ల అభివృద్ధి మరియు అనుబంధ సముద్ర రంగ కార్యకలాపాలు, పోర్టు



అభివృద్ధిపై దృష్టి సారించమని తెలిపారు. దీని కోసం రాబోయే గ్రీన్ ఫీల్డ్ పోర్టు కొరకు 5000 ఎకరాల భూమి కూడా కేటాయించమని, పోర్టు మరియు ఫిషింగ్ హార్బర్‌ల అభివృద్ధికి ప్రైవేటు భాగస్వాములను స్వాగతిస్తున్నామని సురేష్ కుమార్ సమావేశంలో తెలిపారు.

# వన్య ప్రాణుల అక్రమ రవాణా

## ఆఫ్రికన్ జాతి కొండచిలువ పిల్లలు 17

- మొత్తం 21 వన్య ప్రాణాలు
- నిందితులు అరెస్టు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఒడిశా రాష్ట్రం నుంచి కర్నాటక రాష్ట్రానికి ఆఫ్రికన్ జాతికి చెందిన 21 వన్యప్రాణులను కారులో అక్రమంగా తరలిస్తుండగా ఇచ్ఛాపురం వద్ద సోమవారం పట్టుకొని ముగ్గురు నిందితులను అరెస్టు చేశామని పలాస అటవీశాఖ రేంజర్ ఎ.ఎం.కె.నాయుడు తెలిపారు.
మంగళవారం అటవీ అధికారి మాట్లాడుతూ ఆఫ్రికన్ జాతికి చెందిన 17 కొండచిలువ పిల్లలు, ఆఫ్రికన్ జాతికి చెందిన పెద్ద తాబేలు ఒకటి, చిన్న తాబేళ్లు రెండు, అదే జాతికి చెందిన అడవి పిల్లిని మొత్తం 21 వన్యప్రాణులను సయ్యద్ ముయాకాత్‌ల్లా, విజయకుమార్, ముజాహిత్ అహ్మద్ ఖాన్లు కారులో ఒడిశా నుంచి కర్నాటకకు అక్రమంగా తరలిస్తుండగా అటవీ అధికారులు రోజువారి తనిఖీల్లో భాగంగా వీరు ఇచ్ఛాపురం వద్ద పట్టుబడ్డడం జరిగిందన్నారు. వీరిపై వన్యప్రాణులు అక్రమ రవాణా చట్టం కింద కేసు నమోదు చేసి నిందితులను ఇచ్ఛాపురం కోర్టులో హాజరు పరుస్తున్నామని, వన్యప్రాణులను విశాఖ జూకు తరలించడం జరుగుతుందన్నారు.

**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**
**Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001.**
**CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427**

**దిగువ శాఖలనుండి** 31.12.2023 & MSGL, SPL.16, One plus, Guide Prepaid, Super value, ADGL and all other 6 months tenure Gold loans up to 31.03.2024 and MSGB, SME Suvarna & EMI due up to 30.09.2024 వరకు **బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు** 18.11.2024 **న ఉ.**10.00 **గంటల నుండి వేలం వెయ్యబడతాయి.**

**AMARAVATHI-GUNTUR:** 382100293, 382100446, 382100566, 382100596, 382100636, 382100641, 382100646, 382100649, 382100664, 382100665, 382100675, 382100681, 382100688, 382100690, 382100692, 382100696, 382100698, 382100707, F17226. **BAPATLA:** 044200446, 044200541, 044200551, 044200553, 044200556, 044200591, 044200595, 044200612, 044200649, 044200650, 044200656, 044200657, 044200663, 044200678. **BRODIPET-GUNTUR:** 381000295, 381000384, 381000453, 381000461, 381000466, 381000489, 381000505, 381000527, F11527. **CHERUKUPALLI:** 217700194, 217700397, 217700555, 217700568, 217700569, 217700570, 217700572, 217700590, 217700610, 217700625, 217700628. **CHILAKALURIPETA:** 078000242, 078000638, 078000669, 078000691, 078000693, 078000695, 078000704, 078000711, 078000712, 078000716, 078000725, 078000735, 078000753, 078000767, 078000769, 078000775, 078000776, 078000777, 078000791, 078000792, 078000801, 078000802, 078000805, 078000808, 078000815. **GUNTUR 1:** 036800283, 036800306, 036800327, 036800374, 036800396, 036800400, 036800414, 036800454, 036800509, 036800510, 036800515, 036800516, 036800533, 036800536, 036800556, 036800560, 036800561, 036800574, 036800575, 036800580, 036800582, M24224. **GUNTUR 2:** 052600179, 052600205, 052600326, 052600378, 052600399, 052600431, 052600432, 052600436, 052600449, 052600460, F16993, F17209, F17315. **GUNTUR-AMARAVATI ROAD:** 385300346, 385300435, 385300440, 385300527, 385300536, 385300542, 385300587, 385300660, 385300662, 385300668, 385300671, 385300674, 385300682, 385300689, 385300712, 385300714, 385300734, 385300745, 385300748. **GUNTUR-ETUKUR ROAD:** 382400304, 382400612, 382400628, 382400629, 382400658, 382400661, 382400671, 382400672, 382400682, 382400702, 382400716, 382400734, 382400744, 382400748.**GUNTUR-KOTHAPET MAIN ROAD:** 382500262, 382500368, 382500495, 382500506, 382500526, 382500527, 382500550, 382500556, F9574, F9609, F9636, F9667, F9691, F9695. **KARLAPALEM:** 331300516, 331300828, 331300988, 331301086, 331301254, 331301284, 331301290, 331301292, 331301300, 331301304, 331301305, 331301306, 331301313, 331301333, 331301336, 331301352, 331301353, 331301356, 331301373, 331301375, 331301390, 331301391, 331301412, 331301419, 331301420, 331301421, 331301465, 331301469, 331301480, 331301488, 331301490, 331301496, 331301500, 331301501, 331301502, 331301507, 331301508, 331301529, 331301536, 331301544, 331301545, 331301547, 331301559, 331301569, 331301575, 331301585, 331301589, 331301592, 331301595, 331301605, 331301606. **KOLLURU-GUNTUR:** 338800406, 338800409, 338800410, 338800427, 338800495, 338800500, 338800501, 338800502, 338800508, 338800509, 338800510, 338800514, 338800518, 338800522, 338800523, 338800524, 338800525, 338800527, 338800533, 338800540, 338800543, 338800544, 338800566, 338800571, 338800572, 338800576, 338800577, 338800579, 338800585, 338800593. **MACHERLA:** 228300395, 228300450, 228300483, 228300542, 228300557, 228300576, 228300633, 228300634, 228300640, 228300647, 228300663, 228300767, 228300935, 228300938, 228300969, 228300990, 228300992, 228301017, 228301027, 228301032, 228301050, 228301058, 228301065, 228301066, 228301069, 228301077, 228301078, 228301096, 228301097, 228301105, 228301124, 228301147, 228301164, 228301172, 228301182, 228301184, 228301186, 228301187, 228301189, 228301197, 228301198, 228301206, 228301221, 228301224, 228301235. **MANGALAGIRI 2:** 424400209, 424400212, 424400233, 424400258, 424400352, 424400356, 424400362, 424400364, 424400365, 424400376, 424400378, 424400392, 424400394, 424400402, 424400421. **MANGALAGIRI:** 068000385, 068000483, 068000493, 068000509, 068000603, 068000624, 068000739, 068000741, 068000753, 068000756, 068000761, 068000766, 068000768, 068000769, 068000770, 068000782, 068000786, 068000796, 068000798, 068000799, 068000802, 068000807, 068000809, 068000814, 068000824, 068000825, 068000834, 068000835, 068000837, 068000845, 068000862, 068000864, 068000865, 068000870, 068000871, 068000872, 068000891, 068000899, 068000904, F33016, F34818. **NARASARAOPET-SATTENAPALLI ROAD:** 385200017, 385200389, 385200423, 385200465, 385200522, 385200525, 385200650, 385200807, 385200825, 385200922, 385200930, 385200936, 385200945, 385200948, 385200957, 385200960, 385200963, 385200969, 385200971, 385200973, 385200974, 385200979, 385200982, 385200988, 385200995, 385200996, 385200999, 385201010, 385201024, 385201026, 385201027, 385201033, 385201037, 385201044, 385201045, 385201046, 385201050, 385201060, 385201061, 385201066, 385201069, 385201071, 385201083, 385201084, 385201089, F20301, F20309. **NARASARAOPET:** 052300013, 052300266, 052300415, 052300715, 052300805, 052301071, 052301155, 052301201, 052301277, 052301297, 052301429, 052301539, 052301577, 052301589, 052301605, 052301606, 052301611, 052301627, 052301632, 052301633, 052301634, 052301635, 052301636, 052301637, 052301638, 052301644, 052301646, 052301661, 052301663, 052301672, 052301687, 052301688, 052301690, 052301714, 052301718, 052301721, 052301727, 052301756, 052301760, 052301765, 052301775, 052301778, 052301786, 052301787, 052301795, 052301812, 052301824, 052301826, 052301835, 052301842, 052301850, 052301852, 052301857, 052301867, 052301872, 052301876, 052301889, 052301902, 052301908, 052301915, 052301916, 052301923, 052301944, F74226, F74583, F74659, F75482, F76970, F77336, F77845. **PEDANANDIPADU:** 350600353, 350600456, 350600496, 350600511, 350600596, 350600822, 350600834, 350600849, 350600854, 350600855, 350600862, 350600863, 350600876, 350600887, 350600893, 350600904, 350600910, 350600917, 350600931, 350600941, 350600947, 350600962, 350600966, 350600967, F28305. **PIDUGURALLA-CINEMA HALL CENTRE:** 342900191, 342900475, 342900487, 342900500, 342900505, 342900511, 342900512, 342900513, 342900516, 342900519, 342900523, 342900524, 342900530, 342900533, 342900535, 342900545, 342900551, 342900552, 342900555, 342900563, 342900571, 342900574, 342900577, 342900583, 342900584, 342900585, 342900590, 342900595, 342900605. **PONNUR:** 074000601, 074000611, 074000618, 074000632, 074000633, 074000634, 074000636, 074000637, 074000650, 074000658, 074000662, 074000663, 074000664, 074000667, 074000677, 074000688, 074000713, F24891. **PRATHIPADU:** 382700172, 382700208, 382700363, 382700369, 382700432, 382700442, 382700447, 382700449, 382700450, 382700456, 382700464, 382700465, 382700479, 382700481, 382700485, 382700486, 382700490, 382700494, 382700504, 382700512, 382700513, 382700516, 382700518, 382700523, 382700529, 382700531, 382700538. **RAPALLE:** 059800365, 059800397, 059800533, 059800566, 059800683, 059800748, 059800792, 059800958, 059800968, 059800971, 059801032, 059801047, 059801050, 059801051, 059801056, 059801060, 059801072, 059801076, 059801077, 059801090, 059801108, 059801119, 059801120, 059801135, 059801136, 059801138, 059801147, 059801161, 059801199, 059801227, 059801246, 059801274, 059801291. **REPALLE-GUNTUR:** 294200331, 294200604, 294200662, 294200692, 294200735, 294200904, 294200909, 294200912, 294200937, 294200938, 294200951, 294200952, 294200954, 294200956, 294200962, 294200971, 294200983, 294200984, 294200996, 294201010, 294201029, 294201030, 294201032, 294201039, 294201040, 294201052, 294201054, 294201078, 294201085, 294201090, 294201119, F23959. **SATTENAPALLI:** 059900221, 059900252, 059900375, 059900394, 059900407, 059900414, 059900456, 059900457, 059900463, 059900479, 059900481, 059900487, 059900496, 059900500, 059900503, 059900506, 059900507, 059900526, 059900527, 059900531, F18813, F18870, F19299. **TENALI:** 050000174, 050000269, 050000337, 050000418, 050000437, 050000438, 050000441, 050000471, 050000480, 050000482, 050000491, 050000492, 050000498. **VINUKONDA:** 053300359, 053300389, 053300420, 053300566, 053300600, 053300626, 053300637, 053300691, 053300926, 053300949, 053301016, 053301057, 053301080, 053301086, 053301087, 053301096, 053301097, 053301120, 053301121, 053301127, 053301128, 053301132, 053301134, 053301138, 053301144, 053301154, 053301167, 053301171, 053301177, 053301182, 053301183, 053301187, 053301200, 053301202, 053301209, 053301218, 053301236, 053301248, 053301251, 053301254, 053301261, 053301269, 053301270, 053301281, 053301282, 053301285, 053301286, 053301288, 053301297, 053301309, 053301313, 053301323, 053301326, 053301330.

**వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే,** 28.11.2024 **ఉ.**10.00 **గం.లకు** Muthoot FinCorp Ltd., Second Floor, Diamond Plaza, 6-19-67, Second Floor, 6th Line, Main Road, Opposite BSNL Office, Guntur, Andhra Pradesh - 522002. **లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని** RTGS **ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి.** **ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్**

నేటి యువతరం అనంత విశ్వమే హద్దుగా కృాఎత్రిమ మేధ వంటి సాంకేతికతతో ఎన్నో అద్భుతాలు సృాఎష్టిస్తుందన్నది మన కళ్ల ముందు కదలాడుతుంది.కానీ కొన్ని సందర్భాల్లో ఐఐటీ, మెడిసిన్,విశ్వవిద్యాలయాల స్థాయిలో ఉన్నత విద్యనభ్యసించిన ప్రతిభావంతులైన విద్యార్థులతో పాటు సామాన్య వ్యక్తులు సైతం జీవితంలో ఎదురయ్యే వివిధ రకాల,రంగాల శారీరక , మానసిక ఓటమిలను,సమస్యలను తట్టుకోలేక డిప్రెషన్ కు లోనవుతున్నారు.పరీక్షలలో ఫెయిల్ అయ్యి కొందరు,ఉద్యోగ అర్హత పరీక్షలో జాబ్ రానివారు కొందరు,వ్యాపారాల్లో దివాలా తీసినవారు కొందరు, ప్రేమించిన వ్యక్తులతో జీవితం పొందలేక కొందరు...ఇలా ఎన్నో సమస్యల సంద్రంలో మరియు కాలపరిణామ క్రమంలో వస్తున్న మార్పులను స్వాగతించలేక ఆత్మవిశ్వాసం కోల్పోయి కొందరు, పెద్దరికపు అహంకారం పేరుతో కొందరు ఈ పోటీ ప్రపంచంలో తీవ్ర ఒత్తిడికి చిత్తవుతున్నారు.

జీవితం విలువ తెలుసుకోలేక కొన్ని క్షణిక పాటు నిర్ణయాలు తీసుకొని తమతో పాటు తమ కుటుంబాలకు కూడా తీవ్ర

## కొందరి జీవితాలు..మనకు స్ఫూర్తినిచ్చే పాఠ్యాంశాలు..!

సంఘర్షణలను మిగులుస్తున్నారు.ఆశావాద దృాఎక్పథాన్ని వీడి నిరాశ వాదంలో పిచ్చికలలు కంటున్నారు.కొన్ని సందర్భాల్లో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.శాంతిని మరచి ద్వేషపు అభిప్రాయాలతోహత్యలు చేసి హంతకులుగా కూడా మారుతున్నారు.ఏదేమైనా నవతరం ప్రపంచాన్ని ప్రభావితం చేసిన మహానుభావుల జీవితచరిత్రలు చదవడం లేదు.తెలుసుకోవడం లేదు.విద్యాసంస్థల్లో కూడా మార్కులు,గ్రేడుల చాటున వ్యక్తిత్వపు పాఠాలకు సమయం లేదు.చరితను ప్రభావితం చేసిన అసాధారణ వ్యక్తులు కూడా మనలాంటి సాధారణ వ్యక్తులని,వారు కూడా తమ జీవితంలో ఎన్నో సమస్యల్ని అధిగమించారని,మొక్కవోని దీక్షతో నిరంతరం ప్రయత్నించి వైఫల్యాల నిశ్శబ్దం చాటున గెలుపు శబ్దమై మిగిలారని, వెలుగు దివ్వెలై నేడు ప్రకాశిస్తున్నారని తెలుసుకోవాలి.

చాలా శరీర అవయవాలు పనిచేయక పోయినప్పటికీ కొన్ని దశాబ్దాలుగా తన జీవితం వీల్ చైర్ కే పరిమితమైన ఆధునిక ఐన్ స్టీన్ గా ఎదిగిన స్టీఫెన్ హాకింగ్ జీవన ప్రస్థానం ఎంత స్ఫూర్తిదాయకం.ఈ విశ్వం ఎంత పెద్దదైనా కావచ్చు కానీ మన ప్రయత్నాల ముందు చాలా చిన్నది అనే హాకింగ్ తన అసాధారణ మేధా సంపత్తి తో బ్లాక్ హోల్స్ పై చేసిన పరిశోధనలు నేటి ఆధునిక సైన్సుకు మరియు సైంటిస్టులకు సవాళ్లు గా మారాయి.ఎ బ్రీఫ్ హిస్టరీ ఆఫ్ టైమ్ పేరుతో ఆయన రాసిన పుస్తకం నేటి బెస్ట్ సైన్స్ పుస్తకాల్లో ఒకటిగా నిలిచింది.అనంత విశ్వ ఆవిర్భావం నుంచి ఎలక్ట్రాన్, ప్రోటాన్ వంటి సూక్ష్మ పరమాణుకణాల వరకు సైన్స్ ప్రస్థానాన్ని హైస్కూల్ విద్యార్థులకు కూడా అర్థమయ్యే రీతిలో అందులో ఆయన వివరించారు.ప్రపంచ వ్యాప్తంగా వైకల్యం ఏనాటికీ వైఫల్యం కాదనే పాఠంతో కొన్ని కోట్ల మంది కి స్ఫూర్తి పాఠ్యాంశంగా వున్నారు.

పెద్దగా అసాధారణ నైపుణ్యాలు లేని బక్కపలుచని గాంధీ 34 కోట్లమంది భారతీయులను ఏకత్రాటిపై నిలిపి అహింస,సత్యాగ్రహాలతో ఆయన చేసిన ఆధ్యాత్మిక రాజకీయ పోరాటం మన దేశానికి స్వాతంత్ర్యం సంపాదించడమే కాకుండా విశ్వ విఖ్యాత మేధావుల జీవితాలనే కదిలించింది.ఈ శతాబ్దపు అత్యున్నత వ్యక్తుల్లో ప్రముఖున్ని చేసింది.ఐన్ స్టీన్,స్టీవ్ జాబ్స్, దలైలామా,సివిరామన్, మార్టిన్ లూథర్ కింగ్, నెల్సన్ మండేలా,బరాక్ ఒబామా వంటి విశ్వ విఖ్యాతులకే గాంధీ జీవితం స్ఫూర్తిగా నిలిచింది.ఆయన జీవితం పై వచ్చిన గాంధీ సినిమా విశేష ప్రాచుర్యం పొంది ఆస్కార్ అవార్డుల పంట పండించింది.గాంధీజీ సూక్తులు భవిష్యత్తు తరాలకు జీవిత బాటలయ్యాయి.

మహిళవు కాబట్టి ఉన్నత విద్యకు అర్హురాలివి కావంటూ పరిశోధనలకు అవకాశం ఇవ్వలేమంటూ అవహేళనలను భరించిన మేడం క్యూరీ తన అసాధారణ ప్రయత్నాల పట్టుదల పరంపరలో భౌతిక మరియు రసాయన శాస్త్రాల్లో రెండింటిలో నోబెల్ గెలిచిన ఏకైక వ్యక్తిగా నిలిచింది నేటికి.రేడియోధార్మికత అంశంపై ఆమె చేసిన ప్రయోగాల ఫలితాలు వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చాయి.ఆనాటి ప్రఖ్యాత భౌతిక,రసాయన శాస్త్రవేత్తలకే కాక నేటి తరంలో కూడా ఆమె మేధస్సు, కృాఎషి ఆదర్శాలయ్యాయి.దక్షిణాఫ్రికా ప్రజల స్వాతంత్ర్యం కోసం దాదాపు 27 సంవత్సరాల జైలు జీవితం అనుభవించి ఎ లాంగ్ వాక్ టూ ఫ్రీడం అంటూ తన జీవిత చరిత్రను విరచించిన నెల్సన్ మండేలా నల్లజాతి విప్లవ సూర్యుడయ్యాడు.ఐక్యరాజ్యసమితి ఆయన జయంతిని మండేలా డే గా ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తుంది. క్షమాగుణం,సహనం, శాంతి వంటి ఆయన అనుసరించిన మార్గాలు నేటి తరానికి విజయ సోపానాలు.బల్బును కనుగొనే ప్రయత్నంలో వందల ప్రయత్నాలను పట్టుదల వదలకుండా చేసి ప్రపంచానికే వెలుగునిచ్చిన థామస్ అల్వా ఎడిసన్,నిరుపేద కుటుంబంలో పుట్టి అడుగడుగునా వివక్షతకు లోనై పట్టుదల వదలకుండా విశ్వమేధావిగా ఎదిగిన భారతరత్న అంబేద్కర్, రామేశ్వరం వీధుల నుంచి అంతరిక్షంలోని ఓ మిస్సైల్ లా మారి, రాష్ట్రపతి భవన్ వరకు సాగిన అబ్దుల్ కలాం సుదూర స్ఫూర్తి ప్రయాణం...ఇలా ఎందరో సచిన్ టెండూల్కర్,మహింద్ర సింగ్ ధోనీ, అమితాబ్ బచ్చన్,ఆంగ్ సాన్ సూకీ,కల్పనా చావ్లా,మదర్ థెరిస్సా,సుధా మూర్తి వంటి వివిధ రంగాల ప్రముఖుల జీవిత చరిత్రలు మన జీవితాలకు వ్యక్తిత్వపు శిఖరాలై మన జీవితాలకు మార్గదర్శనం చేస్తూనే వుంటాయి.మనమంతా మన ఎదుగుదల కోసం,జీవితం విలువ తెలుసుకోవడం కోసం కనీసం నెలకు ఓ ఇద్దరి ప్రఖ్యాత వ్యక్తుల జీవితాలను అధ్యయనం చేద్దాం.నేను ఆరంభించాను ఈ రోజు నుంచే..మరి మీరు..!!

# ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఆవశ్యకత ఎంతైన వుంది

● బాధితులకు తక్షణం న్యాయం అందాలంటే తప్పని సరి ● భాదితుల పాలిట న్యాయం జరగడంలో జాప్యం ● సంవత్సరాల తరబడి వాయిదాలతో సామాన్యులు సతమతం ● తీవ్ర వ్యథకు,ఆవేదనకు కారణమవుతున్న న్యాయవ్యవస్థ ● తీర్పు కోసం ఎండమావిలా మారుతున్న ఎదురుచూపులు

– బుగ్గన మధుసూదనరెడ్డి,
9000369660

ఏ విషయంలో నైనా ప్రజలకు ఇతరుల నుంచి అన్యాయం జరిగినప్పుడు, పరిష్కారం కాలేని సమస్య ఎదురైనప్పుడు సాధారణంగా మన పెద్దల దగ్గర పంచాయితీ ద్వారానో, లేక పోలీస్ స్టేషన్ లోనో ( రక్షకభటుల నిలయం లోనో ) భాదితులు తమకు న్యాయం జరిగేందుకు వెళుతూ వుంటారు.అయితే ఆ రెండు దారులలో భాదితులకు న్యాయం జరుగకపోతే చేసేదేమి లేక అవివార్యంగా కోర్ధులకు ఆశ్రయిస్తూ వుంటారు.అయితే ఎందుకనో కొన్ని కేసుల విషయంలో భాదితుల పక్షాన న్యాయం ఉన్నప్పటికీ కోర్టు తీర్పులు సంవత్సరాల తరబడి వాయిదాలు పడటం మూలాన అంతవరకు విచారణ రూపంలో కోర్టు ఖర్చులు తడిసి మోపెడు అవుతుండటం,న్యాయం జరుగడంలో భరించలేని,ఎనలేని జాప్యం జరుగుతుండటం అనే పరిణామం నిజంగా వారికి అత్యంత బాధాకరమైన విషయం. ఇది ఎలాగంటే ' కోర్టు కు వెళ్లిన ఒకటే కాటికీ వెళ్లిన ఒకటే ' అనే సామెత ఇప్పటికి దాదాపు అందరి మెదళ్లలో నానుతూనే వున్న పచ్చి నిజం కూడా.అయితే బాధితులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా వారికి త్వరగా తీర్పులు వెలువడాలంటే మాత్రం ఫాస్ట్ ట్రాక్ కోర్ధుల అవసరత ఎంతైన వుంది.ఎందుకంటే బాధితులకు న్యాయస్థానంలో తీర్పు వెలువడేందుకు ఏళ్ల తరబడి కాలం హరించుకుపోతే,అంతలో బాధితుడు కాలం అయిపోతే పరిస్థితి ఏంటి అనేది ఒక అగమ్యగొచరమైన విషయం.కాబట్టి ఈ ప్రశ్నలన్నింటికి సమాధానం ఒక్క ఫాస్ట్ ట్రాక్ కోర్టుల వల్లే సాధ్యం. ఎందుకంటే భాదితులు తమకు త్వరగా న్యాయం జరుగుతుందని గంపెడు ఆశతో ఖర్చులకు వెనుకంజ వేయకుండా కోర్టుల తలువులు తడుతూ వుంటారు.అయితే తీర్పులు వెలువడటంలో అత్యంత జాప్యం జరిగితే మాత్రం వారి ఆశలు అడియాశలు అవుతాయి, తీర్పు కోసం వారి ఎదురుచూపులు ఒక ఎండమావిలా సైతం మారే అవకాశం వుంది.



ఏదిఏమైన ఈ విషయంలో గౌరవనీయులు అయిన న్యాయస్థానం వారు, మన కేంద్ర ప్రభుత్వం వారు ఒక్కసారి మానవతా దృాఎక్పథం తో,మానవీయ కోణంలో అలోచించి భాదితుల సౌకర్యార్థం, వారికి సత్వరమే న్యాయం జరిగేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు మరిన్ని యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేసేలా గట్టి చర్యలు తీసుకుంటే అలాంటి నిర్ణయం భాదితులకు ఒక వరంలా మారడం తథ్యం. ఏమైనా భాదితులకు న్యాయం అనేది అందని ద్రాక్షలా కాకుండా అందే ద్రాక్షలా న్యాయస్థానం యొక్క తీర్పులకు పూర్తిగా, సంపూర్ణంగా వారు సంతృాఎప్తి పడేలా, తీర్పులు అనేవి ఎలాంటి కాలయాపనకు తావు లేకుండా వీలయినంత త్వరగా ఫాస్ట్ ట్రాక్ కోర్టుల రూపంలో న్యాయం అనేది త్వరితగతిన వారి దరిచేరేలా, న్యాయస్థానాల పట్ల వారి గౌరవ మర్యాదలు మరింత ఇనుమడించేలా, న్యాయస్థానాలు అంటేనే నీతి,న్యాయానికి, ధర్మానికి పట్టం కట్టేలా వారి మనస్సుల్లో, హృదయాల్లో శాశ్వతంగా నాటుకు పోయేలా,నిలిచిపోయేలా న్యాయస్థానం వారు తమ తీర్పులను నభూతో న భవిష్యత్ అన్న విధంగా ఇవ్వగలిగితే నిరాశ, నిస్పృాఎహలతో కొట్టుకుపోతున్న భాదితుల జీవితాలు సుఖ,సంతోషాలకు నిలయంగా నిలువడం తథ్యం. ఈ తరహాలో న్యాయస్థానం వారు, కేంద్ర ప్రభుత్వం వారు భాదితులకు అన్ని విదాల న్యాయం జరిగేలా వారికి కొండంత అండగా ఫాస్ట్ ట్రాక్ కోర్టులు నిలబడగలిగితే భాదితులు దృష్టిలో న్యాయస్థానాలు మరింత మన్ననలు పొందడం తథ్యం. న్యాయ వ్యవస్థ మరో పది కాలాల పాటు వర్ధిల్లాలి!న్యాయం అనేది బాధితుల పక్షాన నిలిచి వారికి తీర్పులు అనేవి తక్షణం ఉపశమనం కలిగించేలా న్యాయస్థానాలు అమోఘ కృషి సల్పగలిగితే అంతకు మించిన ఆనందం,సంతృాఎప్తి బాధితులకు మరొకటి ఉండదు కాక ఉండదు.జైహింద్!

# ఆదిలాబాద్ చైర్మన్ గిరిపై.. పట్టణ నేతల గురి!

● కాంగ్రెస్, బీజేపీల్లో కుప్పలుతెప్పలుగా ఆశావహులు ● రాష్ట్ర నాయకుల ఆశీస్సుల కోసం తీవ్ర ప్రయత్నాలు ● జిల్లా లీడర్లను పట్టించుకోని మున్సిపల్ నాయకులు ● గులాబీలో జోష్ కరువు

ఫిరోజ్ ఖాన్
9640466464

మరో రెండు నెలల్లో ఆదిలాబాద్ మున్సిపల్ పాలకవర్గం గడువు ముగియనుంది. ప్రస్తుతం కులగణన కోసం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరుగుతున్నందున.. బీసీ రిజర్వేషన్ల ఖరారు తర్వాత స్థానిక సంస్థలతో కలిపి మున్సిపల్ ఎన్నికలు నిర్వహించే అవకాశముంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్, బీజేపీలకు చెందిన పట్టణ నేతలు చైర్మన్ గిరిపై గురి పెట్టారు. తమకు తెలిసిన రాష్ట్ర, జాతీయ నేతల ద్వారా లాబీయింగ్ చేస్తున్నారు. రిజర్వేషన్ అనుకూలిస్తే ఆ పీఠం తమకు దక్కేలా సహకరించాలని కోరుతున్నారు. అయితే ఈ రెండు జాతీయ పార్టీల్లో ఆశావహులు భారీ సంఖ్యలోనే ఉండగా... బీఆర్ఎస్ నేతల్లో మాత్రం నిరాశ నిస్పృాఎహలు కనిపిస్తున్నాయి.

అయితే పతి.. లేకుంటే సతి..

కులగణన, బీసీ రిజర్వేషన్ల ఖరారు తర్వాత మున్సిపాలిటీలో వార్డుల వారీగా రిజర్వేషన్లు ఖరారు కానున్నాయి. అయితే ఈ రిజర్వేషన్ల గురించి నేతల్లో కాస్త ఆందోళన కనిపిస్తున్నది. తమకు రిజర్వేషన్లు అనుకూలించకపోతే తమ భార్యలను బరిలో దించాలని ఇప్పటి నుంచే లోకల్ లీడర్లు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. దీని కోసం జిల్లా, రాష్ట్ర నేతలను ఇప్పటి నుంచే సంప్రదిస్తున్నట్లు సమాచారం. అయితే ఎలాగైన ఎన్నికల్లో పోటీ చేసి తీరాల్సిందేనన్న ఆలోచనతో ఉన్నట్లు తెలుస్తున్నది. అయితే పార్టీలు మాత్రం ఆర్థికంగా బలమున్న వారికే టికెట్లు కేటాయించే అవకాశాలున్నట్లు చర్చ జరుగుతున్నది.

జెండా ఎగరేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నాలు

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ బల్దియాపై ఎలాగైనా జెండాఎగురవేయాలని భావిస్తున్నది. ఇందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు వేస్తున్నది. రిజర్వేషన్ అనుకూలిస్తే తన సహచరి మౌనికారెడ్డిని చైర్ పర్సన్ ను చేయాలని ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్ చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నట్లు జిల్లా రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతున్నది. ఇందుకోసం ఆయన ఇప్పటి నుంచే లాబీయింగ్ చేయడంతోపాటు వార్డు లీడర్ల మద్దతు కూడగడుతున్నట్లు తెలుస్తున్నది. ఇప్పటికే ఆయన పలువురు బీఆర్ఎస్ కౌన్సిలర్లను కాంగ్రెస్ లో చేర్పించారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ తరవున వార్డుల్లో బరిలో ఉండే క్యాండిడేట్లను కంది శ్రీనివాస్ రెడ్డే డిసైడ్ చేస్తారని ఆయన అనుచరులు ప్రచారం చేసుకుంటున్నారు. అయితే అవిశ్వాస తీర్మానం ద్వారా కాంగ్రెస్ లో చేరిన మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని పదవిని కాపాడడంలో కంది శ్రీనివాస్ రెడ్డి విఫలమయ్యారని, ఇలాంటి పరిస్థితుల్లో ఆయనకు మున్సిపల్ బాధ్యతలు అప్పగించడం అనుమానమేనని ఆయన వ్యతిరేకులు భావిస్తున్నారు. మరోవైపు కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి సైతం తనదైన శైలిలో పావులు కదువుతున్నారు. మున్సిపల్ శివారు వార్డుల్లో గట్టి పట్టు ఉన్న ఆయన.. తన అనుచరులకు టికెట్లు ఇప్పించేందుకు ట్రై చేస్తున్నారు. డీసీసీ పీఠం కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి.. మున్సిపల్ చైర్మన్ ఎంపికలోనూ కీలక పాత్ర పోషించడానికి సిద్ధమవుతున్నారు.

బీజేపీలో బల ప్రదర్శనలు

గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ సత్తా చాటగా, ఆదిలాబాద్ లో మాత్రం బీజేపీ జెండా ఎగురవేసింది. ఎమ్మెల్యే పాయల శంకర్ గెలుపులో ఆదిలాబాద్ పట్టణానికి చెందిన పలువురు నేతలు కీలకంగా వ్యవహరించారు. ఇప్పుడు వారంతా మున్సిపల్ పీఠంపై గురిపెట్టారని ఆదిలాబాద్ రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. ఇందులో మాజీ మున్సిపల్ చైర్మన్ లాలా రాధేశ్యాం తమ్ముడు లాలా మున్నా, కౌన్సిలర్ ఉష్కెం రఘుపతి, బీజేపీ జిల్లా




ప్రధాన కార్యదర్శి వకుళాభరణం ఆదినాథ్ కుమారుడు వకుళాభరణం వేదవ్యాస్, జ్యోతిరెడ్డి, సామాజిక కార్యకర్త ఆదిత్య ఖండేష్కర్ తదితరులు ఉన్నారు. రిజర్వేషన్ అనుకూలిస్తే ఈసారి ఎలాగైనా చైర్మన్ పీఠంపై కూర్చోవాలని ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు ఎమ్మెల్యే పాయల శంకర్ తన దగ్గరి బంధువును ఈ సారి చైర్మన్ ను చేస్తున్నారని ఆదిలాబాద్ రాజకీయ వర్గాల్లో ప్రచారం ఉంది. ఈ నేపథ్యంలో కొందరు నేతలు ఎమ్మెల్యేతో విభేదించైనా సరే.. రాష్ట్ర నేతల సహకారంతో చైర్మన్ పీఠాన్ని దక్కించుకోవాలని లాబీయింగ్ చేస్తున్నారు.

బీఆర్ఎస్ లో నో కాంపిటీషన్

ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డాక రెండు సార్లు జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటింది. మొదటి సారి మహిళా నేత రంగినేని మనీషా, రెండో సారి మాజీ మంత్రి జోగురామన్న కుమారుడు జోగు ప్రేమేందర్ మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం మున్సిపల్ పీఠం బీఆర్ఎస్ వద్దే ఉన్నది. అయితే ఇప్పుడు చాలా మంది కౌన్సిలర్లు కాంగ్రెస్, బీజేపీలో చేరిపోయారు. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజానికి తన పదవిని కోల్పోయారు. దీంతో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసేందుకు ఎక్కువ మంది అభ్యర్థులు ముందుకు రావడం లేదనే చర్చ జరుగుతున్నది. ఎలాగైనా మున్సిపల్ చైర్మన్ పీఠం దక్కే అవకాశం లేకపోవడంతో జిల్లా నాయకులు సైతం ఈ ఎన్నికలను లైట్ తీసుకుంటున్నట్లు ప్రచారం ఉన్నది.

# దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం

● మందగించిన జిడిపి ● నిరుద్యోగంతో విలవిల్లాడుతున్న యువత ● పోషకాహార లోపం, ఇబ్బందులు పడుతున్న నిరుపేదలు ● ఆహార భద్రత ఇంకెన్నటికి ● అసమానతలతో అయోమయం ● సంక్షేమం అభివృద్ధిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది

విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో
9391618181

**నిన్నటి తరువాయి....**

మోడీ 10 సంవత్సరాల పాలనలో దేశం పారిశ్రామిక, ఉత్పాదకతకు దారితీయలేదు సరికదా, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం, పెట్టుబడులను ఆకర్షించడం – మేక్ ఇన్ ఇండియా ప్రచారం వంటి పథకాలు ప్రారంభానికి కూడా నోచుకోలేదు. దేశంలో నెలకొన్న పేదరికాన్ని తగ్గించే విషయంలో కేవలం ఉత్పాదకత ఒక్కటే సరిపోదు. వివిధ రంగాలను వివిధ ప్రాంతాలలో అభివృాఎద్ధి చేయవలసి ఉంది. ముఖ్యంగా అభివృాఎద్ధి అత్యధికంగా పట్టణ ప్రాంతాలలో కేంద్రీకతృాఎతమై ఉండకూడదు. ఆర్థిక అభివృాఎద్ధి దీర్ఘకాలిక ప్రక్రియ వృాఎద్ధిగా మాత్రమే కాకుండా, నిర్మాణాత్మకతో కూడినదై ఉండాలి.

నరేంద్ర మోడీ ప్రభుత్వం సామాన్యులనే కాదు నిరుద్యోగ యువతనూ నిలువునా ముంచేసింది. వారి ఆశలపై నీళ్లు చల్లింది. 2014లో సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామంటూ తీయని కబుర్లు చెప్పి చివరికి మొండిచేయి చూపింది. మోడీ పాలనలో ఉద్యోగాలు వస్తాయని, తమ జీవితాలు బాగుపడతాయని, కుటుంబాలు చల్లగా ఉంటాయని ఎన్నో కలలు కన్న యువతను తీవ్రంగా నిరాశ పరిచింది. దేశంలోని నిరుద్యోగ యువతలో మూడిరట రెండు వంతుల మంది విద్యావంతులే. అయినప్పటికీ వారి అర్హతలకు తగిన ఉద్యోగాలు లభించడం లేదు. చదివిన చదువులకు, చేస్తున్న ఉద్యోగానికి సంబంధమే లేకుండా పోతోంది. జీవనోపాధి కోసం ఏదో ఒక ఉద్యోగం సంపాదించినా ఆదాయం అంతంత మాత్రంగానే ఉంటోంది. బతుకు బండి లాగడమే దుర్భరంగా మారింది. పొరుగు దేశాలతో పోలిస్తే గత సంవత్సరంలో మన దేశంలోనే నిరుద్యోగ రేటు అధికంగా ఉన్నదని ప్రపంచ బ్యాంక్ తెలిపింది. నిరుద్యోగ రేటు మన పొరుగున ఉన్న పాకిస్తాన్లో 11.3 శాతం, బంగ్లాదేశ్లో 12.9 శాతం, భూటాన్లో 14.4 శాతం ఉండగా మనదేశంలో 23.22 శాతంగా ఉంది. దేశంలో నిరుద్యోగమే అతి పెద్ద సమస్యగా తయారైంది. ఆరోగ్యవంతులు కలిగిన దేశంలో అభివృాఎద్ధి వేగంగా జరుగుతుంది. ఆరోగ్యతంలో పోషకాహారం కీలకపాత్ర వహిస్తుంది. పౌష్టికాహార లోపం భారంతో మనదేశం గణనీయమైన సవాలును ఎదుర్కొంటోంది. ఈ సమస్య దేశంలోని సామాజిక, ఆర్థిక సాంస్కృాఎతిక వ్యత్యాసాల సంక్లిష్ట మిశ్రమంతో ముడిపడి ఉంది. పోషకాహార లోపం అనేది ఐదేళ్ల కంటే తక్కువైన పిల్లల్లోను, గర్భిణీ స్త్రీలలోనూ, యుక్త వయస్సు వారిలో ఎక్కువగా ఉంటుంది. ఒక వ్యక్తి ఒక సంవత్సరం వ్యవధిలో రోజువారీ కనీస ఆహార శక్తి అవసరాలను తీర్చడానికి తగినంత ఆహారాన్ని పొందలేకపోవడాన్ని పౌష్టికాహార లోపం అని అంతర్జాతీయ సంస్థలు నిర్వచించాయి. పోషకాహాల లోపాన్ని వేస్టింగ్ (ఎత్తుకు తగ్గ బరువు లేకపోవడం), స్టంటింగ్ (వయసుకు తగ్గ ఎత్తు లేకపోవడం), తక్కువ బరువు కలిగి ఉండడం, విటమిన్లు మినరల్స్ లోపాలు అనే నాలుగు రకాలుగా వర్గీకరించవచ్చు.

ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆహార భద్రత పోషకాహార స్థితి తాజా నివేదిక 2024 ప్రకారం దేశజనాభాలో 55.6 శాతం ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందుబాటులో లేదు. ఐదేళ్ల వయస్సు కంటే తక్కువ ఉన్న పిల్లల్లో వేస్టింగ్ 18.7 శాతం, స్టంటింగ్ 31.7 శాతం. తక్కువ బరువు 27.4 శాతం పిల్లలు ఉన్నారని తెలిపింది. 15 నుండి 49 మధ్య వయస్సు మహిళలో పోషకాహారలోపం 18.7 శాతం ఉంది. దేశ జనాభాలో సరైన ఆహారం లభ్యంకాక 16.6 శాతం పోషకాహార లోపంతో ఉన్నారని, కనీసం 38 శాతం అనారోగ్యకరమైన ఆహారాన్ని తింటున్నారని ఈ యేడాది మే 29న విడుదల చేసిన గ్లోబల్ ఫుడ్ పాలసీ రిపోర్టు 2024 తెలిపింది. అనాథ పిల్లలు, వృాఎద్ధులు ఎక్కువ శాతంలో పోషకాహార లోపానికి గురవుతారు. గిరిజనులు, సామాజికంగా వెనుకబడినవారు. మురికివాడ నివాసితులు, సంచార జాతులు తదితర వారికి తగినంత ఆర్థిక పరిపుష్టి లేక సమతుల్య ఆహారాన్ని పొందలేకపోతున్నారు. పేలవమైన పారిశుధ్యం, పరిశుభ్రత పద్ధతులు వ్యాధులకు కారణమయ్యే పరాన్న జీవులకు గురికావడాన్ని పెంచుతుంది. ఇవి శరీరంలోని పోషకాల శోషణ వినియోగాన్ని ప్రభావితంచేసి పోషాకాహార లోపాన్ని పెంచుతున్నాయి. జాతీయ ఆరోగ్య విధానం 2025 నాటికి ప్రభుత్వ ఆరోగ్య వ్యయాన్ని జిడిపిలో ప్రస్తుతమున్న 1.2 శాతం నుండి 2.5 శాతానికి పెంచాలన్న సిఫార్సును అమలుచేయాలి. పోషకాహారం, ఆహారభద్రత, పేదరికం ఒకదానితో మరొకటి విడదీయరాన్ని సంబంధం కలిగి ఉంటాయి. ముఖ్యంగా పిల్లల్లో శారీరక, మానసిక అభివృాఎద్ధి జరగక అభ్యాస సామర్థ్యాలు, విద్యాపనితీరు సరిగా జరగదు. యుక్త వయస్సులో పోషకాహార లోపం వల్ల ఉత్పాదకత తగ్గి దేశ జిడిపి తగ్గుతుంది. రక్తహీనత తల్లులు అనారోగ్య శిశువులకు జన్మనిచ్చి పోషకాహార లోపం తరచుగా ఆర్థికంగా అట్టడుగు, వెనుకబడిన వర్గాలను ప్రభావితం చేస్తుంది. ఇది సామాజిక అసమానతలను పెంచుతుంది.

సామాజిక, రాజకీయ, సాంస్కృాఎతిక, ఆర్థిక పరమైన అంశాల ఉమ్మడి ఫలితమే ఆర్థికాభివృాఎద్ధి. ఆర్థిక కారకాలు, సంస్థలు, వ్యవస్థలు ఉమ్మడి ప్రగతి వ్యూహంతో ముందుకు సాగితేనే ఆర్థికాభివృాఎద్ధి సాధ్యమవుతుంది. ఆర్థికవృాఎద్ధి అనేది పరిణామాత్మక మార్పులను సూచిస్తే, ఆర్థికాభివృాఎద్ధి అనేది గుణాత్మక మార్పులనూ సూచిస్తుంది. అయితే, ఒక దేశంలో అభివృాఎద్ధి ఏ మేరకు జరిగిందో తెలుసుకోవడానికి ఉపయోగించే వాటిని అభివృాఎద్ధి సూచికలు అంటారు. సమగ్ర అభివృాఎద్ధి సూచీని ఆర్థికవేత్తలు 11 కొలమానాల ఆధారంగా రూపొందించారు. అవి... ఆరోగ్యం, పౌష్టికాహారం, విద్య, ఉద్యోగిత, కమ్యూనికేషన్స్, మౌలిక పారిశ్రామిక వస్తువుల వినియోగం, మన్నిక గల వస్తువుల వినియోగం, పట్టణీకరణ, తలసరి ఆదాయం, సామాజిక వ్యక్తిగత సంక్షేమం, ఇతర సేవలు. జాతీయ ఆదాయం పెరుగుదల ఆర్థికాభివృాఎద్ధి సూచి కాదనే చెప్పాలి. భారత జాతీయ ఆదాయంలో ఎక్కువ భాగం కేవలం 1 శాతం సంపన్నుల చేతిలోనే ఉండిపోతోంది. అత్యంత సంపన్నులైన 1 శాతం జనాభా ఆదాయం, సంపద వాటాలు రికార్డు స్థాయిలో ఉన్నాయి. 2022–23లో దేశ ఆదాయంలో 22.6 శాతం, సంపదలో 40.1 శాతం వీరి వద్దే ఉంది. వీరి సంపద వాటా 1961 తర్వాత ఈ స్థాయిలో ఉండడం ఇదే మొదటిసారి. ఆదాయాలు, సంపదలు కొద్దిమంది వద్దే పోగుబడి ఉండడం సమాజం, ప్రభుత్వంపై ప్రభావం చూపుతోంది. 100 కోట్ల డాలర్ల (8,400 కోట్లు) కంటే నికర సంపద ఎక్కువగా ఉన్న భారతీయులు 1991లో ఒక్కరు మాత్రమే ఉండగా 2022 నాటికి వారి సంఖ్య 162కు పెరిగింది. 2024 నాటికి



వారి సంఖ్య 200కి చేరింది. వారి నికర సంపద దేశ నికర జాతీయాదాయంలో 1 శాతం నుండి 25 శాతంకి పెరిగింది.

ప్రపంచ అసమానతల ల్యాబ్, ఐక్యరాజ్యసమితి అభివృాఎద్ధి సంస్థ సంయుక్తంగా విడుదల చేసిన నివేదికలోని అంశాలు రాజ్యాంగ లక్ష్యాలకు వ్యతిరేక దిశలో దేశం ఎంతవేగంగా పయనిస్తుందో తెలియజేస్తోంది. దిగువ 50 శాతం మంది తలసరి ఆదాయం మొదటి పది శాతం మంది తలసరి ఆదాయం కన్నా 20రెట్లు తక్కువగా ఉంది. మొత్తం జాతీయాదాయంలో మొదటి 10శాతం దగ్గర 57 శాతం, మొదటి ఒక శాతం మంది దగ్గర 22 శాతం సంపద పోగుబడిరదని నివేదిక పేర్కొంది. ప్రపంచంలోనే అత్యంత అసమానతల దేశంగా పేదలు (22.89 కోట్లు) ఎక్కువగా ఉన్న దేశంగా భారతదేశం మారిపోయింది. గత పదేళ్లలో పెరిగినంతగా ఆర్థిక అసమానతలు బ్రిటీష్ పాలనలో కూడా పెరగలేదని ప్రపంచ అసమానతల ల్యాబ్–2024 ప్రకటించింది. సామాజిక, ఆర్థిక, న్యాయ, విద్య, వైద్య రంగాల్లో ఉన్న తీవ్ర అసమానతలను పాలకులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఫలితంగా మన సంస్కృాఎతి, విలువలు పూర్తిగా పతనమై పోతోన్నాయి. నేటి ప్రభుత్వాలు రాజ్యాంగ లక్ష్యమైన ప్రజా సంక్షేమ బాధ్యత నుంచి పూర్తిగా వైదొలిగి పోయాయి. సంక్షేమం ఆర్థిక శాస్త్రం (వెల్ఫేర్ ఎకనామిక్స్) మొత్తం సమాజ శ్రేయస్సును సూక్ష్మ ఆర్థిక పద్ధతుల ద్వారా అంచనా వేస్తుంది. సమాజ సంక్షేమం, ప్రజల శ్రేయస్సును కొలువడానికి ఉపయోగపడుతుంది. ఆర్థికాభివృాఎద్ధి అనేది ఒక దేశం సామర్థ్యాలను అంచనా వేయడానికి, అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించడం కోసం కార్యచరణను రూపొందించడానికి, తద్వారా సమాజ శ్రేయస్సును మెరుగుపరచడానికి దోహదపడుతుంది. ఈ మూల్యాంకనం సాధారణంగా ఆర్థికవ్యాప్త స్థాయిలో జరుగుతుంది. సమాజంలోని సభ్యుల మధ్య వనరులు, పంపిణీని అంచనా వేయడానికి ప్రయత్నిస్తుంది. ఆర్థికాభివృాఎద్ధిని కొలిచేటప్పుడు పలు కారకాలను పరిగణలోకి తీసుకుంటారు. అవి: 1. వాస్తవ తలసరి ఆదాయం పెరుగుదల 2. జీవన నాణ్యత 3. మానవాభివృాఎద్ధి సూచిక 4. లింగ సమానత 5. పేదరిక సూచిక 6. నిజమైన జిడిపి. ఈ ఆర్థిక సంక్షేమ కొలమానం (ఎంఈడబ్ల్యూ) సూచీని విలియం నర్ధవస్, జేమ్స్ టోబిన్ అనే ఆర్థికవేత్తలు రూపొందించారు. సమాజం అభివృాఎద్ధి చెందడం అంటే ఆర్థిక వృాఎద్ధి కాదు, మానవాభివృాఎద్ధి జరుగాలి. ఆధునిక కాలంలో ఆర్థికాభివృాఎద్ధికి మేలైన సూచికగా మానవ అభివృాఎద్ధి సూచిక (హెచ్డిఐ)ని భావిస్తున్నారు. 1991లో పాకిస్తాన్కు చెందిన ఆర్థికవేత్త మహబూబ్ ఉల్ హక్ (అబుల్ హక్) హెడ్డిఐని రూపొందించారు. ఈ సూచికను రూపొందించడంలో అబుల్ హక్కు ఆర్థికవేత్త అమర్త్యసేన్ సహాయం చేశారు.1990 నుంచి ఇప్పటివరకు ప్రతి సంవత్సరం మానవాభివృాఎద్ధి నివేదికలో భాగంగా యునైటెడ్ నేషన్స్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ (యుఎన్డిపి) వారు హెడిఐని తయారుచేసి ప్రకటిస్తున్నారు. అముల్ హక్ రూపొందించిన హెడీఐని యూఎన్డిపి వారికి అనుగుణంగా మారుస్తూ ఆర్థికవేత్త పాల్ స్ట్రీటన్ అభివృాఎద్ధి చేశారు. హెచ్డిఐ సూచీ విలువను లెక్కించడానికి మూడు అంశాలను ఆధారంగా తీసుకుంటారు.

# అవన్‌స్ట్రేట్ ఇంక్.లో వేదాంత గ్రూప్ 500 మిలియన్ల పెట్టుబడి

సింగపూర్ / ముంబై : వేదాంత లిమిటెడ్ తన గ్రూప్ కంపెనీ అవన్‌స్ట్రేట్ ఇంక్లో దాదాపు $500 మిలియన్ల పెట్టుబడి పెట్టాలని యోచిస్తోంది. ఈ వ్యూహాత్మక పెట్టుబడి అవన్‌స్ట్రేట్ ఇంక్.లో ఆవిష్కరణ మరియు విస్తరణను పెంచడం, ఆర్ అండ్ డి పై దాని దృష్టిని బలోపేతం చేయడం, అలాగే అధునాతన డిస్‌ప్లే గ్లాస్ సొల్యూషన్‌ల కోసం పెరుగుతున్న ప్రపంచ డిమాండ్‌ను తీర్చడానికి తయారీ సామర్థ్యాలు మరియు ఉత్పత్తి సమర్థతలను లక్ష్యం. అవన్‌స్ట్రేట్ ఇంక్. సిఈఓ, చార్లీ లీ మాట్లాడుతూ "వేదాంత నుండి వచ్చిన నైపుణ్యం మరియు మద్దతు విస్తరించడానికి, ఉత్పత్తిని పెంచడానికి మరియు అభివృద్ధి చెందుతున్న మార్కెట్ డిమాండ్‌లను తీర్చడానికి మమ్మల్ని బలమైన స్థితిలో ఉంచుతుంది. కొత్త మార్కెట్ సెగ్మెంట్లలోకి ప్రవేశిస్తున్నప్పుడు, అధిక-పనితీరు గల మెటీరియల్‌ల డిమాండ్‌ను తీర్చడంతోపాటు, స్థిరత్వం మరియు దీర్ఘకాలిక వృద్ధిపై స్పష్టమైన దృష్టితో డిస్‌ప్లే గ్లాస్ సెక్టార్‌లో మరియు వెలుపల మా నాయకత్వాన్ని మెరుగుపరచడానికి మేము సిద్ధంగా ఉన్నాము. ఇటీవల ప్రారంభించిన కొత్త సూపర్ గ్రీన్ సాయిరెడ్ అధిక రీసైకిల్ రేట్ డిస్‌ప్లే గ్లాస్ ఉత్పత్తి ఒక సరైన ఉదాహరణ. ఈ ఉత్పత్తి పరిశ్రమలో ఒక పురోగతి, ఇది దాని హై-టెక్ నాణ్యతతో సరిపోలడానికి ఇంకా పోటీ లేకుండా మార్కెట్‌ను నడిపిస్తుందన్నారు.




భారీ నష్టాల్లో సూచీలు

# 6లక్షల కోట్లు ఆవిరి!

● సెన్సెక్స్ 820 పాయింట్లు, నిఫ్టీ 257 పాయింట్లు చొప్పున నష్టం




ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి భారీ నష్టాల్లో ముగిశాయి. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడితో సూచీలు భారీగా పతనమయ్యాయి. సెన్సెక్స్ 800 పాయింట్ల మేర నష్టపోగా.. నిఫ్టీ మళ్లీ 24వేల దిగువకు చేరింది. నిరాశజనక త్రైమాసిక ఫలితాలు, విదేశీ మదుపర్ల అమ్మకాలు కొనసాగుతుండటం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఉదయం లాభాల్లో ట్రేడయినప్పటికీ.. గరిష్ఠాల వద్ద ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగడంతో సూచీలు భారీగా కుంగాయి. ఈ సాయంత్రం ద్రవ్యోల్బణ గణాంకాలు వెలువడనున్న వేళ మదుపర్లు అప్రమత్తత పాటించారు. మదుపర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.6 లక్షల కోట్లు ఆవిరై రూ.436 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 79,644.95 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 79,496.15) లాభాల్లో ప్రారంభమైంది. ఉదయమంతా లాభాల్లో కొనసాగిన సూచీ.. తర్వాత నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 78,547.84 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 820.97 పాయింట్ల నష్టంతో 78,675.18 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 257 పాయింట్ల నష్టంతో 23,883.45 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ జీవనకాల కనిష్ఠమైన 84.40కు చేరింది. సెన్సెక్స్ 30 సూచీలో ఎన్టీపీసీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టాటా మోటార్స్ సేర్లు ప్రధానంగా నష్టపోయాయి. సన్‌ఫార్మా, ఐసీఐసీఐ బ్యాంక్, ఇన్ఫోసిస్, టీసీఎస్, రిలయన్స్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 72.29 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2599 డాలర్ల స్థాయిలో కొనసాగుతోంది.

**కారణాలు ఇవే..** ఆసియా మార్కెట్లయిన సియోల్, టోక్యో, షాంఘై, హాంకాంగ్ మార్కెట్లు నేడు నష్టాల్లో ముగిశాయి. దీని ప్రభావం మన మార్కెట్లపైనా పడింది. గత కొన్ని రోజులుగా మన ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ మదుపర్ల విక్రయాలు కొనసాగుతున్నాయి. సోమవారం రూ.2306 కోట్ల విలువైన షేర్లను విక్రయించడం గమనార్హం. ట్రంప్ విజయం తర్వాత డాలర్ బలపడుతుండడంతో ఇతర కరెన్సీలు బలహీన పడుతున్నాయి. ఈ క్రమంలోనే డాలరుతో రూపాయి మారకం విలువ జీవనకాల కనిష్ఠమైన 84.40 స్థాయికి చేరింది

## లేయర్ జెల్లీని పరిచయం చేసిన అల్పిన్ లిబే జస్ట్ జెల్లీ




అల్పిన్ లిబే జస్ట్ జెల్లీ పర్ఫెట్టి వాన్ మెల్లీ సంస్థ నుండి దిగ్గజపు బ్రాండ్ అల్పిన్ లిబే జస్ట్ జెల్లీ, భారతదేశపు మొదటి హృదయం ఆకారపు, డ్యూయల్-లేయర్ జెల్లీని పరిచయం చేసింది, అందుబాటులో ఉండే విధంగా కేవలం రూ.2కి ఒక విలక్షణమైన అనుభూతి ప్రయాణాన్ని అందించడానికి అందచేయబడింది. ఈ వినూత్నమైన జెల్లీ రెండు విలక్షణమైన లేయర్స్ ను కలిగి ఉంది- మృదువైన ఫోమీ (నురగ) పొర మరియు జెల్లీ పొర, ఇది మృదువైన & నమిలే అనుభవానికి దారితీస్తుంది మొత్తం వినియోగ అనుభవాన్ని మెరుగుపరిచే ఆనందకరమైన కలయికను సృష్టిస్తుంది. అల్పిన్ లిబే జస్ట్ జెల్లీ జెల్లీ శ్రేణిలో వినూత్నతను కొనసాగిస్తోంది. మెరుగుపరచబడిన మిఠాయి అనుభవం కోసం ప్రతి బైట్ లో వినోదం, రుచి మరియు ఆకృతి యొక్క ఆనందకరమైన మిశ్రమాన్ని అందిస్తోంది ఈ విలక్షణమైన ఉత్పత్తి అభివృద్ధి చెందుతున్న జెల్లీ శ్రేణిలో ప్రత్యేకంగా నిలిచింది, ఆకారం, ఆకృతి మరియు రుచి వినియోగదారు ఎంపికలను ప్రోత్సహిస్తాయి. రుచికరమైన స్ట్రాబెర్రీ రుచి మరియు వినూత్నమైన డ్యూయల్-లేయర్ ఆకృతితో, అల్పిన్ లిబే జస్ట్ జెల్లీ హార్ట్ ప్రీమియం ఆఫరింగ్ ను సరసమైన ధరలలో పొందడానికి అన్వేషిస్తున్న వినియోగదారులను ఆకర్షించడానికి సిద్ధంగా ఉంది. "భారతదేశంలో జెల్లీ మార్కెట్ నిరంతరంగా వృద్ధి చెందుతోంది ఎందుకంటే వినియోగదారులు కొత్త అనుభవాలు కోరుకుంటున్నారు. అల్పిన్ లిబే జస్ట్ జెల్లీ హార్ట్ తో, మేము సృజనాత్మకత హద్దులను అధిగమించి ఆనందకరమైన ఆకారంతో పాటు విలక్షణమైన ఆకృతిని కూడా కలిసిన ఉత్పత్తిని అందిస్తున్నాం. కేవలం రూ.2 ధరకి, తమ మిఠాయి ఎంపికలలో నాణ్యత మరియు విలువ కోసం పరిశీలిస్తున్న వినియోగదారుల కోసం ఇది ఆనందకరమైన అనుభవం. రెండు-లేయర్స్, మృదువైన, నురగతో, నమిలే అనుభవాన్ని వినియోగదారులకు ఇచ్చే ఈ ప్రీమియం ఆఫరింగ్ ను పరిచయం చేయడానికి మేము ఉత్సాహంగా ఉన్నాము" అని గుంజన్ ఖేతన్, ఛీఫ్ మార్కెటింగ్ అధికారి, పర్ఫెట్టి వాన్ మిల్లే ఇండియా అన్నారు.

## బిగ్ బాల్‌ను విడుదల చేసిన డైసన్



తమ అత్యంత శక్తివంతమైన కార్డెడ్ వాక్యూమ్ క్లీనర్ డైసన్ బిగ్ బాల్™ వాక్యూమ్‌ను విడుదల చేశామని డైసన్ ప్రకటించింది. ఇది సులభమైన స్టీరింగ్ కోసం బాల్ సాంకేతికతను కలిగి ఉండడంతో, శ్రమ రహితంగా మూలల్లోకి, ఇరుకైన ప్రదేశాల్లోకి దూసుకుపోతూ, దొర్లుతూ తనంతర తానే ధూళిని సేకరిస్తుంది. ఇది అన్ని రకాల ఫ్లోర్లను శుభ్రం చేసేందుకు అనువైన ఇంజినీరింగ్‌తో, కార్బన్-ఫైబర్ క్లీనర్ హెడ్, ఒక మ్యాట్రెస్ టూల్ మరియు కాంబి/క్రీవిస్ టూల్‌తో లభిస్తుంది. ఇది ఒక పెద్ద 1.6లీ బిన్ మరియు పొడవైన 22 అడుగుల వైరుతో, ఇది మీ ఇంటిలో లోతైన శుభ్రతను అందించేందుకు, ప్రతి ఉపరితలాన్ని చేరుకునేందుకు అనుమతిస్తుంది. ఇది నో-టచ్ బిన్ స్పేస్‌ను కూడా అందిస్తుంది. సెల్ఫ్-రైటింగ్ సాంకేతికత కలిగి ఉండడంతో అది బోర్లా పడినప్పుడు దానంతట అదే పైకి లేచేందుకు అవకాశం కల్పిస్తుంది. డైసన్ బిగ్ బాల్™ 205 ఎడబ్ల్యూ శక్తివంతమైన సక్షన్‌ను అందించేందుకు సహకరిస్తున్న దానిలోని టూ-టైర్డ్ రేడియల్ రూట్ సైక్లోన్™ టెక్నాలజీకి ధన్యవాదాలు. ఈ అధునాతన వ్యవస్థ గరిష్టంగా గాలి ప్రవాహాన్ని ఉత్పత్తి చేస్తూ, అత్యుత్తమంగా దుమ్ము మరియు ధూళి కణాలను సంగ్రహిస్తుంది. ప్రతి ఉపరితలం అత్యంత శుభ్రంగా ఉండేలా చేస్తుంది. వదిలిపెట్టినప్పుడు కింద పడిపోయే సంప్రదాయ వాక్యూమ్ క్లీనర్‌ల తరహాలో కాకుండా, డైసన్ బిగ్ బాల్™ సెల్ఫ్-రైటింగ్ సాంకేతికతను వినియోగించుకుంటుంది. కింద పడినప్పుడు అది ఆటోమేటిక్‌గా పైకి లేచి, వినియోగదారులకు అంతరాయం లేకుండా శుభ్రం చేసుకునేందుకు అనుమతిస్తుంది.

## ఫెడ్ ఎక్స్ - ఇన్వెస్ట్ ఇండియా సహకారం

FedEx

హైదరాబాద్: ఫెడ్ ఎక్స్ అనుబంధ సంస్థ మరియు ప్రపంచంలోని అతిపెద్ద ఎక్స్‌ప్రెస్ రవాణా కంపెనీలలో ఒకటి అయిన ఫెడ్ ఎక్స్ కార్గో భారత ప్రభుత్వ మద్దతుగా ఇన్వెస్ట్ ఇండియాతో తన సహకారాన్ని ప్రకటించింది. కలిసి, వారు గ్లోబల్ మార్కెట్లు, కెపాసిటీ బిల్డింగ్ మరియు బ్రాండింగ్ అవకాశాలను అందించడం ద్వారా భారతీయ చిన్న వ్యాపారాల వృద్ధిని పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ చొరవ, భారతదేశం అంతటా ప్రతి జిల్లా నుండి ఒక విశిష్ట ఉత్పత్తిని ప్రోత్సహించాలనే లక్ష్యంతో గౌరవప్రదమైన భారత ప్రధాని యొక్క సంతులిత ప్రాంతీయ అభివృద్ధి దార్శనికతకు అనుగుణంగా ఉంది. స్థానిక కళాకారులు మరియు తయారీదారులకు సమగ్ర మద్దతును అందించడం ద్వారా, కార్యక్రమం జీవనోపాధిని మెరుగుపరుస్తుంది మరియు భారతీయ హస్తకళ యొక్క గొప్ప వైవిధ్యాన్ని ప్రదర్శిస్తుంది. ఈ చొరవ మేక్ ఇన్ ఇండియా విజన్‌కు భారతదేశ నిబద్ధతను నొక్కి చెబుతుంది, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుంది మరియు స్థానిక వ్యాపారాలు ప్రపంచ వేదికపై పోటీపడేలా చేస్తుంది.

# కార్బన్-నీటి వినియోగాన్ని తగ్గించే లక్ష్యంగా డియాజియో ఇండియా

DIAGEO
*India*

దేశంలోని ప్రముఖ ఆల్కహాల్ పానీయాల కంపెనీలలో అగ్రగామిగా ఉన్న డియాజియో ఇండియా (యునైటెడ్ స్పిరిట్స్ లిమిటెడ్), కర్బన ఉద్గారాలు, నీటి వినియోగాన్ని తగ్గించే ప్రయత్నాలలో భాగంగా తెలంగాణలోని వరి రైతులతో పునరుత్పత్తి వ్యవసాయ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని నేడు ప్రకటించింది. దీని కోసం కంపెనీ తన సప్లయ్ చెయిన్‌ను వినియోగించుకోనుంది. సుస్థిర వ్యవసాయ కేంద్రం భాగస్వామ్యంతో జారీ చేస్తున్న ఈ కార్యక్రమం తెలంగాణలోని 15 గ్రామాలకు చెందిన 220 మంది రైతులతో కలిసి, మొదటి ఏడాదిలో 500 హెక్టార్ల భూమిలో సాగు చేయనుంది. రానున్న ఏడాదుల్లో ఈ చొరవ మరింత విస్తృతం చేయాలని కంపెనీ భావిస్తోంది. భారతదేశంలో వ్యవసాయ గ్రీన్‌హౌస్ గ్యాస్ ఉద్గారాలలో 17% బియ్యం ఉత్పత్తి సమ యంలోనే వెలువడుతుందని పలు అధ్యయనాలు స్పష్టంగా చెబుతున్నాయి. కంపెనీ సప్లయ్ చెయిన్‌లో బియ్యం నూక కీలకమైన ముడిసరుకుగా ఉండటంతో, స్థిరమైన వరి వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడాన్ని డియాజియో ఇండియా తన పరిధిలో 3 ఉద్గా రాలను తగ్గించడంలో మరింత సహాయపడుతుంది. వరి పునరుత్పత్తి వ్యవసాయ కార్యక్రమం చిన్న కమతాలు ఉన్న సన్నకారు రైతులకు స్థిరమైన వరి ఉత్పత్తి, మట్టి ఆరోగ్య నిర్వహణ, సమర్థవంతమైన నీటి నిర్వహణపై శిక్షణను అందించడం ద్వారా వారికి మద్దతు ఇస్తుంది. స్థానిక సమాజాలలో ఆర్థిక మరియు పర్యావరణ స్థితి స్థాపకతను పెంపొందించడంలో సహాయపడుతుంది. స్కోప్ 3 ఉద్గారాలను తగ్గించేందుకు, కంపెనీ బియ్యం నూకను మూలాధారం చేసే కీలక ప్రాంతాలను గుర్తించి, మ్యాప్ చేసింది. అదనంగా, ఇది ఉద్గార కారకాలను గణించేందుకు లైఫ్ సైకిల్ మదింపులను నిర్వహించింది. ప్రత్యామ్నాయాలలో చెమ్మగిల్లడం ఎండబెట్టడం, నేరుగా వరి విత్తనాలు, వరిసాగును తీవ్రం చేసే పునరుత్పత్తి వ్యవసాయ పద్ధతుల వంటి వ్యవస్థను జారీ చేయడం ప్రారంభించింది గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను 39% మరియు నీటిపారుదల నీటి వినియోగాన్ని 34% తగ్గించవచ్చు. అదనంగా, ఇటు వంటి పద్ధతులను అవలంబించడం స్కోప్ 3 ఉద్గా రాలను తగ్గించడమే కాకుండా నేల ఆరోగ్యాన్ని మెరు గు పరచడానికి, జీవవైవిధ్యాన్ని మెరుగు పరచడానికి మరియు సింథటిక్ ఎరువుల వాడకాన్ని తగ్గించేందుకు సహాయపడుతుంది.

# ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ 'ఫ్లాష్ సేల్' బుకింగ్‌లు




ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ బహుళ మార్గాల్లోని ప్రధాన బుకింగ్ ఛానెల్‌లలో రూ. 1599 నుండి ప్రారంభమయ్యే "ఫ్లాష్ సేల్" ఆఫర్‌ను ప్రకటించింది. 19 నవంబర్ 2024 మరియు 30 ఏప్రిల్ 2025 మధ్య కాలంలో ప్రయాణానికి 13 నవంబర్ 2024 వరకు దేశీయ విమానాలలో బుకింగ్‌ల కోసం ఫ్లాష్ సేల్ తెరవబడి ఉంది. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ తన అవార్డ్-విన్నింగ్ వెబ్‌సైట్ ఎయిర్‌ఇండియాఎక్స్‌ప్రెస్.కాం లో లాగిన్ అయిన సభ్యుల కోసం రూ. 1444 నుండి ప్రారంభమయ్యే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ లైట్ ఛార్జీలతో పాటు 'జీరో కన్వీనియన్స్ ఫీజు' కూడా అందిస్తున్నట్లు ప్రకటించింది. ఎక్స్‌ప్రెస్ లైట్ ఛార్జీలలో అదనంగా 3 కిలోల క్యాబిన్ బ్యాగేజీని ఉచితంగా ముందస్తు బుక్ చేసుకునే అవకాశం కూడా ఉంది మరియు డొమెస్టిక్ విమానాల్లో 15 కిలోలకు రూ. 1000 మరియు అంతర్జాతీయ విమానాల్లో 20 కిలోలకు రూ. 1300 లలో రాయితీ ధరలలో చెక్-ఇన్ బ్యాగేజీ అందుబాటులో ఉంటుంది. ఎయిర్‌ఇండియాఎక్స్‌ప్రెస్.కాంలో లాయల్టీ సభ్యుల కోసం ఫ్యాబ్ డీల్‌ల ప్రతిపాదనలో భాగంగా, ఎయిర్‌లైన్ ఎక్స్‌ప్రెస్ బిజ్ ఛార్జీలపై 25% తగ్గింపును అందిస్తుంది. ఎక్స్‌ప్రెస్ బిజ్ అనేది ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌కి సమానమైన వ్యాపార తరగతి, పరిశ్రమలో అత్యుత్తమంగా 58 అంగుళాల వరకు సీట్ పిచ్‌ను కలిగి ఉంది. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ తన వేగవంతమైన విస్తరణలో భాగంగా ఇటీవల ప్రవేశపెట్టిన 30 సరికొత్త బోయింగ్ 737-8 విమానాలలో బిజ్ సీట్లు అందుబాటులో ఉన్నాయి, ప్రతి వారం కొత్త విమానం దాని ఫ్లీట్‌లో చేరుతుంది. లాయల్టీ సభ్యులు 'గౌర్మైర్' హాట్ మీల్స్, సీట్లు మరియు ఎక్స్‌ప్రెస్ అహెడ్ ప్రాధాన్యతా సేవలపై 25% తగ్గింపును కూడా పొందుతారు. అదనంగా, విద్యార్థులు, సీనియర్ సిటిజన్లు, వైద్యులు మరియు నర్సులు మరియు సాయుధ దళాల సభ్యులు మరియు వారిపై ఆధారపడినవారు ఎయిర్‌లైన్ వెబ్‌సైట్‌లో ప్రత్యేక తగ్గింపు ధరలను బుక్ చేసుకోవచ్చు.

# హైదరాబాద్‌లో గ్లోబల్‌లాజిక్ డెలివరీ సెంటర్



హైదరాబాద్ : హిటాచీ గ్రూప్ కంపెనీ మరియు డి జిటల్ ఇంజనీరింగ్‌లో అగ్రగామిగా ఉన్న గ్లోబల్‌లాజిక్హై దరాబాద్‌లో తమ నూతన డెలివరీ సెంటర్‌ను ప్రారం భించినట్లు వెల్లడించింది. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో కంపెనీ వృద్ధి & విస్తరణ వ్యూహంలో భాగంగా, ఈ కేంద్రం గత 9 నెలల్లో 4వ కేంద్ర ప్రారంభాన్ని సూచిస్తుంది. కంటెంట్ ఇంజనీరింగ్ వ్యాపారంపై నిరంతరదృష్టినికొనసాగిస్తూనే, టెక్నాలజీ, హెల్త్‌కేర్, ఆటోమోటివ్, బ్యాంకింగ్, ప్రొఫెషనల్ సర్వీసెస్ మరియు మరిన్నింటితో సహా పలు రంగాల వ్యాప్తంగా అధునాతన డిజిటల్ ఇంజనీరింగ్ పరిష్కారాలను అందించడానికి మరియు కంపెనీ యొక్క ప్రధాన ఇంజనీరింగ్ సామర్థ్యాలను మెరుగుపరచడానికి ఈ విస్తరణ చేయబడింది. తెలంగాణ రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్, పరిశ్రమలు & వాణిజ్యం మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు ప్రారంభించారు. హైదరాబాద్‌లో ఆవిష్కరణను ప్రోత్సహించడానికి మరియు దాని కార్యకలాపాలను విస్తరించడానికి గ్లోబల్‌లాజిక్ చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడంలో ప్రభుత్వ నిబద్ధతను ఆయన వెల్లడించారు, అదే సమయంలో వృద్ధి మరియు ఆవిష్కరణలను నడపడంలో ప్రభుత్వం మరియు సాంకేతిక రంగాల మధ్య సహకారం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. తెలంగాణ ప్రభుత్వ సమాచార సాంకేతిక పరిజ్ఞానం, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్, పరిశ్రమ & వాణిజ్యం మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, "గ్లోబల్‌లాజిక్ యొక్క కొత్త డెలివరీ సెంటర్ ప్రారంభోత్సవం, డిజిటల్ ఇన్నోవేషన్ మరియు ట్రాన్స్‌ఫర్మేషన్‌లో ప్రపంచ అగ్రగామిగా నిలువాలనే తెలంగాణ యొక్క ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది" అని అన్నారు. " దాదాపు 220కి పైగా జిసిసిలు, ప్రపంచ స్థాయి డిజిటల్ మౌలిక సదుపాయాలు మరియు 1.5 లక్షల మంది ఇంజనీర్లతో సహా ఏటా 2.5 లక్షల మంది గ్రాడ్యుయేట్‌లను జోడించే ప్రతిభావంతులతో తెలంగాణ ప్రపంచ వ్యాప్తంగా ముందుకు ఆలోచించే సంస్థలకు భవిష్యత్తును రూపొ ందిస్తోంది. ఈ కొత్త సదుపాయం ఉద్యోగ కల్పనను ప్రోత్సహిస్తుంది మరియు అత్యాధునిక ప్రతిభను పెంపొందిస్తుంది, అధిక ప్రభావ రంగాలలో మన రాష్ట్ర నాయకత్వాన్ని బలపరుస్తుంది. ఇది ప్రపంచ వృద్ధి మరియు ఆవిష్కరణలలో అగ్రగామిగా ఉన్న తెలంగాణ స్థానాన్ని పటిష్టం చేస్తుంది, మన రాష్ట్రం తదుపరి తరం డిజిటల్ పురోగతికి నాయకత్వం వహించే భవిష్యత్తుకు మార్గం సుగమం చేస్తుంది.." అని అన్నారు.

## 15 నుంచి హైదరాబాద్‌లో క్యాండిల్‌లైట్ కచేరీ సిరీస్



లైవ్ యువర్ సిటీ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన క్యాండిల్‌లైట్ కచేరీలు ఇప్పుడు హైదరాబాద్ కు వచ్చాయి. నవంబర్ 15, 2024న బంజారాహిల్స్‌లోని రాడిసన్ బ్లూ ప్లాజా హోటల్‌లో ప్రీమియర్ షో ప్రారంభం కానుంది.

ప్రపంచ వ్యాప్తంగా 150కి పైగా నగరాల్లో జరిగిన ప్రదర్శనలకు సరికొత్త జోడింపుగా, ఈ సిరీస్ అద్భుతమైన "ట్రిబ్యూట్ టు కోల్డ్‌ప్లే"తో ప్రారంభించబడుతుంది. స్థానిక సంగీత విద్వాంసులు బ్యాండ్ యొక్క ఐకానిక్ గీతాలను మంత్రముగ్ధులను చేసే సింఫోనిక్ ఆరెంజ్మెంట్స్ గా మార్చడాన్ని కూడా చూడవచ్చు.

ఈ కచేరీలను వేరు చేసేది కేవలం సంగీతం మాత్రమే కాదు ఇది పూర్తి ఇంద్రియ ప్రయాణం. వేగవంతమైన వినోద ప్రపంచంలో, క్యాండిల్‌లైట్ కచేరీలు హైదరాబాద్ ప్రేక్షకులు అద్వితీయమైన అనుభవాలను పొందటానికి, సంగీతాన్ని అత్యంత ఉన్నతమైన రూపంలో ఆస్వాదించటానికి ఆహ్వానిస్తున్నాయి.

బంజారాహిల్స్‌లోని రాడిసన్ బ్లూ ప్లాజా హోటల్‌లో విభిన్న కార్యక్రమాలతో ప్రారంభమయ్యే ఈ సీజన్ డిసెంబర్‌లో కూడా కొనసాగుతుంది. హయత్ హైదరాబాద్ గచ్చిబౌలిలో డిసెంబర్‌లో జరిగే రెండవ కార్యక్రమం శాస్త్రీయ ఏర్పాట్లలో "క్వీన్ వర్సెస్ "ని ఉరూతలూగించనుంది. ఈ సిరీస్ లో "ఉత్తమ చలనచిత్ర సౌండ్‌ట్రాక్‌లు" మరియు "ట్రిబ్యూట్ టు కోల్డ్‌ప్లే" వంటి ఆకర్షణీయమైన సంగీత అనుభవాల ఎంపిక కూడా ఉంటుంది. ఇక్కడ సారంగి మరియు తబలా వంటివి కాలాతీత శాస్త్రీయ వాయిద్యాలతో సజావుగా మిళితం చేయబడి, రెండు ప్రపంచాల నుండి ఉత్తమమైన వాటిని అందిస్తాయి.

## నేషనల్ స్టాక్‌లో తన జాబితాను ప్రకటించిన మాస్టర్ ట్రస్ట్ లిమిటెడ్




హైదరాబాద్ : ప్రముఖ బ్రోకింగ్ మరియు పెట్టుబడి వేదిక మాస్టర్ ట్రస్ట్ లిమిటెడ్నే నే షనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో ఈక్విటీ షేర్ల లిస్టింగ్‌ను ప్రకటించింది. దేశం యొక్క ప్రధాన స్టాక్ ఎక్స్ఛేంజ్. కంపెనీ షేర్ల ట్రేడింగ్ నవంబర్‌లో ప్రారంభమైంది మాస్టర్ ట్రస్ట్ లిమిటెడ్ షేర్లు "మాస్టర్‌టిఆర్ " చిహ్నం క్రింద ట్రేడింగ్ కోసం 112,266,000 షేర్లు అంగీకరించబడ్డాయి నే షనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా ప్లాట్‌ఫారమ్‌లో లావాదేవీలు, ఈక్విటీ షేర్లు రీ ముఖ విలువను కలిగి ఉన్నాయి. 1 ఒక్కొక్కటి మరియు లో వర్తకం చేయబడ్డాయి సాధారణ మార్కెట్ విభాగం, పెట్టుబడిదారులందరికీ క్రమబద్ధమైన మరియు సురక్షితమైన లావాదేవీలను నిర్ధారిస్తుంది. గ్రూప్ హోల్‌టైమ్ డైరెక్టర్, ట్రస్ట్ గ్రూప్ ప్రమోటర్, సిఎ జషన్ అరోరా మాట్లాడుతూ "మాస్టర్ ట్రస్ట్ లిమిటెడ్‌గా ఈ ముఖ్యమైన సందర్భంలో చాలా గర్వంగా మరియు ఆనందంగా ఉందన్నారు.

## మైక్రోన్ టెక్నాలజీ ప్రెసిడెంట్ మెహ్రోత్రాకు బిట్స్ పిలానీ డాక్టరేట్




పిలానీ : బిట్స్ పిలానీ, దాని ఆవిష్కరణ మరియు శ్రేష్ఠతకు గుర్తింపు పొందిన ఒక ప్రధాన సంస్థ, నవంబర్ 10వ తేదీన పిలానిలో వార్షిక స్నాతకోత్సవ వేడుకను నిర్వహించింది. కాన్వొకేషన్‌లో, మైక్రోన్ టెక్నాలజీ ప్రెసిడెంట్ మరియు సిఈఓ సంజయ్ మెహ్రోత్రా టెక్నాలజీ ప్రపంచంలో తన అద్భుతమైన 40 ఏళ్ల ప్రయాణాన్ని జరుపుకోవడానికి గౌరవ పీహెచ్‌డీని ప్రదానం చేశారు. సెమీకండక్టర్ టెక్నాలజీ అభివృద్ధిలో మిస్టర్ మెహ్రోత్రా యొక్క ముఖ్యమైన సహకారం ఈ గుర్తింపులో ప్రతిబింబిస్తుంది, అర్థవంతమైన మార్పు చేసే నాయకులను గుర్తించడంలో ఇన్స్టిట్యూట్ యొక్క అంకితభావాన్ని ప్రదర్శిస్తుంది. మెహ్రోత్రా తన ప్రసంగంలో, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా నడిచే అద్భుతమైన అవకాశాలను ఉపయోగించుకోవాలని బిట్స్ పిలానీ యొక్క గ్రాడ్యుయేటింగ్ తరగతికి పిలుపునిచ్చారు. అతను విద్యార్థులు వారి అంకితభావం మరియు స్థితిస్థాపకతపై ప్రశంసలు కురిపించారు, వారి కలలను కొనసాగించడానికి ధైర్యంగా ఉండాలని వారికి సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో బిట్స్ పిలానీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రాంగోపాల్ రావు మాట్లాడుతూ, "సాంకేతికత మరియు సమాజంపై తీవ్ర ప్రభావం చూపిన శ్రీ సంజయ్ మెహ్రోత్రాకి బిట్స్ పిలానీ గౌరవ పీహెచ్‌డీని ప్రదానం చేయడం గొప్ప విశేషం. అతని ప్రయాణం మా విద్యార్థులకు స్ఫూర్తిదాయకం, మేము మా కమ్యూనిటీలో ఇన్నోవేషన్, స్థితిస్థాపకత మరియు నిబద్ధత యొక్క స్ఫూర్తిని ఉదాహరణగా చూపుతాము.

**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**

**Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001.**
**CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427**

**దిగువ శాఖలనుండి** 31.12.2023 & MSGL, SPL.16, One plus, Guide Prepaid, Super value, ADGL and all other 6 months tenure Gold loans up to 31.03.2024 and MSGB, SME Suvarna & EMI due up to 30.09.2024 **వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు** 20.11.2024 **న ఉ.**10.00 **గంటల నుండి వేలం వెయ్యబడతాయి.**

**ALLUR:** 417800167, 417800185, 417800190, 417800212, 417800237, 417800238, 417800251. **ATMAKUR:** 192500395, 192500594, 192500689, 192500775, 192500777, 192500786, 192500792, 192500803, 192500813, 192500815, 192500816, 192500831, 192500834, 192500879, 192500895, 192500897, 192500901. **BUCHIREDDYPALEM:** 170200142, 170200216, 170200295, 170200296, 170200297, 170200314, 170200321, 170200324, 170200334, 170200343. **GUDUR:** 075800160, 075800177, 075800180, 075800263, 075800296, 075800329, 075800339, 075800364, 075800375, 075800389, 075800397, 075800399, 075800401, 075800405, 075800423, 075800435, 075800440. **KAVALI-GNT ROAD:** 292400371, 292400382, 292400430, 292400441, 292400452, 292400476, 292400477, 292400480, 292400481, 292400482, 292400484, 292400503, 292400505. **KOTA-NELLORE:** 332300487, 332300611, 332300615, 332300616, 332300617, 332300620, 332300622, 332300628, 332300629, 332300637, 332300645, 332300646, 332300659, 332300662, 332300668, 332300673, 332300680, 332300686, 332300689, 332300693, 332300694, 332300696, 332300698, 332300703, 332300709, 332300720, 332300721, 332300723, 332300734, 332300736, 332300737. **KOVUR-NELLORE:** 414100150, 414100169, 414100199, 414100219, 414100233, 414100251, 414100281, 414100282, 414100318, 414100323, 414100325, 414100331, 414100335. **MUTHUKUR - NELLORE:** 331600141, 331600161, 331600309, 331600325. **NAIDUPETA:** 177200263, 177200383, 177200387, 177200388, 177200395, 177200397, 177200407, 177200416, 177200419, 177200420, 177200424, 177200425, 177200438, 177200441, 177200444, 177200446, 177200447. **NELLORE-GNT ROAD:** 166400140, 166400143, 166400382, 166400385, 166400409, 166400444, 166400452, 166400454, F13417. **NELLORE-NETAJI NAGAR:** 372900215, 372900371, 372900506, 372900523, 372900530, 372900549, 372900564, 372900565, 372900566, 372900571, 372900574, 372900578, 372900579, 372900583, 372900590, 372900606, 372900607, F11020, F8388. **NELLORE-PODALAKUR:** 373100160, 373100229, 373100238, 373100439, 373100487, 373100496, 373100504, 373100511, 373100514, 373100524, 373100527, 373100539, 373100541, 373100557, 373100558, 373100560, 373100566, 373100567, 373100578, 373100580. **NELLORE-STONEHOUSEPET:** 373000364, 373000513, 373000528, 373000532, 373000533, 373000535, 373000541, 373000547, 373000550, 373000561, 373000590, 373000603, 373000610, 373000620, 373000627. **NELLORE:** 043700110, 043700146, 043700160, 043700176, 043700182, 043700188, 043700190, 043700195, 043700205, 043700208, 043700211, 043700213, 043700220, 043700231, 043700233, 043700238, 043700280, 043700282, 043700295, 043700301, 043700324, 043700353, 043700397, 043700400, 043700412, 043700440, 043700460, 043700468, 043700469, 043700474, 043700476, 043700480, 043700484, 043700490, 043700493, 043700495, 043700496, 043700501, 043700502, 043700506, 043700508, 043700512, 043700513, 043700516, 043700524, 043700526, 043700530, 043700537, 043700542, 043700543, 043700546, 043700548, 043700555, 043700572, 043700574, F41874, F41910, F41981, F42007. **SULLURUPET-NELLORE:** 383200262, 383200376, 383200382, 383200410, 383200435, 383200439, 383200442, 383200445, 383200454, 383200456, 383200464, 383200466, 383200469, 383200483, 383200494, 383200512, 383200516, 383200519, 383200524, 383200525, 383200527, 383200529, 383200531, 383200534. **UDAYAGIRI-NELLORE:** 374800260, 374800362, 374800404, 374800451, 374800456, 374800512, 374800551, 374800554, 374800557, 374800570, 374800579, 374800589, 374800598, 374800603, 374800606, 374800607, 374800610, 374800614, 374800618, 374800640, 374800645. **VENKATAGIRI-NELLORE:** 310800174, 310800220, 310800296, 310800313, 310800323, 310800324, 310800325, 310800344, 310800352, 310800360, 310800367, 310800368, 310800369, 310800370.

**వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే,** 30.11.2024 **ఉ.** 10.00 **గం.లకు** Muthoot FinCorp Ltd., First Floor, CCS Complex, 15-184, RR Street, Above Life Style Furniture, Nellore, Andhra Pradesh - 524002. **లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని** RTGS **ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి.**

**ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్**

**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**

**Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001.**
**CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427**

దిగువ శాఖలనుండి 31.12.2023 & MSGL, SPL.16, One plus, Guide Prepaid, Super value, ADGL and all other 6 months tenure Gold loans up to 31.03.2024 and MSGB, SME Suvarna & EMI due up to 30.09.2024 వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 21.11.2024 న ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**ARAGONDA-CHITOOR:** 373200084, 373200103, 373200121, 373200122, 373200217, 373200235. **BAIREDDIPALLE-CHITTOOR:** 370200281, 370200293, 370200416, 370200435, 370200456, 370200466, 370200472, 370200474, 370200479, 370200487, 370200490, 370200503, 370200510, 370200522, 370200525, 370200526, 370200533, 370200540, 370200546, F15329, F15824, F15915, F15993, F16212, F16257, F16258. **BANGARUPALEM:** 330000158, 330000169, 330000235, 330000251, 330000394, 330000397, 330000404, 330000406, 330000408, 330000409, 330000411, 330000431, 330000434, 330000454, 330000458, 330000475, 330000497. **CHITTOOR-GANDHI ROAD:** 379100251, 379100505, 379100510, 379100512, 379100515, 379100531, 379100533, 379100540, 379100553, 379100563, 379100585, 379100590, 379100592, 379100598, 379100606, F12225, F12230, F12539, F13097. **CHITTOOR-KONGAREDDYPALLY:** 289800167, 289800168, 289800273, 289800277, 289800281, 289800282, 289800307, 289800308, 289800309, 289800310, F8528. **CHITTOOR-PAGADAMANU ST.:** 156600236, 156600319, 156600400, 156600407, 156600410, 156600414, 156600418, 156600430, 156600434, 156600442, 156600459, 156600469, 156600478, 156600479, 156600481, 156600484, 156600491, F10824. **CHITTOOR:** 049900265, 049900436, 049900568, 049900570, 049900572, 049900573, 049900575, 049900577, 049900582, 049900583, 049900586, 049900587, 049900598, 049900616, 049900619, 049900631, 049900639, 049900643, 049900646, 049900656, 049900663, 049900685. **KALIKIRI-CHITOOR:** 370600454, 370600508, 370600525, 370600548, 370600554, 370600571, 370600575, F15653, F15671, F17094, F17095. **KALLUR-CHITOOR:** 374200185, 374200191, 374200217, 374200227, 374200303, 374200306, 374200391, 374200393, 374200407, 374200408, 374200409, 374200410, 374200427, 374200431, 374200432, 374200441, 374200444, 374200445, 374200450, 374200451, 374200470. **KUPPAM:** 119000386, 119000455, 119000460, 119000487, 119000727, 119000883, 119000884, 119000900, 119000912, 119000913, 119000928, 119000930, 119000942, 119000947, 119000967, 119000969, 119000970, 119000978, 119000987, 119001023. **MADANAPALLE-CTM ROAD:** 369600352, 369600418, 369600559, 369600560, 369600584, 369600591, 369600602, 369600607, 369600609, 369600617, 369600625, 369600627, 369600631, 369600632, 369600645, 369600646, 369600647, 369600656, 369600657, 369600661, 369600673. **MADANAPALLE-NTR CIRCLE:** 202700491, 202700665, 202700757, 202700783, 202700800, 202700825, 202700833, 202700857, 202700868, 202700885, 202700887, 202700893, 202700895, 202700916, 202700918, 202700929, F26581. **MADANAPALLE-PUNGANUR ROAD:** 372800357, 372800377, 372800398, 372800452, 372800463, 372800595, 372800758, 372800850, 372800855, 372800856, 372800860, 372800861, 372800869, 372800893, 372800909, 372800921, 372800928, 372800934, 372800937, 372800946, 372800949, 372800950, 372800951, 372800952, 372800954, 372800993, 372800997, 372800998, 372801006, 372801008, 372801015. **MADANAPALLE:** 048100782, 048100812, 048100874, 048100922, 048101016, 048101073, 048101100, 048101122, 048101166, 048101177, 048101245, 048101270, 048101361, 048101370, 048101372, 048101387, 048101395, 048101399, 048101410, 048101425, 048101450, 048101461, 048101464, 048101466, 048101488, 048101491, 048101495, 048101508, 048101520, 048101522, 048101544, 048101578, 048101607, 048101641, 048101642, 048101663. **NAGARI-PRAKASHAM ROAD:** 369500107, 369500187, 369500234, 369500252, 369500261, 369500286, 369500299, 369500301, 369500305. **PAKALA-MAIN ROAD:** 282900284, 282900302. **PALAMANER:** 097300192, 097300378, 097300586, 097300605, 097300608, 097300611, 097300612, 097300613, 097300614, 097300616, 097300617, 097300642, 097300652, 097300654, 097300658, 097300670, 097300686, 097300706, 097300711, 097300714, 097300717. **PENUMURU:** 424300076, 424300077, 424300086, 424300103, 424300117, 424300120, 424300123, 424300168, 424300176, 424300179, 424300185, 424300186, 424300191, 424300195. **PILER-CHITTOOR:** 370300193, 370300279, 370300302, 370300333, 370300351, 370300486, 370300492, 370300495, 370300523, 370300524, 370300530, 370300534, 370300535, 370300536, 370300538. **PUNGANOOR:** 339700316, 339700320, 339700373, 339700380, 339700499, 339700522, 339700531, 339700546, 339700552, 339700555, 339700557, 339700576, 339700587, 339700588, 339700593, 339700611. **PUTTUR-AP:** 153900083, 153900124, 153900125, 153900144, 153900150, 153900208, 153900210, 153900213, 153900214, 153900223, 153900235, 153900238, 153900252. **RENIGUNTA:** 344000151, 344000212, 344000238, 344000388, 344000394, 344000400, 344000401, 344000402, 344000403. **SRIKALAHASTI:** 048300095, 048300128, 048300272, 048300274, 048300275, 048300276, 048300293, 048300311, 048300316, F14379. **THIRUCHANOOR-CHITTOOR:** 355000277, 355000404, 355000419, 355000501, 355000508, 355000516, 355000520, 355000525, 355000527, 355000533, 355000544, 355000561, 355000566, 355000569, 355000572, 355000596, 355000608, F13196, F14275. **TIRUPATHI 1:** 036500192, 036500224, 036500238, 036500239. **TIRUPATHI I 2:** 056200097, 056200099, 056200122, 056200138, 056200256, 056200265, 056200269, 056200270, 056200290. **TIRUPATHI-MUTHYALAREDDYPALLY:** 292500345, 292500356, 292500358, 292500360, 292500389. **TIRUPATI-KARAKAMBADI MAIN ROAD:** 370400164, 370400191, 370400258, 370400288, 370400324, 370400354, 370400392, 370400395, 370400397, 370400428, 370400434, 370400435, 370400443, 370400456, 370400485, 370400493, F10222. **VALMIKIPURAM-CHITOOR:** 373300499, 373300621, 373300669, 373300737, 373300774, 373300802, 373300815, 373300874, 373300901, 373300935, 373300936, 373300951, 373300954, 373300967, 373300973, 373300975, 373300977, 373300993, 373301003, 373301005. **VARADAIAHPALEM - CHITOOR:** 367300335, 367300340, 367300439, 367300509, 367300565, 367300662, 367300797, 367300798, 367300806, 367300810, 367300814, 367300815, 367300818, 367300821, 367300827, 367300839, 367300840, 367300841, 367300847, 367300848, 367300849, 367300851, 367300858, 367300873, 367300877, 367300878, 367300879, 367300880, 367300881, 367300884, 367300885, 367300892, 367300920, 367300922, 367300931, 367300932, 367300939, 367300941, 367300945, 367300957, 367300958, 367300964, 367300965, 367300967, 367300968. **VENKATAGIRI KOTA:** 119100247, 119100336, 119100345, 119100497, 119100507, 119100510, 119100516, 119100517, 119100518, 119100532, 119100540, 119100545, 119100559, 119100562, 119100571, 119100578, 119100583, 119100594, 119100598, 119100611, F20193.

**వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే,** 02.12.2024 **ఉ.**10.00 **గం.లకు** Muthoot FinCorp Ltd., First Floor, Krishnaveni Towers, 20-2-678, Tirumala Bypass road, Korlagunta Jn, Opposite Arogya Pharmacy, Tirupathi, Andhra Pradesh - 517501. **లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని** RTGS **ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి.**

**ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్**

# యూఎస్ కాలేజీల నుంచి రాడికల్ లెఫ్ట్ ఉన్మాదుల్ని తొలగిస్తా



వాషింగ్టన్ : డొనాల్డ్ ట్రంప్ గెలుపుతో ఆ దేశంలో పాటు ప్రపంచవ్యాప్తంగా పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ముఖ్యంగా రాడికల్ లెఫ్ట్ లిబరల్స్‌పై ట్రంప్ ఉక్కుపాదం మోపేందుకు సిద్ధమయ్యారు. మంగళవారం ట్రంప్ మాట్లాడుతూ.. అమెరికాలోని విద్యా సంస్థల్లో రాడికల్ లెఫ్ట్‌ని తరిమికొట్టే సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ లక్ష్యాలను సాధించేందుకు అక్రిడేషన్ వ్యవస్థను ఉపయోగిస్తానని అన్నారు. వచ్చే ఏడాది జనవరి 20న అధ్యక్ష పదవి చేపట్టగానే కాలజీల్లో "మార్క్సిస్టులు, ఉన్మాదులను తొలగించేందుకు రాడికల్ లెఫ్ట్ అక్రిడిటర్లను ట్రంప్ తొలగిస్తారని ఆయన అన్నారు. ట్రంప్‌కి సంబంధించిన వీడియోని స్పేస్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ పంచుకున్నారు. రిపబ్లికన్ తన పరిపాలన కొత్త అక్రిడిటర్లను నియమిస్తుందని చెప్పారు. కష్టపడి పనిచేసి అమెరికన్ల నుంచి వందల బిలియన్ డాలర్లతో నడిచే విద్యా సంస్థలు "అమెరికన్ వ్యతిరేక పిచ్చితనం" నుంచి బయటపడటానికి కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ట్రంప్ స్పష్టం చేశారు. జాతి వివక్షకు పాల్పడుతున్న పాఠశాలలపై ఫెడరల్ పౌర హక్కుల కేసులను కొనసాగించాలని న్యాయ శాఖను తాను నిర్దేశిస్తానని ట్రంప్ అన్నారు. "సమానత్వం" ముసుగులో చట్టవిరుద్ధమైన వివక్షకు పాల్పడే స్కూల్స్‌పై జరిమానా విధించేందుకు, జరిమానా విధించే చట్టాలను తీసుకువస్తానని చెప్పారు. "లింగమార్పిడి పిచ్చితనం" బోధించే ఏ పాఠశాలకైనా నిధులను తగ్గించాలని, "దేశభక్తి విలువలను" స్వీకరించి అమెరికన్ జీవన విధానాన్ని సమర్థించే ఉపాధ్యాయులకు క్రెడెన్షియల్‌ని అందించాలని ప్రతిపాదించారు. హార్వర్డ్, న్యూయార్క్ యూనివర్సిటీ, యేల్, ఎమర్సన్ కాలేజ్ మరియు మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో సహా పాలస్తీనా అనుకూల, ఇజ్రాయిల్ వ్యతిరేక ఉద్యమాలు ఎగిసి పడిన సందర్భంగా ట్రంప్ నుంచి ఈ వ్యాఖ్యలు వచ్చాయి.

## అభివృద్ధిని అడ్డుకోవటంలో
# ప్రతిపక్షాలు పీహెచ్‌డీ



- ప్రతిపక్షాలు పీహెచ్‌డీ చేశాయి
- మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని మోడీ.
- గత రెండున్నరేళ్లలో డబుల్ స్పీడ్‌తో అభివృద్ధి
- ఇక్కడ 12 వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి
- నూతన విమానాశ్రయాలు కూడా అందుబాటులోకి
- ఆదివాసీ కమ్యూనిటీని విచ్ఛిన్నం చేయాలని కాంగ్రెస్ చూస్తోంది

ముంబయి: ప్రతిపక్షాలపై ప్రధాని నరేంద్రమోదీ మరోసారి విరుచుకుపడ్డారు. అభివృద్ధిని అడ్డుకోవడంలో వారు పీహెచ్‌డీ చేశారంటూ దుయ్యబట్టారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. చంద్రాపూర్‌లో నిర్వహించిన సభలో పాల్గొన్న ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. భాజపా, శివసేన, ఎన్‌సీపీ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో మహారాష్ట్ర గత రెండున్నరేళ్లలో డబుల్ స్పీడ్‌తో అభివృద్ధి చెందిందన్నారు. అయితే.. అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. "రెండున్నర ఏళ్లలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందడాన్ని ప్రజలంతా చూశారు. అత్యధిక విదేశీ పెట్టుబడులున్న రాష్ట్రం మహారాష్ట్ర. ఈ గడ్డపై 12 వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. 100 రైల్వేస్టేషన్లను ఆధునికీకరించాం. నూతన విమానాశ్రయాలు కూడా అందుబాటులోకి వచ్చాయి" అని పేర్కొన్నారు. "ఈ అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయి. ఈ విషయంలో కాంగ్రెస్ డబుల్ పీహెడీ చేసింది. ఆదివాసీ కమ్యూనిటీని విచ్ఛిన్నం చేయాలని ఆ పార్టీ కోరుకుంటోంది. మీ ఐక్యతను నాశనం చేయాలని యత్నిస్తోంది. కాంగ్రెస్ యువరాజు (రాహుల్ గాంధీని ఉద్దేశిస్తూ) విదేశాల్లోనూ ఇదే విషయం చెబుతున్నారు. హస్తం పార్టీ కుట్రను భగ్నం చేసేందుకు మనమంతా ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉంది" అని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. కాగా.. రాష్ట్రంలో మరోసారి అధికారం సాధించేందుకు మహాయుతి కూటమి తీవ్రంగా యత్నిస్తుండగా..గెలిచేందుకు మహా వికాస్ అఘాడీ విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. 288 మంది శాసనసభ స్థానాలు కలిగిన మహారాష్ట్రలో నవంబరు 20న ఒకేవిడతలో పోలింగ్ జరగనుంది. నవంబరు 23న ఫలితాలను ప్రకటించనున్నారు

# నేడే జార్ఖండ్‌లో తొలి విడత పోలింగ్ : ఏర్పాట్లు పూర్తి

పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటున్న సిబ్బంది



జార్ఖండ్ః జార్ఖండ్‌లో బుధవారం తొలి విడత పోలింగ్ జరగనుంది. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎన్నికల సిబ్బంది.. ఈవీఎంలు తీసుకుని పోలింగ్ కేంద్రాలకు తరలి వెళున్నారు. మరోవైపు ఎన్నికల అధికారులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ భద్రత ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో 81 నియోజకవర్గాలు ఉండగా నవంబర్ 13న 15 జిల్లాల్లోని 43 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ప్రధానంగా ఇండియా కూటమి-ఎన్డీఏ కూటమిల మధ్య పోటీ నెలకొంది. పోటీలో 334 మంది స్వతంత్ర అభ్యర్థులు కూడా ఉన్నారు. రాష్ట్రంలోని అన్ని స్థానాల్లో 1211 మంది అభ్యర్థులు పోటీ చేయగా.. మొదటి దశలో 43 స్థానాల్లో 683 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. వీరిలో 609 మంది పురుషులు, 73 మంది మహిళలు, ఒక థర్డ్ జెండర్ అభ్యర్థి ఉన్నారు. జార్ఖండ్‌లో రెండు విడతల్లో పోలింగ్ జరుగుతోంది. తొలి విడత నవంబర్ 13న జరుగుతుండగా.. రెండో విడత నవంబర్ 20న జరగనుంది. ఎన్నికల ఫలితాలు మాత్రం నవంబర్ 23న విడుదల కానున్నాయి.

# జిల్ బైడెన్‌తో సమావేశానికి మెలానియా ట్రంప్ దూరం

- అధికార మార్పిడి సమావేశంలో పాల్గొనేందుకు నిరాకరణ



వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అధికార మార్పిడి నేపథ్యంలో వైట్‌హౌస్‌లో జరగనున్న సంప్రదాయబద్ధమైన సమావేశానికి ట్రంప్ సతీమణి మెలానియా దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈమేరకు అక్కడి వార్తా సంస్థలు కథనాలు వెల్లడిస్తున్నాయి. అధ్యక్షుడు జో బైడెన్ బాధ్యతల నుంచి వైదొలుగుతున్న నేపథ్యంలో ఈనెల 13న ఓవల్ ఆఫీసులో డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ కానున్నారు. ఈ సమావేశంలో ఫస్ట్ లేడీ టీ పార్టీ ఇవ్వడం ఆనవాయితీ. దీనికి సంబంధించిన ఆహ్వానాన్ని జిల్ బైడెన్ గత వారమే మెలానియా ట్రంప్‌నకు పంపినట్లు వైట్‌హౌస్ వెల్లడించింది. 2016 అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈక్రమంలో నాడు ఫస్ట్ లేడీగా ఉన్న మిచెల్ ఒబామా మెలానియాకు టీ పార్టీ ఇచ్చారు. ఆ తర్వాత 2020 ఎన్నికల ఫలితాల్లో అవకతవకలు జరిగాయని ట్రంప్ ఆరోపించారు. ఈనేపథ్యంలో అధ్యక్షుడిగా ఎన్నికైన జో బైడెన్, ట్రంప్ భేటీ కావాల్సి ఉన్నా కాలేదు. దీంతో ఈ ఆనవాయితీకి బ్రేక్ పడింది. తాజాగా జరిగిన ఎన్నికల్లో గెలిచిన ట్రంప్‌నకు శాంతియుతంగా అధికార మార్పిడికి సిద్ధంగా ఉన్నట్లు బైడెన్ తెలిపారు. ఈక్రమంలో ప్రస్తుత ఫస్ట్ లేడీగా ఉన్న జిల్ బైడెన్ ఇవ్వనున్న టీ పార్టీకి మెలానియా దూరంగా ఉండటం గమనార్హం. అమెరికా జాతీయ భద్రతా సలహాదారుగా మైక్ వాల్జ్ మరోవైపు, అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టబోతున్న రిపబ్లికన్ నేత డొనాల్డ్ ట్రంప్ తన పాలనవర్గం కూర్పును వేగవంతం చేశారు. ఇప్పటికే పలు కీలక బాధ్యతలకు నియామకాలు చేపట్టిన ఆయన.. తాజాగా అమెరికా తదుపరి జాతీయ భద్రతా సలహాదారుగా కాంగ్రెస్ సభ్యుడు మైక్ వాల్జ్‌ను నియమించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అమెరికా ఆర్మీలోని ప్రత్యేక భద్రతా దళం అయిన గ్రీన్ బెల్ట్‌లో ఆర్మీ కల్నల్‌గా పదవీ విరమణ చేసిన వాల్జ్ 2019 నుంచి ప్రతినిధుల సభలో సభ్యుడిగా ఉన్నారు. ప్రస్తుతం ఇండియా కాకస్‌కు సహ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు.

# ప్రజ్వల్ రేవణ్ణ బెయిల్ పిటిషన్ కొట్టివేత



బెంగళూరు : జేడీఎస్ నాయకుడు, మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం కొట్టివేసింది. అత్యాచార కేసులలో ఆయన బెంగళూరు పరప్పన అగ్రహార సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ప్రజ్వల్ తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహద్గి వాదనలు వినిపించారు. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసినవేళ ఆరోపణలు వచ్చాయని, రాజకీయంగా కుట్ర జరిగిందని, బెయిల్ మంజూరు చేయాలని కోర్టుకు విన్నవించారు. కానీ, సుప్రీంకోర్టు ధర్మాసనం అంగీకరించలేదు. నిందితుడు పలుకుబడి ఉన్నవారని, విచారణ సమయంలో ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొంటూ.. బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది.

# నాకు నువ్వు.. నీకు నేను..



- కిమ్-పుతిన్ మధ్య రక్షణ ఒప్పందం
- రెండు దేశాల స్నేహంపై పాశ్చాత్య దేశాలు ఆందోళన

మాస్కోః ఉత్తరకొరియా-రష్యా మధ్య స్నేహం మరింత బలపడుతోంది. శత్రుదేశం నుంచి దాడి జరిగితే ఈ రెండు ఒకదానికొకటి సహకరించుకునేలా రక్షణ ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. జూన్‌లోనే దీనిపై సంతకాలు జరిగాయని ఉత్తరకొరియా మీడియా తాజాగా వెల్లడించింది. ఉక్రెయిన్ యుద్ధం, కొరియా ద్వీపకల్పంలో అమెరికా మిత్రపక్షాల మధ్య పెరుగుతోన్న సైనిక భాగస్వామ్యంతో కిమ్, పుతిన్ ప్రభుత్వాలు మరింత దగ్గరవుతున్నాయి. ఈ రెండు దేశాల స్నేహం పాశ్చాత్య దేశాలను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. ఇప్పటికే ఉక్రెయిన్‌తో యుద్ధం చేస్తోన్న రష్యాకు సహక రించేందుకు ఉ.కొరియా వేలాదిమంది తన సైనికులను పంపిందని కథనాలు వెలువడ్డాయి. దాదాపు 11వేల మంది కిమ్ సైనికులు తూర్పు రష్యాలో శిక్షణ పొందుతున్నారని ఉక్రెయిన్ వర్గాలు ఇటీవల పేర్కొన్నాయి. శిక్షణ అనంతరం (నవంబరు మొదటి వారంలో) వీరు కదన రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది రష్యాలో కిమ్ .. ఉత్తర కొరియాలో పుతిన్ పర్యటించిన సంగతి తెలిసిందే. 24ఏళ్లలో తొలిసారిగా ఉత్తర కొరియాలో రష్యా అధ్యక్షుడు పర్యటిం చారు. ఆ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ.. ఉత్తర కొరియాతో సైనిక-సాంకేతిక సహకారాన్ని అభివృద్ధి చేసుకొనే అంశాన్ని తోసిపుచ్చ లేమన్నారు. భద్రత, అంతర్జాతీయ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించామని చెప్పారు. ఇదిలాఉంటే.. ఉక్రెయిన్- రష్యా యుద్ధంలో ఉత్తర కొరియా జోక్యం చేసుకోవడం సమంజసం కాదని.. ఈ చర్య ఉన్న పరిస్థితిని మరింత తీవ్రతరం చేయడమేనని నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే గతంలో ఆందోళన వ్యక్తంచేశారు. ఒకవేళ ఉత్తర కొరియా సైనికులు ఉక్రెయిన్ యుద్ధంలోకి చొరబడితే.. కచ్చితంగా వాళ్లు కూడా లక్ష్యాలుగా మారతారని అమెరికా హెచ్చరించింది. తమతో జరిగిన పోరాటంలో పాల్గొన్న కిమ్ సైన్యం కీవ్ దళాల చేతుల్లో మరణించినట్లు ఇటీవల జెలెన్‌స్కీ వెల్లడించారు. తాము కఠినచర్యలు తీసుకోకపోతే అక్కడ మరిన్ని బలగాలు మోహరించే అవకాశం ఉందన్నారు. అయితే ఎంతమంది సైనికులు మృతి చెందారన్న దానిపై స్పష్టత లేదన్నారు.

# యూపీపీఎస్సీ కార్యాలయం దగ్గర తీవ్ర ఉద్రిక్తత

భారీగా తరలివచ్చిన నిరుద్యోగులు

పరీక్షలన్నీ ఒకే రోజు నిర్వహించాలని డిమాండ్



లక్నోః ఉత్తరప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయం దగ్గర తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పెద్ద ఎత్తున నిరుద్యోగులు, ఆశావహులు ప్రయాగ్‌రాజ్‌లోని యూపీపీఎస్సీ కార్యాలయం ఎదుట మోహరించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థి సంఘాలు తమ నిరసనను కొనసాగిస్తున్నారు. రెండో రోజు మంగళవారం కూడా భారీగా తరలివచ్చారు. పీసీఎస్, ఆర్ఓ/ఏఆర్ఓ పరీక్షలను ఒకేరోజు, ఒక షిఫ్టులో నిర్వహించాలని డిమాండ్ చేశారు. భారీ ఎత్తున విద్యార్థులు తరలిరావడంతో పెద్ద ఎత్తున పోలీసులు, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ మోహరించారు. విద్యార్థుల ఆందోళనపై సమాజ్‌వాదీ పార్టీ, బీఎస్పీ పార్టీలు స్పందించాయి. విద్యార్థుల డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పరీక్షలన్నీ ఒకే విడతలో నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీఎస్పీ అధినేత మాయావతి డిమాండ్ చేశారు. తక్షణమే శ్రద్ధ పెట్టాలని ఈ మేరకు ప్రభుత్వాన్ని కోరారు. ఇక ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్.. ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. విద్యార్థుల ఆగ్రహం.. బీజేపీకి పతనానికి నాంది అవుతుందని వ్యాఖ్యానించారు.

# బెదిరింపు కాల్స్‌తో ఢిల్లీ వ్యాపారులు హడల్

- కొంతకాలంగా గ్యాంగ్‌స్టర్ల నుంచి కాల్స్
- బిల్డర్లు, స్థిరాస్తి వ్యాపారులు, నగలు, , కార్ల షోరూం యజమానులే లక్ష్యం
- ఇప్పటికి 160 కాల్స్ వచ్చినట్లు పోలీసులు నిర్ధారణ



ఢిల్లీ: రోజుకో బెదిరింపు కాల్ వస్తుండడంతో ఢిల్లీ వ్యాపారులు హడలెత్తుతున్నారు. బడా వ్యాపారులను లక్ష్యంగా చేసుకొని విదేశాల్లోని గ్యాంగ్‌స్టర్లు, వారి అనుచరులు బెదిరింపు లకు పాల్పడుతున్నారని పోలీసులు పేర్కొన్నారు. బిల్డర్లు, స్థిరాస్తి వ్యాపారులు, నగలు, మిఠాయి దుకాణాలు, కార్ల షోరూం యజమానులకు ఎక్కువగా బెదిరింపులు వస్తున్నాయన్నారు. ఈ ఏడాది అక్టోబర్ నాటికే ఇలాంటి కాల్స్ 160 వరకు వచ్చినట్లు వెల్లడించారు కొందరు వ్యాపారుల కార్యాలయాలు, ఇళ్లపైనా దుండగులు కాల్పులకు పాల్పడుతుండటంతో వారు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని పోలీసులు తెలిపారు. ఇటీవల రోహిణి ప్రాంతంలోని ఓ వ్యాపారికి చెందిన షోరూమ్‌లోకి ముగ్గురు వ్యక్తులు చొరబడి గాల్లో పలు రౌండ్లు కాల్పులు జరిపారని.. యోగేష్ దహియా, ఫజ్జే భాయ్‌లకు రూ.10 కోట్లు ఇవ్వాలని రాసి ఉన్న నోట్‌ను అక్కడ వదిలివెళ్లారని అన్నారు. మరో కేసులో నంగ్లోయ్‌లోని జిమ్ యజమాని నుంచి రూ.7 కోట్లు డిమాండ్ చేస్తూ అంతర్జాతీయ నంబర్ నుంచి కాల్ వచ్చిందని.. దీనిని లారెన్స్ బిష్ణోయ్ సహచరుడు, గ్యాంగ్‌స్టర్ దీపక్ బాక్సర్ అనుచరులుగా దుండగులు తమని తాము పేర్కొన్నారని పోలీసులు తెలిపారు. ఇలా బెదిరింపులకు పాల్పడేవారిని పట్టుకునేందుకు ప్రత్యేక సెల్, క్రైమ్ బ్రాంచ్‌లు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసినట్లు పేర్కొన్నారు. గత కొంతకాలంగా దేశ రాజధానిలోని వ్యాపారులను బెదిరిస్తూ, హత్యలకు పాల్పడుతున్న 11 ముఠాలను గుర్తించామన్నారు. వీటిలో లారెన్స్ బిష్ణోయ్-గోల్డీ బ్రార్, హిమాన్షు భౌ, కపిల్ సాంగ్వాన్ అలియాస్ నందు, జితేందర్ గోగి-సంపత్ నెహ్రా, హాషీమ్ బాబా, సునీల్ టిల్లు, కౌశల్ చౌదరి, నీరజ్ ఫరీద్‌పురియా వంటి గ్యాంగ్‌లు ఉన్నాయని తెలిపారు.

# అమెరికా జాతీయ భద్రత సలహాదారుగా చైనా బద్ధ విరోధి



- అమెరికన్ నేషనల్ గార్డ్ ఆర్మీ గ్రీన్ బెరెట్ కల్నల్‌గా పని చేసిన మైక్ వాల్జ్
- తాజాగా రిపబ్లికన్ పార్టీ రెప్రజెంటేటివ్గా రాజకీయాల్లోకి అడుగు

వాషింగ్టన్ : అమెరికా కొత్త అధ్యక్షుడి ప్రమాణ స్వీకారోత్సవానికి చురుగ్గా ఏర్పాట్లు సాగుతున్నాయి. మొన్నటి ఈ ఎన్నికల్లో ఆ దేశ 47వ అధ్యక్షుడిగా ఘన విజయం సాధించారు డొనాల్డ్ ట్రంప్. వచ్చే ఏడాది జనవరి 20వ తేదీన అధ్యక్షుడిగా ట్రంప్, ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఎన్నికలు వెలువడీ వెలువడంగానే కొత్త నియామకాలకు శ్రీకారం చుట్టారు డొనాల్డ్ ట్రంప్. ఇప్పటికే రిపబ్లికన్ పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమాలను పర్యవేక్షించిన సుసీ విల్స్‌ను వైట్ హౌస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా నియమించారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలపై ఆయన సంతకం చేశారు. ఎన్నికల తరువాత పెట్టిన తొలి సంతకం ఇదే. "అమెరికాలో విజృంభిస్తోన్న ప్రమాదకర ప్లేగ్: పిల్లల నుంచి మనుషులకు" ఇప్పుడు తాజాగా మరో కీలకమైన నియామకంపై మలి సంతకం పెట్టారాయన. అమెరికా జాతీయ భద్రత సలహాదారుగా మైక్ వాల్జ్‌ను నియమించారు. 50 ఏళ్ల మైక్ వాల్జ్.. రిపబ్లికన్ పార్టీ రెప్రజెంటేటివ్. రాజకీయాల్లోకి అడుగు పెట్టకముందు అమెరికన్ నేషనల్ గార్డ్ ఆర్మీ గ్రీన్ బెరెట్ కల్నల్‌గా పని చేశారు. చైనా అంటే ఏమాత్రం పడదు. అమెరికన్ రాజకీయాల్లో చైనా విమర్శకుడిగా గుర్తింపు పొందారంటే ఏ స్థాయిలో డ్రాగన్ కంట్రీని వ్యతిరేకిస్తోన్నారో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ అనుసరిస్తోన్న విదేశాంగ విధానాలను బహిరంగంగా తప్పుపట్టారు. అలాంటి నాయకుడిని జాతీయ భద్రత సలహాదారు పదవికి ఎంపిక చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. అమెరికా చట్టాల ప్రకారం ఎన్ఎస్ఏ అపాయింట్‌మెంట్‌కు ఆ దేశ సెనెట్ ఆమోదం అవసరం లేదు. దీనితో మైక్ వాల్జ్ జాతీయ భద్రత సలహాదారుగా బాధ్యతలను స్వీకరించడం లాంఛనప్రాయమే. "వేడెక్కిన అమెరికా: డొనాల్డ్ ట్రంప్ ఖాతాలో భారీ విజయం" మొన్నటి ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ కోసం విస్తృతంగా ర్యాలీలను నిర్వహించిన నాయకుల్లో ఆయనా ఒకరు. స్వదేశానికి అనుకూలంగా విదేశాంగ విధానాలను రూపొందించడం, దాన్ని యధాతథంగా అమలు చేయగల సామర్థ్యం ఒక్క ట్రంప్‌కే ఉందంటూ ప్రచారం చేశారు. 2021లో ఆఫ్ఘనిస్తాన్ నుంచి అమెరికన్ బలగాలను ఉపసంహరించుకోవడాన్ని బాహాటంగా తప్పుపట్టారు. చైనాకు మేలు చేయాలనే ఉద్దేశంతోనే జో బైడెన్ ఈ నిర్ణయం తీసుకున్నారంటూ మైక్ వాల్జ్ విమర్శించారు. రష్యాతో యుద్ధ సాగిస్తోన్న ఉక్రెయిన్‌కు అమెరికా మద్దతు ఇవ్వడాన్ని కూడా విమర్శించారు. ఉక్రెయిన్‌కు భారీగా ఆయుధ సామాగ్రిని అప్పగించడం, డాలర్ల కొద్దీ ఆర్థిక సహాయాన్ని ప్రకటించడం వల్ల తమ ఖజానా ఖాళీ అవుతోం దంటూ ఆందోళన వ్యక్తం చేశారు.

# 21 నుంచి గ్లోబల్ ఐకాన్ అవార్డ్స్ ప్రదానం

వర్చువల్‌గా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కీలక ప్రసంగం




న్యూఢిల్లీః టీవీ9 నెట్‌వర్క్ ఆధ్వర్యంలో న్యూస్9 గ్లోబల్ సమ్మిట్ కు సర్వం సిద్ధమవుతోంది.. భారత్-జర్మనీ గ్లోబల్ సమ్మిట్ జర్మనీలోని స్టుట్‌గార్ట్ వేదికగా నవంబర్ 21 నుంచి 23 వరకు జరగనుంది. బాడెన్-వుర్టెంబర్గ్ రాజధాని స్టుట్‌గార్ట్‌లోని ఎంహెచ్‌పి అరేనా స్టేడియంలో జరిగే ఈ మూడు రోజుల శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ గా కీలక ప్రసంగం చేయనున్నారు. టీవీ9 నెట్‌వర్క్ ఎండీ, సీఈఓ బరుణ్ దాస్ అధ్యక్షతన జరిగే భారత్-జర్మనీ గ్లోబల్ సమ్మిట్ లో ఇరు దేశాల మధ్య మైత్రీ, వాణిజ్య సంబంధాలు, భాగస్వామ్యంపై కీలక చర్చ జరగబోతుంది. ఇండియా జర్మనీ సుస్థిర అభివృద్ధి కోసం నూతన ఆవిష్కరణలు, ఉద్యోగ -ఉపాధి తదిర అంశాలపై జరిగే ఈ సమ్మిట్ లో రాజకీయ, వాణిజ్య, క్రీడా, సినీ ప్రముఖులు పాల్గొని వారి అభిప్రాయాలను పంచుకోనున్నారు. భారత్ జర్మనీ ప్రభుత్వాల మధ్య చొరవలను ప్రోత్సహించే లక్ష్యంతో న్యూస్ 9 గ్లోబల్ సమ్మిట్ ను నిర్వహిస్తోంది.. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ వర్చువల్ గా ప్రసంగించనున్నారు. అంతేకాకుండా.. కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, కమ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాదిత్య సింధియా శిఖరాగ్ర సమావేశంలో నేరుగా పాల్గొంటారు. జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులు న్యూస్9 గ్లోబల్ సమ్మిట్ వేదికగా ఇరు దేశాల భాగస్వామ్యం నైపుణ్యాలను పంచుకోవడం టెక్నాలజీ అభివృద్ధిపై చర్చ నిర్వహించనున్నారు. టీవీ9 నెట్‌వర్క్ ఫ్లాగ్‌షిప్ కాన్క్లేవ్ 'వాట్ ఇండియా థింక్స్ టుడే' విజయవంతం అయిన తర్వాత నెట్‌వర్క్ న్యూస్9 గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహిస్తోంది. ఈ సమ్మిట్ లో గ్లోబల్ ఐకాన్ అవార్డ్స్ ను అందజేయనున్నారు. పలు రంగాల్లో పలువురు చేసిన విశేష సేవలు, కృషికి గుర్తింపుగా ఈ అవార్డులను ప్రదానం చేయనుంది.. ఆటోమొబైల్ ఇండస్ట్రీ, ఎంటర్టైన్‌మెంట్, బిజినెస్, స్పోర్ట్స్ రంగాల్లో ఈ అవార్డులు ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో భారతదేశపు మొట్టమొదటి రికార్డింగ్ ఆర్టిస్ట్ గౌహర్ జాన్ ను అంకితమిస్తూ మ్యూజికల్ నైట్ ను నిర్వహించనున్నారు.

# భారతీయ మద్దతుదారులకు ట్రంప్ పెద్దపీట

- ఇప్పటికే ఎన్ఎస్ఏగా మైక్ వాల్జ్ నియామకం..
- విదేశాంగ కార్యదర్శగా మార్కో రుబియో ఎంపిక..?



వాషింగ్టన్ : డొనాల్డ్ ట్రంప్ ఘన విజయం తర్వాత తన అడ్మినిస్ట్రేషన్ కూర్పును సిద్ధం చేసుకునే పనిలో ఉన్నారు. ముఖ్యంగా భారతీయ అనుకూల అమెరికన్లకు ట్రంప్ పెద్దపీట వేస్తున్నారు. ఇప్పటికే జాతీయ భద్రతా సలహాదారుగా మైక్ వాల్జ్‌ని నియమించుకున్నారు. యూఎస్ సెనెట్‌లో ఇండియా కాకస్ అధిపతిగా ఉన్నారు. ఇండియాకు గట్టి మద్దతుదారుగా వాల్జ్‌కి పేరుంది. దేశ రక్షణ వ్యవస్థని మరింత పటిష్టం చేస్తానని గతంలో చాలా సార్లు వాల్జ్ పేర్కొన్నారు. ట్రంప్‌కి ఈయన లాయలిస్ట్‌గా ఉన్నారు. 2023లో ప్రధాని మోడీ అమెరికా పర్యటన సందర్భంగా క్యాపిటల్ హిల్‌లో చారిత్రత్మక ప్రసంగాన్ని ఏర్పాటు చేయడంలో మైక్ వాల్జ్ కీలక పాత్ర పోషించారు. మైక్‌కి సైనికపరంగా చాలా అనుభవం ఉంది. ఫ్లోరిడా గార్డ్స్‌లో పనిచేయడానికి ముందు ఆయన నాలుగు ఏళ్లు సైన్యంలో పనిచేశాడు. 50 ఏళ్ల వాల్జ్ ఫ్లోరిడా నుంచి మూడు సార్లు అమెరికన్ కాంగ్రెస్‌కి ప్రాతినిధ్యం వహించారు. ఇదిలా ఉంటే, ట్రంప్ మరోసారి భారతీయ అనుకూలుడైన సెనేటర్ మార్కో రూబియోని అత్యున్నత పదవికి ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. అమెరికా విదేశాంగ సెక్రటరీ పదవికి రూబియోని ఎంచుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. రూబియోకి ఒక వేళ సెక్రటరీ ఆఫ్ స్టేట్ పదవి కట్టబెడితే అమెరికా విదేశాంగ విధానంలో పెను మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉంది. రూబియో భారత్‌లో బంధాన్ని బలపరుచుకోవాలని, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో కీలక భాగస్వామిగా ఉంచడానికి చాలా సందర్భాల్లో మాట్లాడారు. ప్రత్యేకించి యూఎస్-భారత్ సహకారంలో, రక్షణ, వాణిజ్య రంగాలలో మరింత పురోగతి ప్రోత్సహించే అవకాశం ఉంది. రూబియో భారత్‌తో సంబంధాలను బలోపేతం చేసుకోవాలని కోరడంతో పాటు చైనాను తీవ్రంగా వ్యతిరేకించే వ్యక్తి. చైనా కమ్యూనిస్ట్ పార్టీ (%జఙూ%) యొక్క మానవ హక్కుల ఉల్లంఘనలు, వాణిజ్య పద్ధతులు మరియు దక్షిణ చైనా సముద్రంలో దూకుడు చర్యలను విమర్శించారు. సాంకేతికత బదిలీలపై ఆంక్షలు మరియు పరిమితులతో సహా చైనాపై ఆర్థిక ఒత్తిడిని పెంచే విధానాలకు ఆయన మద్దతు ఇచ్చారు. ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో రష్యాతో చర్చలకు పిలుపునిచ్చారు. నాటోకి గట్టి మద్దతుదారుగా ఉన్నారు. మధ్యప్రాచ్యంలో ఇజ్రాయిల్ దేశాన్ని తమకు అత్యంత కీలకమైన మిత్రదేశంగా భావిస్తున్నాడు. హమాస్‌ని పూర్తిగా తుదముట్టించే విధంగా పలు వ్యాఖ్యలు చేశారు



## ఇక ఏ పీలో నాన్‌స్టాప్ వర్షాలే వర్షాలు

అమరావతిః నైరుతి బంగాళాఖాతంలో నిన్న ఏర్పడిన అల్పపీడనం పశ్చిమ దిశగా కదిలి ఇప్పుడు నైరుతి, ఆనుకుని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉత్తర తమిళనాడు %-% దక్షిణకోస్తా తీరాల వెంబడి కేంద్రీకృతమైందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. దీని ప్రభావంతో బుధవారం, గురువారం కోస్తాంధ్ర, రాయలసీమలో అక్కడక్కడ భారీ వర్షాలు, మిగిలిన చోట్ల అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు.భారీ వర్షాల నేపథ్యంలో వరి కోతలు, ఇతర వ్యవసాయ పనుల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

రైతులు పంట పొలాల్లో నిలిచిన అదనపు నీటిని బయటకు పోయేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పండించిన ధాన్యాన్ని సురక్షిత ప్రదేశాలలో ఉంచాలని, ఉద్యానవన పంట మొక్కలు, చెట్లు పడిపోకుండా సపోర్టు అందించాలని కోరారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేసారు.రాబోయే రెండు రోజులు వాతావరణం ఈ క్రింద విధంగా ఉండనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ వివరించారు.

నవంబర్, బుధవారం:బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అల్లూరి సీతారామ రాజు, కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది.14 నవంబర్, గురువారం: ప్రకాశం, నెల్లూరు, బాపట్ల, శ్రీ సత్యసాయి వైఎస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.అల్లూరి సీతారామ రాజు, కోనసీమ, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

# అభివృద్ధి.. సంక్షేమాలకు వారధిగా రాష్ట్ర బడ్జెట్..

● కూటమి ప్రభుత్వం తొలి బడ్జెట్ తో అందరికీ న్యాయం.. ● టీటీడీ బోర్డు మెంబర్, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



అమరావతి : అభివృద్ధి, సంక్షేమాలకు వారధిగా రాష్ట్ర బడ్జెట్ ఉందని టీటీడీ బోర్డు మెంబర్, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్‌పై జగ్గంపేటలో మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు, అలాగే అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఈ మేరకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజల ఆమోదయోగ్యంగా ఉందని.. పెట్టుబడులు ఆకర్షించేందుకు ఈ బడ్జెట్ ఉపయోగపడుతుందని చెప్పారు. గత జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచిందని, వైసీపీ ప్రభుత్వ చేతగాని పాలనలో రాష్ట్రాన్ని నాశనం చేశారన్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలతో అస్తవ్యస్తమైన వ్యవస్థలను గాడిలో పెడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించే బాధ్యతాయుతంగా ప్రభుత్వం పని చేస్తుందని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని వారికోసం బడ్జెట్ లో విద్యా, వైద్యానికి పెద్దపీట వేశామని తెలిపారు జ్యోతుల నెహ్రూ.. 2.94 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ లో బీసీలకు, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశామన్నారు.. గ్రామీణ ప్రాంతాల మీద దృష్టి సారించిన ప్రభుత్వం పంచాయితీ రాజ్ శాఖకు 16 వేల 739 కోట్ల రూపాయలు కేటాయించిందని.. అలాగే రోడ్ల అభివృద్ధికి 9554 కోట్ల రూపాయలు కేటాయించారని చెప్పారు. విద్యా వ్యవస్థలో నూతన మార్పులు తీసుకొచ్చే విధంగా విద్యార్థుల భవిష్యత్తు కోసం కృషి చేసిన కూటమి ప్రభుత్వం 30 వేల కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు. మహిళా శిశు సంక్షేమం కోసం 4280 కోట్లు, ఎస్సీ ల సంక్షేమం కోసం 18497 కోట్ల రూపాయలు, ఎస్టీ అభివృద్ధి కోసం 7557 కోట్ల రూపాయలు, ఎస్టీల అభివృద్ధి కోసం 7557 కోట్ల రూపాయలు బడ్జెట్ లో కేటాయించినట్లు జ్యోతుల నెహ్రూ తెలియజేశారు. అసెంబ్లీకి వచ్చి బడ్జెట్ పై ప్రశ్నించే దమ్ము జగన్మోహన్ రెడ్డికి లేకే అసెంబ్లీకి రావటం లేదని ఎద్దేవా చేశారు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ .

## ఏపీ శాసనసభ, శాసనమండలిలో
# చీఫ్ విప్, విప్‌లు నియామకం

శాసనసభలో చీఫ్‌విప్‌గా జీవీ ఆంజనేయులు, మండలిలో అనురాధ



అమరావతి: ఏపీ శాసనసభ, శాసనమండలిలో చీఫ్ విప్, విప్‌లను ప్రభుత్వం నియమించింది. శాసనభలో ముగ్గురు జనసేన, ఒక భాజపా ఎమ్మెల్యేకు విప్‌లుగా అవకాశం లభించింది. ఏపీ శాసనసభ చీఫ్ విప్‌గా వినుకొండ తెదేపా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, శాసనమండలిలో చీఫ్‌విప్‌గా ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ నియమితులయ్యారు.

శాసనసభలో విప్‌లు వీరే..

ఆదినారాయణరెడ్డి- జమ్మలమడుగు(భాజపా)
అరవ శ్రీధర్, కోడూరు -ఎస్సీ(జనసేన)
బెందాళం అశోక్ - ఇచ్ఛాపురం (తెదేపా)
బొలిశెట్టి శ్రీనివాస్- తాడేపల్లిగూడెం (జనసేన)
బొమ్మిడి నారాయణ నాయకర్- నరసాపురం (జనసేన)
బొండా ఉమామహేశ్వరరావు- విజయవాడ సెంట్రల్ (తెదేపా)
దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు)- ముమ్మిడివరం (తెదేపా)
దివ్య యనమల- తుని (తెదేపా)
వి.ఎం.థామస్- గంగాధర నెల్లూరు(ఎస్సీ) (తెదేపా)
జగదీశ్వరి తోయక - కురుపాం(ఎస్టీ) (తెదేపా)
కాలవ శ్రీనివాసులు- రాయదుర్గం (తెదేపా)
మాధవి రెడ్డప్పగారి - కడప (తెదేపా)
పీజీవీఆర్‌నాయుడు -విశాఖ వెస్ట్(తెదేపా)
తంగిరాల సౌమ్య- నందిగామ (ఎస్సీ) (తెదేపా)
యార్లగడ్డ వెంకట్రావు- గన్నవరం (తెదేపా)

శాసనమండలిలో విప్‌లు

వేపాడ చిరంజీవి రావు(తెదేపా)
కంచర్ల శ్రీకాంత్ (తెదేపా)
పి.హరిప్రసాద్ (జనసేన)

# జగన్‌తోనే నా ప్రయాణం..

పార్టీని వీడడం లేదు'.. స్పష్టం చేసిన వైసీపీ ఎమ్మెల్సీ రవీంద్రబాబు



అమలాపురంః రాష్ట్రంలో ఇటీవల పలువురు వైసీపీ నేతలు పార్టీని వీడి అధికార టీడీపీలో చేరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా వైసీపీ ఎమ్మెల్సీ పండుల రవీంద్రబాబు కూడా పార్టీని వీడుతున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ వార్తలపై ఎమ్మెల్సీ రవీంద్రబాబు స్పందించారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. తాను వైసీపీని వీడుతున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని ఎమ్మెల్సీ పండుల రవీంద్రబాబు తీవ్రంగా ఖండించారు. ఇదంతా తప్పుడు ప్రచారం అని తెలిపారు. ప్రజలు ఈ వార్తలను నమ్మవద్దు అని సూచించారు. ఈ క్రమంలో 'నాకు వైసీపీని వీడాల్సిన అవసరం లేదు' అని ఎమ్మెల్సీ రవీంద్రబాబు అన్నారు. ఈ నేపథ్యంలో జగన్‌తోనే నా ప్రయాణం అని ఆయన తేల్చి చెప్పారు. దేశంలో ఎవరూ చేయని విధంగా మాజీ సీఎం జగన్త న పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని వ్యాఖ్యానించారు. అన్ని కులాలతో సమానంగా దళితులకు పెద్ద పీట వేశారు. అలాంటి వ్యక్తిని, ఆ పార్టీ విలువలను వదిలి వెళ్లే ఆలోచన నాకు లేదు అని ఎమ్మెల్సీ రవీంద్రబాబు వెల్లడించారు.

# వైసీపీ ఎమ్మెల్యేలకు జీతాలెందుకు?

● గన్ మెన్లు కూడా అవసరమా? ● టీడీపీ నేత ఆనం వెంకట రమణారెడ్డి సూటి ప్రశ్న



నెల్లూరు : నెల్లూరు జిల్లాకు చెందిన టీడీపీ నేత ఆనం వెంకట రమణారెడ్డి చేసే విమర్శల రూటే వేరు. నెల్లూరు యాసలో వైసీపీపై విమర్శలు గుప్పించడం లో ఆనం వెంకట రమణారెడ్డి ఎప్పుడూ ముందుంటారు. అందుకే ఆయన సెటైరికల్ కామెంట్స్ కి సోషల్ మీడియా ఫుల్ క్రేజ్ ఉంటుందనే చెప్పవచ్చు. తాజాగా ఏపీ ఆక్వా డెవలప్మెంట్ బోర్డు చైర్మన్ గా నియమితులైన ఆనం, తాజాగా వైసీపీ ఎమ్మెల్యేలపై ఘాటుగా వ్యాఖ్యానించారు.

అసెంబ్లీ సమావేశాలకు తాము హాజరు కాలేమని ఇప్పటికే వైసీపీ ప్రకటించింది. సాక్షాత్తు మాజీ సీఎం జగన్ మాట్లాడుతూ.. తమకు మైక్ ఇచ్చే అవకాశం అసెంబ్లీలో లేనందున, అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాలేమన్నారు. అలాగే ప్రతిపక్ష హోదా కల్పించాలని కోరుతూ.. న్యాయస్థానాన్ని కూడా జగన్ ఆశ్రయించారు.

ఈ నేపథ్యంలో ఆనం వెంకటరమణా రెడ్డి సెటైరికల్ కామెంట్స్ చేస్తూ వైసీపీ ఎమ్మెల్యేలపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఆనం మాట్లాడుతూ.. 2024 ఎన్నికల్లో 40 శాతం ఓట్లు దక్కించుకున్న వైసీపీ ఎమ్మెల్యేలు, అసెంబ్లీకి ఎందుకు రావడం లేదో అర్థం కావడం లేదన్నారు. తమకు ఓటు వేసిన ప్రజల వాణి వినిపించే భాధ్యత జగన్, ఎమ్మెల్యేలపై లేదా అంటూ ప్రశ్నించారు. 2019 లో చంద్రబాబును ఉద్దేశించి సాక్షాత్తు అసెంబ్లీలో ప్రతిపక్ష హోదాపై జగన్ చేసిన వ్యాఖ్యలు ఓసారి గుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు.

అసెంబ్లీకి రాని వైసీపీ ఎమ్మెల్యేలు జీతాలు, గన్ మెన్ సౌకర్యం, ఇతర సదుపాయాలు వద్దని స్పీకర్ కు లేఖ రాయాలని డిమాండ్ చేశారు ఆనం. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని, సోషల్ మీడియా లో మహిళలను అసభ్య పదజాలంతో దూషించిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.

సీఎం చంద్రబాబు అవసరానికి వాడుకొని వదిలేస్తారని చాలా మంది కామెంట్స్ చేశారని, అటువంటి వారికి తన ఆక్వా డెవలప్మెంట్ బోర్డు చైర్మన్ పదవి అంకితం చేస్తున్నట్లు ఆనం వెంకట రమణారెడ్డి తెలిపారు. ఆనం చేసిన కామెంట్స్ కి వైసీపీ ఎమ్మెల్యేల రివర్స్ ఎటాక్ ఎలా ఉంటుందో మరి వేచిచూడాలి.

# జగన్ ప్లాన్ రివర్స్..

## కూటమి ఎత్తుగడ, వైసీపీ ఎమ్మెల్యేల సభ్యత్వాలు రద్దు?



అమరావతిః రాజకీయాల్లో రాణించాలంటే కాసింత అనుభవం ఉండాలి. లేదంటే పార్టీని నమ్ముకున్నవారంతా నట్టేట మునిగినట్టే. ఎత్తులు పైఎత్తులు వేస్తేనే సక్సెస్ అవుతాము. ఆవేశంతో నిర్ణయాలు తీసుకుంటే మొదటికే ముప్పు వస్తుంది. అందుకు ఉదాహరణ మాజీ సీఎం జగన్ తీసుకున్న నిర్ణయాలే. లేటెస్ట్‌గా ఆ పార్టీలో సంక్షోభం మొదలైనట్టు కనిపిస్తోంది.

అసెంబ్లీ సమావేశాలకు రామని తేల్చి చెప్పేశారు వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్. ప్రతిపక్ష హోదా ఇస్తేనే వస్తామని లేకుంటే రామని తేల్చేశారు. ఈ వ్యవహారంపై సోమవారం బీఏసీ సమావేశం జరిగింది. స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన జరిగిన సమావేశానికి సీఎం చంద్రబాబు, బీజేపీ నుంచి విష్ణుకుమార్, జనసేన నుంచి నాదెండ్ల మనోహర్ హాజరయ్యారు. ఈనెల 22 వరకు సమావేశాలు నిర్వహించాలని బీఏసీ నిర్ణయం తీసుకుంది. ఉదయం, మధ్యాహ్నం కూడా సమావేశాలు జరగనున్నాయి. హోదా ఇచ్చేవరకు తాము రామని మాజీ సీఎం జగన్ చెప్పడంపై బీఏసీలో చర్చకు వచ్చింది.తొలుత స్పీకర్ అయ్యన్న పాత్రుడు రియాక్ట్ అయినట్టు సమాచారం. అసెంబ్లీకి రాకపోతే చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. ఎవరి కోసమో అసెంబ్లీ సమావేశాలను ఆగవని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ క్రమంలో నేతలంతా ఓ నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది.

అసెంబ్లీకి రానివారి సభ్యత్వాలను రద్దు చేయాలనే నిర్ణయానికి వచ్చారు. ఈ క్రమంలో గవర్నర్‌కు కూటమి సర్కార్ లేఖ రాసినట్టు వార్తలు వస్తున్నాయి. ఇలాంటి నిర్ణయాలు భవిష్యత్ తరాలకు మార్గదర్శిగా ఉండాలని లేఖలో వివరించినట్టు సమాచారం.

సభకు రాని వాని సభ్యత్వాలను రద్దు చేసే అధికారం కేవలం గవర్నర్‌కు మాత్రమే ఉంది. దీంతో గవర్నర్ నిర్ణయం ఎలా ఉంటుందోనన్న చర్చ ఏపీ అంతటా మొదలైపోయింది. సభ్యత్వాలను రద్దు చేసే అధికారం గవర్నర్‌కు ఉందా అనేది అసలు పాయింట్.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 163 నుంచి 165 వరకు అసెంబ్లీ వ్యవహారాలకు సంబంధించి గవర్నర్ విధులను స్పష్టం చేస్తుంది. సభ్యత్వాలను రద్దు చేసే అధికారం రాజ్యాంగంలో ఎక్కడా ప్రస్తావించలేదని అంటున్నారు.

గతంలో ఇలాంటి వాటిపై గవర్నర్లు ఏమైనా నిర్ణయాలు తీసుకున్నారా అంటూ చర్చించుకోవడం వైసీపీ నేతల వంతైంది. అదే జరిగితే ఫ్యాన్ పార్టీలో మరో సంక్షోభం తప్పదని అంటున్నారు. ఇప్పటికే చాలామంది నేతలు ఆ పార్టీకి గుడ్ బై చెప్పేస్తున్నారు. సభ్యత్వం రద్దయితే మొదటికే ముప్పు వస్తుందని అంటున్నారు.

## సినీ రచయిత పోసాని కృష్ణ మురళిపై
# పోలీసులకు జనసేన ఫిర్యాదు

● వైసీపీ హయాంలో పోసాని ఇష్టంవచ్చినట్టు మాట్లాడారు..
● పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు..
● భవానీపురం పీఎస్‌లో తాజాగా మళ్లీ ఫిర్యాదు..



విజయవాడ సినీ రచయిత, నటుడు, దర్శకుడు, నిర్మాత.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత పోసాని కృష్ణ మురళిపై విజయవాడ పోలీసులకు ఫిర్యాదు చేశారు జనసేన నేతలు.. వైసీపీ హయాంలో పోసాని ఇష్టంవచ్చినట్టు మాట్లాడారని.. అయితే, తాము పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని.. జనసేన అధినేత, ప్రస్తుత డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. ఆయన కుటుంబ సభ్యులను కించపరిచేలా పోసాని మాట్లాడరని మండిపడ్డారు.. సోషల్ మీడియా వేదికగా పోసాని చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం సిగ్గుపడేలా ఉన్నాయన్నారు జనసేన పార్టీ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్..

ఈ సందర్భంగా జనసేన పార్టీ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో వైసీపీ పంచన చెరి సినీ నటుడు పోసాని కృష్ణ మురళి ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు అని ఫైర్ అయ్యారు.. ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఆయన కుటుంబ సభ్యులను కూడా కించపరిచేలా మాట్లాడాడు.. సోషల్ మీడియా వేదికగా ఆయన చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం సిగ్గుపడేలా ఉన్నాయని మండిపడ్డారు. దీనిపై అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు.. ఈ క్రమంలో పోసాని కృష్ణమురళి వ్యాఖ్యలను ఖండిస్తూ ఆయనపై భవానిపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాం.. సోషల్ మీడియాలో పోసాని కృష్ణ మురళి వ్యాఖ్యలు తీసివేయాలని పోలీసులను కోరామన్నారు జనసేన పార్టీ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్.

## యురేనియం తవ్వకాలపై
# టీడీపీ నిజనిర్ధారణ కమిటీ

అమరావతి : యురేనియం తవ్వకాలపై టీడీపీ కీలక నిర్ణయం తీసుకుంది. మంగళవారం నిజనిర్ధారణ కమిటీని ప్రకటించింది. యురేనియం తవ్వకాలు జరుగవు అని.. దీనిపై ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని వెల్లడించింది. అంతేకాదు.. సమస్యను ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం దృష్టికి సైతం తీసుకెళ్లారని తెలిపారు. దేవనకొండ ప్రజలు ఆందోళన చెందొద్దు అని భరోసా ఇచ్చారు. ఇదిలా ఉండగా.. దేవనకొండ మండలం కప్పట్రాళ్ల అటవీ ప్రాంతం లో యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా ప్రజలు ఆందోళనలు చేస్తున్నారు. తక్షణమే కేంద్రం తవ్వకాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు. అన్ని పార్టీలు ఏకమై ఈ తవ్వకాల ఉత్తర్వులు రద్దు చేసేవరకు పోరాడాలని సైతం పిలుపునిచ్చాయి.

## తుళ్లూరు పీఎస్‌లో వర్మపై మరో కేసు నమోదు

గుంటూరుః వివాదాస్పద సినీ దర్శకుడు, రాజకీయ విమర్శకుడు రాంగోపాల్ వర్మపై గుంటూరు జిల్లా తుళ్లూరు పోలీస్ స్టేషన్లో మరో కేసు నమోదైంది. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ పై సోషల్ మీడియాలో అసభ్యంగా పోస్టులు పెట్టారని..టీడీపీ నాయకులు ఫిర్యాదు చేశారు. వర్మపై తగిన చర్యలు తీసుకోవాలంటూ పెదపరిమి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు నూతలపాటి రామారావు తుళ్లూరు పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు. ప్రకాశం జిల్లా మద్దిపాడు పోలీస్ స్టేషన్‌లో రాంగోపాల్ వర్మపై సోమవారం కేసు నమోదైంది. వ్యూహం సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఆయన చేసిన వ్యాఖ్యలపై ఐటీ చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేశారు. వ్యూహం సినిమా ప్రమోషన్ సమయంలో చంద్రబాబు, లోకేశ్, బ్రాహ్మణి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా వర్మ పోస్టు చేశారంటూ.. టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి రామలింగం ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్టు పోలీసులు తెలిపారు. సోషల్ మీడియాలో టీడీపీపై విమర్శలు చేసిన వారిపై కేసులు హాట్ టాపిక్ గా మారాయి. ఇప్పటికే శ్రీరెడ్డి లాంటివాళ్లు బహిరంగ క్షమాపణలు చెప్పారు.

# వైసీపీ ఉక్కిరిబిక్కిరి..

● కూటమి నేత వ్యూహాలతో సామాజిక మాధ్యమ కార్యకర్తలలో ఆందోళనలు ● గత ప్రభుత్వంలో అరెస్టులు, వేధింపులకే పరిమితం ● నేడు టిడిపి యాక్టివిస్టుల సంగతేంటని నిలదీస్తున్నా ఫలితం శూన్యం ● చివరకి కోర్టులను ఆశ్రయించాల్సిన పరిస్థితులలో వైసిపి నేతలు ● సుప్రీంకోర్టు ఇచ్చిన గైడ్ లైన్స్ చూపిస్తోందని చెప్తున్నా వినని పోలీసులు ● గతంలో మీరు చూపిన మార్గదర్శనంలోనే నడుస్తున్నామంటున్న కూటమి నేతలు



అమరావతిః ఏపీలో అసలైన రాజకీయ ఆట మొదలైంది. వైసీపీ అయిదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పుడు ఆ ఆట ఏంటో కాస్తా రుచి చూపించింది. నిజానికి అలాంటి ఆటలు తెలియకా కాదు చేయలేకా కాదు, టీడీపీ అనుభవం ఆ పార్టీ అధినాయకత్వం చాణక్యం చాలా గొప్పవి. అయినా సరే 2014 నుంచి 2019 వరకూ రాని ఉపద్రవం 2024 ఎన్నికల తరువాత వెంటనే వచ్చేసింది అంటే ఇదంతా వైసీపీ చేసుకున్నదే అని అంటారు చాలా మంది. వైసీపీ టచ్ చేసి వదిలేస్తే టోటల్ గా ఆట చూపించేందుకు టీడీపీ కూటమి రెడీ అయింది. వైసీపీ హయాంలో సోషల్ మీడియా యాక్టివిస్టుల మీద కేసులు కట్టారు, అరెస్టులు చేశారు. వారిని ఇబ్బంది పెట్టారు, అయితే ఇది ఒకింత వరకే పరిమితం అయింది. కానీ సోషల్ మీడియా విషయంలో ఒక చట్టం చేయాలని దానిని పదును పెట్టి అసభ్యత అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని శిక్షించాలని టీడీపీ కూటమి ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ క్రమంలో వైసీపీ తరఫున అయిదేళ్ల పాటు సోషల్ మీడియాలో రెచ్చిపోయిన వారిని అందరినీ లిస్ట్ ఔట్ చేసి మరీ అరెస్టులు చేస్తున్నారు. ఏకంగా తవ్వి తీసి మరీ బయట వేస్తున్నారు. అయితే అవతల వైపు కూడా టీడీపీ జనసేన సోషల్ మీడియా యాక్టివిస్టులూ ఏమీ తక్కువ తినలేదు కదా వారి సంగతి ఏమిటి అని వైసీపీకి చెందిన మాజీ మంత్రులు ప్రశ్నిస్తున్నారు. కానీ ఇపుడు అధికారంలో ఉన్నది కూటమి ప్రభుత్వం. వారు రాజకీయ వ్యూహాల ప్రకారం చేస్తారు. అవసరం అనుకుంటే కూటమి వైపు నుంచి కొందరిని అరెస్ట్ చేస్తారు. కానీ మెయిన్ డ్యామేజ్ అయితే వైసీపీకే తగులుతుంది, ఇది వాస్తవం. దాంతో ఇపుడు వైసీపీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. కోర్టులను ఆశ్రయించింది. సుప్రీంకోర్టు ఇచ్చిన గైడ్ లైన్స్ చూపిస్తోంది. ఎదురు దాడి చేస్తోంది. అయినా సరే ఈ అరెస్టులు అయితే ఎక్కడా ఆగడం లేదు, దాంతో వైసీపీ పూర్తిగా ఇబ్బందులు పడుతోంది. ఆఖరుకు రాష్ట్రపతి గవర్నర్ ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని వైసీపీ తన అధికార ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది. ఈ మేరకు ఆ ఇద్దరికీ ఫిర్యాదులు కూడా చేసింది. గడచిన కొద్ది రోజులుగా జరుగుతున్న అరెస్టులతో వైసీపీ క్యాడర్ చెల్లా చెదురు అయిపోయారని ఏకంగా వంద మందికి పైగా వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలు కనిపించకుండా పోయారని ఆ పార్టీ రాష్ట్రపతికి గవర్నర్ కి ఫిర్యాదులు చేసింది. ఏపీలో వాక్ స్వాతంత్రం అన్నది లేకుండా పోయిందని భయానక పరిస్థితులు ఉన్నాయని పేర్కొంది. కస్టడీ పేరుతో జరుగుతున్న నిర్బంధంతో వైసీపీ క్యాడర్ పూర్తిగా ప్రాథమిక హక్కులను కోల్పోతున్నారని కూడా ఫిర్యాదులో పేర్కొంది. ఏపీలో సోషల్ మీడియా క్యాడర్ మీద వందకు పైగా కేసులు నమోదు చేశారు అని వైసీపీ తెలిపింది. ఏకంగా పన్నెండు దాకా హెబియస్ కార్పస్ పిటిషన్లు దాఖలు అయ్యాయంటే పరిస్థితి ఎలా ఉందో ఊహించవచ్చు అని ఆరోపించింది. ఈ అరెస్టులు కేసులలో రాజకీయాలతో సంబంధం లేని విశ్లేషకులు విమర్శకులను కూడా తీసుకుని వస్తున్నారని వెల్లడించింది. ఇక చూస్తే సోషల్ మీడియా కార్యకర్తలపై బీఎన్ఎస్ సెక్షన్ 111(2)ని ప్రయోగిస్తున్నారని ఇది చాల అన్యాయమని పేర్కొంది. ఈ తరహా చర్యల వల్ల రాజ్యాంగ స్వేచ్ఛ ఉండదని, అలాగే సుప్రీంకోర్టు తీర్పులను సైతం పట్టించుకోకుండా ఇవన్నీ చేస్తున్నారు అని రాష్ట్రపతికి గవర్నర్ కి చేసిన ఫిర్యాదులో వైసీపీ పేర్కొంది. ఏపీలో న్యాయాన్ని కాపాడానికి, భావ ప్రకటనా స్వేచ్ఛను రక్షించడానికి రాష్ట్రపతి, గవర్నర్ జోక్యం చేసుకోవాలని అభ్యర్థిస్తున్నామని వైసీపీ ట్వీట్ చేసింది. మొత్తం మీద చూస్తే కేసులు పెద్ద ఎత్తున నమోదు అవుతున్నాయి. ఎన్నడూ లేని విధంగా వైసీపీ క్యాడర్ డీ మోరలైజ్ అవుతోంది. అధినాయకత్వం చివరికి రాజ్యాంగ సంస్థల అధిపతులను జోక్యం చేసుకోమని కోరుతోంది. మరి ఈ విషయంలో ఏమి జరుగుతుందో చూడాల్సి ఉంది. ఏది ఏమైనా రాజకీయాల్లో వికృత క్రీడలకు ఎవరూ తెర తీయకూడదు, అది ఒకరు ఆరంభిస్తే మరొకరు మరింత జోరు చేస్తారు.ఏపీలో అడుగడునా రుజువు అవుతొంది అనిమేధావులు అంటున్నారు.

# 17న తిరుమలలో కార్తీక వనభోజనం



తిరుమలః కార్తీక వనభోజన కార్యక్రమం నవంబరు 17వ తేదీన ఆదివారం తిరుమలలోని గోగర్భం సమీపంలో గల పార్వేటమండపంలో జరుగనుంది. ఈ మేరకు తిరుమల తిరుపతి దేవస్థానం ఓ ప్రకటనలో వెల్లడించింది. 'ఉదయం 8.30 గంటలకు శ్రీ మలయప్పస్వామివారు చిన్న గజ వాహనంపై, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లు పల్లకీపై ఆలయం నుంచి ఊరేగింపుగా బయల్దేరి ఉదయం 10 గంటలకు పార్వేటమండపానికి వేంచేపు చేస్తారు. ఉదయం 11 నుండి 12 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు స్నపనతిరుమంజనం నిర్వహిసారు. ఈ సందర్భంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. ఆ తరువాత కార్తీక వనభోజన కార్యక్రమం నిర్వహిస్తారు'అని తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది.

వనభోజనాల ప్రాశస్త్యం

పవిత్రమైన కార్తీకమాసంలో వనభోజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ప్రకృతి ఒడిలో చెట్ల నడుమ నిర్వహించే ఈ వనభోజనాలకు హిందూ సంప్రదాయంలో విశేష ప్రాధాన్యం ఉంది. కార్తీకమాసం శివుడికి, శ్రీ మహావిష్ణువుకు ఇష్టమైనది. ఈ మాసంలో పవిత్ర స్నానాలు, దానాలు, దీపారాధన, వనభోజనాలు విశేషమైన ఫలితాలను ఇస్తాయని పురాణాల ద్వారా తెలుస్తోంది. కార్తీక మాసంలో ముక్కోటి దేవతలు, ముఖ్యంగా శ్రీ మహావిష్ణువు, శ్రీమహాలక్ష్మితో కలిసి ఉసిరి చెట్టు కింద నివసిస్తారని పురాణాల ద్వారా తెలుస్తోంది. ఉసిరి, తులసి, వేప, రావి, బిల్వ తదితర వృక్షాలను ప్రార్థించడం, పసుపు, కుంకుమ మరియు పుష్పాలతో అలంకరించడం ద్వారా కార్తీకమాసంలో మంచి ఫలితాలు వస్తాయి.

ఆర్జిత సేవలు రద్దు

కార్తీక వనభోజనం కారణంగా శ్రీవారి అలయంలో కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలను టీటీడీ రద్దు చేసింది.

# 13 మంది ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్ట్





తిరుపతి: చిత్తూరు జిల్లా కల్లూరు సమీపంలోని అడవుల్లోకి ఎర్రచందనం కోసం చొరబడుతున్న 13 మందిని అదుపులోకి తీసుకోవడంతో పాటు, వారి నుంచి గొడ్డళ్లు, రంపాలు, రెండు ఆటోలు, ఒక మోటారు సైకిల్ లను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ జి. బాలిరెడ్డి తెలిపారు. టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ జి. బాలిరెడ్డి మార్గనిర్దేశంలో ఆర్ఐ(ఆపరేషన్స్) కే. సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐలు కేఎస్ కే. లింగాధర్, వై. విశ్వనాథ్, స్థానిక అటవీ శాఖ ఎఫ్ బీఓ పీ.శ్రీదేవి బృందం సోమవారం చిత్తూరు జిల్లా ఐరాల అటవీ ప్రాంతానికి చేరుకున్నారని చెప్పారు.

అక్కడ నిషేధిత అటవీ ప్రాంతం వద్ద అడవిలోకి చొరబడేందుకు రెండు ఆటోలు, ఒక మోటారు సైకిల్ పై కొంత మంది వ్యక్తులు దిగారని, వారిని టాస్క్ ఫోర్స్ సిబ్బంది చుట్టుముట్టడంతో కొందరు పారిపోగా, 13 మందిని పట్టుకోగలిగారని వివరించారు. వారి నుంచి 4పిడిలేని ఇనుప గొడ్డళ్లు, బారిస, రంపపు చుట్టలు స్వాధీనం చేసుకున్నారని అన్నారు. వారిలో 10 మంది తమిళనాడు తిరువన్నామలై జిల్లాకు చెందిన వారు కాగా, మరొకరు కల్లకరుచ్చి జిల్లాకు చెందిన వారు, మరో ఇద్దరు చిత్తూరు టవున్‌కి చెందిన వ్యక్తులుగా గుర్తించినట్లు పేర్కొన్నారు. వారిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసులు స్టేషన్‌కు తరలించగా, సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

## డీఎస్సీ పరీక్షల ఉచిత శిక్షణకు
# దరఖాస్తులు ఆహ్వానం

చిత్తూరు: రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు రాబోయే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ సంబంధించి అర్హులైన నిరుద్యోగ బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించేందుకు ఆంధ్రప్రదేశ్ బీసీ స్టడీ సర్కిల్, చిత్తూరు నందు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆ శాఖ జిల్లా ఏడి శ్రీనివాసులు తెలిపారు. అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం లక్ష రూపాయల లోపు ఉండాలని, టిటిసి మరియు టెట్ అర్హత కలిగిన అభ్యర్థులు ఈ శిక్షణకు అర్హులని పేర్కొన్నారు. డీఎస్సీ శిక్షణలో సీట్ల కేటాయింపు ప్రకారం, బీసీలకు 66 శాతం, ఎస్సీలకు 20 శాతం, ఎస్టీలకు 14 శాతం సీట్లు కేటాయించినట్లు వివరించారు. అదనంగా ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 10 శాతం సీట్లు కేటాయించినట్లు తెలిపారు. ఈ శిక్షణ రెండు నెలలు పాటు కొనసాగుతుందని శిక్షణ కాలంలో 75 శాతం హాజరు ఉన్న ప్రతి అభ్యర్థికి నెలకు రూ.1500 స్టైపెండ్, మెటీరియల్ కోసం రూ.1000 అందజేస్తామని తెలిపారు. బీఈడీ పరీక్షల్లో అర్హత పొందిన అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు ప్రొవిజినల్ సర్టిఫికేట్, 10వ తరగతి, ఇంటర్ మరియు డిగ్రీ మార్క్‌లిస్టులు, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం (వార్షిక ఆదాయం రూ.1,00,000/- లోపు మాత్రమే), ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్ మరియు 3 పాస్ పోర్ట్ సైజు ఫొటోలు జతపరచి తమ దరఖాస్తులను ఈ నెల 15వ తేదీ లోపు అందజేయాలని కోరారు.




# మిస్ టీన్ యూనివర్స్‌గా

# ఒడిస్సా అమ్మడు

## దక్షిణాఫ్రికాలోని క్లింబరీ వేదికగా పోటీలు

## విజేతగా నిలచిన భారత్ కు చెందిన తృష్ణా రే

**ఈ ఏడాది మిస్ టీన్ యూనివర్స్ కిరీటాన్ని భారత్కు చెందిన తృష్ణా రే దక్కించుకున్నారు. ఇటీవల దక్షిణాఫ్రికాలోని క్లింబరీ వేదికగా ఈ పోటీలు జరిగాయి. ఇందులో ఈ పోటీలో ప్రపంచం నలుమూలల నుండి పోటీదారులు పాల్గొన్నారు పెరూ, దక్షిణాఫ్రికా, బ్రెజిల్, కెన్యా, పోర్చుగల్, నమీబియా, నెదర్లాండ్స్తో సహా వివిధ దేశాలకు చెందిన మోడళ్లు పాల్గొన్నారు. వీరందరినీ వెనక్కినెట్టి మిస్ టీన్ యూనివర్స్ కిరీటాన్ని 19 ఏళ్ల తృష్ణా రే సొంతం చేసుకున్నారు. పెరూకు చెందిన అన్నే థోర్సెన్, నమీబియాకు చెందిన ప్రెషియస్ ఆండ్రీలు రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. మరిన్ని వివరాలలోకి వెళితే ....**

అంతర్జాతీయ అందాల పోటీల్లో మరోసారి భారతీయ అందం మెరిసింది. దక్షిణాఫ్రికాలోని కింబర్లీలో జరిగిన మిస్ టీన్ యూనివర్స్ 2024 పోటీల్లో భారతీ-య విద్యార్థిని కిరీటం సొంతం చేసింది. ఈ పోటీల్లో భారత్ అమ్మాయి విజేతగా నిలవడం ఇదే మొదటిసారి. నవంబరు 1 నుంచి 9 వరకు జరిగిన ఈ అందాల్లో పోటీల్లో ఒడిశాకు చెందిన తృష్ణ రే విజేతగా నిలిచారని నిర్వాహకులు అధికారిక ఇన్స్టాగ్రామ్లో పోస్ట్ చేశారు. పెరూ, నమీబియా, దక్షిణాఫ్రికా, బ్రెజిల్, కెన్యా, పోర్చుగల్, నెదర్లాండ్స్ సహా పది దేశాల యువతులను ఓడించి.. తృష్ణ రే విజేతగా నిలిచింది. ఈ పోటీల్లో పెరూ టీనేజర్ అన్నే థోర్సేన్, నమీబియాకు చెందిన ప్రీసియస్ ఆండ్రేల నుంచి త్రిషకు గట్టిపోటీ ఎదురయ్యింది. కానీ, చివరకు విజేతగా నిలవడంతో... వారు ఇద్దరూ మొదటి, రెండో రన్నరప్ స్థానాలకు పరిమితమ య్యారు. ఒడిశా మీడియా ప్రకారం.. తృష్ణ రే తండ్రి ఇండియన్ ఆర్మీ అధికారి కల్నల్ దిలీప్ కుమార్ రే, తల్లి రాజశ్రీ రే. ఈమెది ఒడిశా రాష్ట్రం. ప్రస్తుతం భువనేశ్వర్లో కేఐఐటీ యూనివర్సిటీలో ఫ్యాషన్ టెక్నాలజీ చదువుతున్నారు. చిన్నప్పటి నుంచి ఫ్యాషన్పై ఆసక్తి ఉన్న తృష్ణ.. వివిధ పోటీల్లో కిరీటాన్ని కైవసం చేసుకుని తల్లిదండ్రులను గర్వపడేలా చేయాలనే కోరిక. జీవితంలో ఏదైనా పెద్దది చేయాలనే ఆశ తృష్ణను పగలు రాత్రి నిద్రలేకుండా చేసింది. తృష్ణ ఈ లక్ష్యాన్ని చేరుకోవడంలో ఆమె తల్లిదండ్రుల సహకారం అసమానమైనది. ఆమె తల్లిదండ్రులు ఎల్లప్పుడూ ప్రతి విషయంలో ఆమెకు మద్దతు ఇస్తారు. అందుకే ఈ విజయాన్ని సులువుగా అందుకోగలిగింది. నిజానికి ఆమె ఈ విజయం కోసం చాలా కాలం నుండి సన్నాహాలు ప్రారంభించింది మరియు సంకల్పం మరియు కష్టపడి తన లక్ష్యాన్ని సాధించింది. ఇంతలో, ఆమె సాధించినందుకు తృష్ణకు అభినందనలు వెల్లువెత్తాయి. ఆమె తల్లిదండ్రులు కూడా ఇప్పుడు క్లౌడ్ నైన్లో ఉన్నారు మరియు ఆమె విజయానికి గర్వపడుతున్నారు. గతేడాది ఏప్రిల్లో జరిగిన మిస్ టీన్ యూనివర్స్ ఇండియా పోటీల్లో విజేతగా నిలిచిన ఈమె తాజాగా అంతర్జాతీయ వేదికగా జరిగిన పోటీలోనూ విజయం సాధించారు.

### శుభాకాంక్షలు

ఇన్స్టిట్యూట్ వ్యవస్థాపకురాలు డా.అచ్యుత సమంత ఈసందర్భంగా తృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పోటీలకు సంబంధించిన వీడియోను నిర్వాహకులు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయగా.. పలువురు నెటిజన్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఈమె విజయానికి సంబంధించిన విషయాలను కేఐఐటీ ఇన్స్టిట్యూట్ తన అధికారిక వెబ్సైట్లో పోస్ట్ చేసింది. ఈమె గెలుపు దేశానికి గర్వకారణమని అందులో పేర్కొన్నారు. 'ఇది నీ టైమ్' అంటూ ఒకరు.. 'భారత్ ప్రకాశించింది.. భారతదేశం గెలిచింది.. దేశానికి ఇంతటి గౌరవం తెచ్చినందుకు తృష్ణ రేకు ధన్యవాదాలు' అని మరొకరు... 'మన దగ్గర ఇప్పుడు బంగారు, గులాబీ కిరీటాలు ఉన్నాయి.. ఇది ఎంతో గొప్ప సంవత్సరం.. ఈ పోటీల్లో కిరీటాన్ని భారత్ మొదటిసారి గెలిచింది.. ' అని ఇంకొకరు పోస్ట్ చేశారు. ఇక, సోషల్ మీడియాలోనూ ఆమెకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. "ఇది మీ సమయం" అని ఇన్స్టాగ్రామ్లో ఒక వినియోగదారు అన్నారు. "భారతదేశం వచ్చింది, భారతదేశం ప్రకాశించింది, భారతదేశం జయించింది. దేశానికి ఈ గౌరవం తెచ్చినందుకు తృష్ణా రే ధన్యవాదాలు" అని ఫ్యాషన్ డిజైనర్ షైన్ సోనీ అన్నారు.

"మేము ఇప్పుడు భారతదేశానికి బంగారు మరియు గులాబీ కిరీటాలను కలిగి ఉన్నాము. ఏ సంవత్సరం. ఏం ఎన్డి. ఏ అమ్మాయిలు," అని మూడవ వినియోగదారు వ్యాఖ్యానించారు.

సత్య ఎంవిఎస్
హైదరాబాద్




### గత ఏడాది వీసా సమస్య కారణంగా

గత సంవత్సరం కూడా కల్నల్ దిలీప్ కుమార్ రే, రాజశ్రీల కుమార్తె తృష్ణా ఈ పోటీలో పాల్గొనడానికి ప్రయత్నించారని తెలిసిందే. వీసా సమస్య కారణంగా గతేడాది కొలంబియా, డొమినికన్ రిపబ్లిక్లలో జరిగిన పోటీల్లో పాల్గొనలేకపోయారు. అదేవిధంగా, ఆమె వాలీబాల్ మరియు బ్యాడ్మింటన్ వంటి వివిధ క్రీడలలో కూడా తన నైపుణ్యాలను ప్రదర్శించింది. వీసా సమస్యల కారణంగా కొలంబియా మరియు డొమినికన్ రిపబ్లిక్లలో మిస్ రే పోటీలకు దూరమైనందున ఈ విజయం ప్రత్యేకమైనదని పేర్కొంది. తృష్ణ తన పాదాలకు గాయం అయినప్పటికీ, చివరిసారి ర్యాంప్ వాక్లో అగ్రస్థానంలో నిలిచింది. ఆమె బ్యూటీ విత్ బ్రెయిన్, బెస్ట్ స్పీచ్ మరియు మిస్ టీన్ ఇండియా ఈస్ట్ కూడా గెలుచుకుంది. తన కఠోర శ్రమ, చదువు, పట్టుదలతో ఈ అంతర్జాతీయ విజయాన్ని సాధించి తన సత్తా చాటి నట్టు ఆమె మిత్రులు చెప్తున్నారు.





# తొలి టెస్టుకు కెప్టెన్ బుమ్రా ?

ముంబయి: ఆస్ట్రేలియాతో తొలి టెస్టుకు కెప్టెన్ రోహిత్ శర్మ అందుబాటులో లేకుంటే జస్ప్రీత్ బుమ్రా నాయకత్వ బాధ్యతలు చేపడతాడని కోచ్ గౌతమ్ గంభీర్ తెలిపాడు. అంతేకాక రోహిత్ స్థానంలో కేఎల్ రాహుల్ ఓపెనింగ్ చేసే అవకాశాలున్నట్లు అతను చెప్పాడు. బోర్డర్-గా వస్కర్ ట్రోఫీలో భాగంగా ఈ నెల 22న తొలి టెస్టు ఆరంభం కానుంది. అదే సమయంలో తన భార్య రెండో బిడ్డకు జన్మనిచ్చే అవకాశాలుండడంతో రోహిత్ ఈ మ్యాచ్లో ఆడడం అనుమానంగా మారింది. ఈ నేపథ్యంలో గంభీర్ మాట్లాడుతూ.. "రోహిత్ అందుబాటులో ఉండేది లేనిది స్పష్టత లేదు. ఏదైనా తర్వాత తెలుస్తుంది. అతను ఆడతాడనే ఆశతోనే ఉన్నాం. బుమ్రా వైస్కెప్టెన్ కాబట్టి రోహిత్ అందుబాటులో లేకుంటే అతనే పెర్త్లో జట్టును నడిపిస్తాడు. ఓపెనింగ్ కోసం ఈశ్వరన్, కేఎల్ రాహుల్ల రూపంలో ప్రత్యామ్నాయాలు ఉన్నాయి. మ్యాచ్ సమయానికి తుది నిర్ణయం తీసుకుంటాం.అనుభవం, నాణ్యతను బట్టి ఆటగాడిని ఎంచుకుంటాం. రాహుల్ టాప్ ఆర్డర్లోనే కాక మిడిల్లోనూ ఆడగలడు. ఓపెనింగ్ చేయడంతో పాటు ఆరో స్థానంలోనూ ఆడగల రాహుల్ లాంటి ఆటగాళ్లు ఎన్ని జట్లలో ఏంటారు? రోహిత్ అందుబాటులో లేని పక్షంలో రాహుల్ ఓపెనింగ్ చేయడానికి అవకాశముంది" అని గంభీర్ అన్నాడు.రికీ.. మీ జట్టు సంగతి చూస్కో: విరాట్ కోహ్లి ఫామ్ గురించి ఆస్ట్రేలియా దిగ్గజ ఆటగాడు రికీ పాంటింగ్ చేసిన వ్యాఖ్యలపై గంభీర్ తీవ్రంగా స్పందించాడు. రికీ ఆస్ట్రేలియా క్రికెట్కు పరిమితమైతే మంచిదన్నాడు. కోహ్లి గత అయిదేళ్లలో రెండు సెంచరీలే చేసినట్లు చదివి ఆశ్చర్యపోయానని.. అదే నిజమైతే ఆందోళన కలిగించే విషయమే అని.. మరే టాప్ ఆర్డర్ బ్యాటర్ ఇలాంటి గణాంకాలతో ఉండడేమో అని పాంటింగ్ ఇటీవల వ్యాఖ్యానించాడు. దీనిపై గంభీర్ స్పందిస్తూ.. "పాంటింగ్కు భారత క్రికెట్తో ఏం పని? అతను ఆస్ట్రేలియా క్రికెట్ గురించి ఆలోచించాలి. కోహ్లి, రోహిత్ల విషయంలో నాకు ఎలాంటి ఆందోళనా లేదు. వాళ్లిద్దరూ రాబోయే రోజుల్లో ఎంతో సాధిస్తారని చెప్పాడు.

# ఆస్ట్రేలియాలో జోరుగా టీమిండియా ప్రాక్టీస్

## బోర్డర్-గావస్కర్ ట్రోఫీ కోసం ఆసీస్ చేరుకున్న భారత్



మెల్ బోర్న్: దేశంలో కివీస్తో జరిగిన మూడు టెస్టుల సిరీస్లో వైట్వాష్కు గురైన టీమ్ఇండియా... మరో కీలక సమరానికి సిద్ధమవుతోంది. నవంబర్ 22 నుంచి ప్రతిష్ఠాత్మక బోర్డర్-గావస్కర్ ట్రోఫీ ప్రారంభంకానుంది. ఇప్పటికే భారత జట్టు ఆస్ట్రేలియాకు చేరుకుంది. ఈ ఐదు టెస్టుల సిరీస్కు ముందు ఆస్ట్రేలియాలో భారత్ ఒక్క ప్రాక్టీస్ మ్యాచ్ కూడా ఆడట్లేదు. భారత్ 'ఏ'తో టీమ్ఇండియా ఇంట్రా స్క్వాడ్ మ్యాచ్ ఆడాల్సింది. కానీ, కివీస్ చేతిలో టెస్టు కోల్పోయిన తర్వాత ఈ మ్యాచ్ను రద్దు చేశారు. ఈ సిరీస్ ఎలాగైనా కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ఉన్న టీమ్ఇండియా సన్నాహాలు ప్రారంభించింది.

పెర్త్లోని పాత టెస్ట్ వేదిక అయిన మైదానంలో భారత జట్టు సీక్రెట్ క్యాంప్ ఏర్పాటు చేసుకుని సిరీస్కు సన్నద్ధమవుతున్నట్లు ఆస్ట్రేలియా మీడియా తెలిపింది. ప్రాక్టీస్ సెషన్స్ పాల్గొన్నప్పుడు బయటి వ్యక్తులు ఫొటోలు, వీడియోలు తీయకుండా ఉండేందుకు నెట్స్లో ప్రాక్టీస్ చేస్తున్న ఏరియాను కవర్ చేశారు. సిబ్బంది మొబైల్స్ను వాడకుండా ఆంక్షలు విధించారు. అయినా, కొంతమంది చాటుగా భారత ఆటగాళ్లు సాధన చేస్తున్న ప్రాంతానికి వెళ్లి వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారు. ఫస్ట్ బ్యాటింగ్ సెషన్లో విరాట్ కోహ్లీ పాల్గొనలేదు. యశస్వి జైస్వాల్, రిషభ్ పంత్ సాధన చేశారు. వీరిద్దరూ కొన్ని పెద్ద షాట్లు ఆడగా.. జైస్వాల్ కొట్టిన ఓ షాట్కు బంతి పక్కనే ఉన్న రహదారిపై పడింది.

**తొలి టెస్టుకు బౌన్సీ పిచ్** : పెర్త్లోని ఆప్టస్ స్టేడియం తొలి టెస్టుకు వేదిక కానుంది. ఈ మ్యాచ్కు ఎప్పటిలానే సంప్రదాయ బౌన్సీ పిచ్ను రూపొందించినట్లు ఆప్టస్ స్టేడియం హెడ్ క్యూరేటర్ ఐజాక్ మెక్డొనాల్డ్ తెలిపారు. ప్రస్తుతం భారత జట్టు సాధన చేస్తున్న మైదానంలోని పిచ్లు పేస్, బౌన్స్కు అనుకూలిస్తాయి.

**'ఆస్ట్రేలియాలో భారత్ హ్యాట్రిక్ సాధిస్తుంది':** టీమ్ఇండియా ఈ సారి కూడా బోర్డర్-గావస్కర్ ట్రోఫీ సాధించి ఆస్ట్రేలియాలో హ్యాట్రిక్ సాధిస్తుందని భారత మాజీ చీఫ్ సెలక్టర్ చేతన్ శర్మ ధీమా వ్యక్తం చేశాడు. బోర్డర్- గావస్కర్ ట్రోఫీలో గత నాలుగు సిరీస్లో టీమ్ఇండియా నే వరుసగా విజేతగా నిలిచింది. ఇందులో రెండు సిరీస్లో ఆసీస్ను వారి సొంత గడ్డపైనే ఓడించడం విశేషం."భారత్ ఆస్ట్రేలియాలో వారిపై విజయం సాధిస్తుందని నాకు 100 శాతం నమ్మకం ఉంది. రోహిత్ కెప్టెన్సీలో ఆస్ట్రేలియాలో హ్యాట్రిక్ సాధిస్తాం. ఇప్పటికే సొంతగడ్డపై ఆస్ట్రేలియా రెండు సార్లు ఓడింది. ఇప్పుడు ఒత్తిడి ఉండేది భారత్పై కాదు ఆసీస్పై" అని చేతన్ శర్మ వివరించాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఎప్పుడూ ఫామ్ కోల్పోరని, వీరిద్దరూ ఆస్ట్రేలియాతో టెస్టుల్లో చెలరేగి ఆడతారని చేతన్ శర్మ విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఛాంపియన్స్ ట్రోఫీకి పాక్ దూరం?



కేప్ టౌన్: ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఆతిథ్య హక్కులను పాకిస్థాన్ దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే మ్యాచ్ల నిర్వహణకు మూడు స్టేడియాల్లో ఆధునికీకరణ పనులు చేపడుతోంది. అయితే, పాకిస్థాన్కు వెళ్లి టోర్నీలో ఆడేందుకు భారత జట్టు సిద్ధంగా లేదు. టోర్నమెంట్ను హైబ్రిడ్ మోడల్లో నిర్వహిస్తేనే పాల్గొంటామని భారత్ ఐసీసీకి తేల్చి చెప్పింది. భారత్ ఆడే మ్యాచ్లను యూఏఈలో నిర్వహించాలని పాక్ క్రికెట్ బోర్డు ని ఐసీసీ కోరింది. కానీ, ఈ ప్రతిపాదనకు పీసీబీ అంగీకరించలేదట. తమ ఆతిథ్య హక్కులను తగ్గిస్తే ఏకంగా టోర్నీని వీడాలని పాక్ నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇరు దేశాల మధ్య వివాదాలు పరిష్కారమయ్యే వరకు.. భారత్లో జరిగే మరే ఇతర ఐసీసీ ఈవెంట్లలోనూ పాల్గొనకూడదని పాక్ భావిస్తోందట. 2036 ఒలింపిక్స్ నిర్వహణకు తమ ఆసక్తిని తెలియజేస్తూ ఐఓసీ భవిష్యత్ ఆతిథ్య కమిషన్కు భారత్ లేఖ ఇచ్చింది. అయితే పాకిస్థాన్ ఇందుకు వ్యతిరేకంగా లాబీయింగ్ చేయాలనుకుంటుందని పాక్ మీడియాలో కథనాలు వస్తున్నాయి.

ఒకవేళ పీసీబీ ఇలాగే మొండిగా వ్యవహరించి హైబ్రిడ్ మోడల్కు అంగీకరించకపోతే టోర్నీ మొత్తాన్ని సౌతాఫ్రికాలో నిర్వహించే అవకాశమున్నట్లు సమాచారం. "ప్రస్తుతం హైబ్రిడ్ మోడల్ విధానంలో ఛాంపియన్స్ ట్రోఫీని నిర్వహించడంపై ఎలాంటి చర్చలు జరగలేదు. మొత్తం పరిస్థితిని పీసీబీ అంచనా వేస్తోంది. తదుపరి ఏం చేయాలనే దానిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ వ్యవహారంపై పాక్ ప్రభుత్వం, బోర్డు చర్చలు జరుపుతోంది. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా బోర్డు పనిచేస్తుంది" అని పీసీబీ అధికారి ఒకరు తెలిపారు.

**'అలా జరిగితే పాక్కు రెండు పాయింట్లు కేటాయించాలి':** హైబ్రిడ్ మోడల్లో టోర్నీ జరిగి భారత్, పాకిస్థాన్ ఒకే గ్రూప్లో ఉంటే పాక్కు రెండు పాయింట్లు కేటాయించాలని ఆ దేశ మాజీ క్రికెటర్ బసిత్ అలీ డిమాండ్ చేశాడు. 1996 ప్రపంచకప్లో భద్రతా కారణాల దృష్ట్యా వెస్టిండీస్, ఆస్ట్రేలియా తమ మ్యాచ్లను శ్రీలంకలో ఆడటానికి నిరాకరించాయి. దీంతో శ్రీలంకకు నాలుగు పాయింట్లు కేటాయించిన విషయాన్ని బసిత్ అలీ గుర్తు చేశాడు. "1996 ప్రపంచకప్లో వెస్టిండీస్, ఆస్ట్రేలియా శ్రీలంకకు వెళ్లలేదు. దీంతో లంకకు నాలుగు పాయింట్లు ఇచ్చిన విషయం గుర్తుందా? భారత్, పాకిస్థాన్లను వేర్వేరు గ్రూప్లలో ఉంచడానికి ప్రయత్నిస్తే ఐసీసీ తిరస్కరిస్తుంది. పాకిస్థాన్, భారత్ ఎప్పుడూ ఒకే గ్రూప్లో ఉంటాయి. ఎందుకంటే డబ్బు కోసం. టోర్నీ హైబ్రిడ్ మోడల్లో జరిగితే టీమ్ఇండియా పాకిస్థాన్కు రాదు. కాబట్టి.. పాకిస్థాన్కు కూడా రెండు పాయింట్లు ఇవ్వాల్సిందే. గతంలోనూ అదే జరిగింది. ఇప్పుడు అదే చేయండి. ఛాంపియన్స్ ట్రోఫీ ఆతిథ్యం విషయంలో పాకిస్థాన్ కఠినంగా ఉండాలి. టోర్నీ పాక్లో జరిగేలా పట్టుబట్టాలి. టోర్నమెంట్ను వేరే దేశంలో నిర్వహిస్తే పాక్ ఆడకూడదు. అలా చేస్తే పాకిస్థాన్పై నిషేధం విధించాలని కొందరు అంటున్నారు. దమ్ముంటే ఆ పని చేయండి. మీకు నిద్ర కూడా పట్టదు" అని బసిత్ అలీ తన యూట్యూబ్ ఛానల్లో అన్నాడు.

**స్వేచ్ఛ కోరుకున్నా:** ఐపీఎల్లో లఖ్నవూ సూపర్ జెయింట్స్ జట్టును వీడటంపై కేఎల్ రాహుల్ మౌనాన్ని వీడాడు. తాను స్వేచ్ఛ కోరుకున్నట్లు రాహుల్ తెలిపాడు. "కొత్తగా ప్రారంభించాలని అనుకున్నా. కొత్త అవకాశాల్ని అన్వేషించాలని భావించా. నాకు స్వేచ్ఛ దొరికే దగ్గర ఆడాలని కోరుకున్నా. కొన్నిసార్లు దూరంగా వెళితే మనకు కావాల్సింది దొరుకుతుంది. నా సామర్థ్యమేమిటో నాకు తెలుసు.

## జురెల్ను తుది జట్టులోకి తీసుకోవాలి

### టీమిండియా ఆసీస్ మాజీ కెప్టెన్ సూచన



పెర్త్: ఆస్ట్రేలియా, భారత్ జట్ల మధ్య జరగనున్న బోర్డర్-గావస్కర్ ట్రోఫీ ప్రారంభానికి సమయం దగ్గరపడింది. నవంబర్ 22 నుంచే ఈ ఐదు టెస్టుల సిరీస్ మొదలవునుంది. ఇప్పటికే భారత జట్టు ఆస్ట్రేలియాకు చేరుకుంది. పెర్త్ వేదికగా జరిగే తొలి టెస్టు ఆసీస్ తుది జట్టును ప్రకటించింది. తుది జట్టులో ఎవరుంటారనేది టీమ్ఇండియా ఇంకా వెల్లడించలేదు. ఈ నేపథ్యంలో భారత జట్టు యజమాన్యానికి ఆసీస్ మాజీ కెప్టెన్ టిమ్ పైన్ ఓ సూచన చేశాడు. యువ వికెట్కీపర్ ధ్రువ్ జురెల్ ను తుది జట్టులోకి తీసుకోవాలన్నాడు. ఇప్పటికే భారత్ తరఫున ఆడిన జురెల్.. ఇటీవల భారత్ 'ఏ' తరఫున ఆస్ట్రేలియా 'ఏ'పై రాణించాడు. నాలుగు రోజుల రెండో అనధికార టెస్టులో కీలక ఆటగాళ్లు విఫలం కాగా.. జురెల్ రెండు ఇన్నింగ్స్లో 80, 60 పరుగులు చేసి ఆకట్టుకున్నాడు. "భారతదేశం తరఫున కొన్ని టెస్ట్ మ్యాచ్లలో వికెట్ కీపింగ్ చేసిన వ్యక్తి ఉన్నాడు. అతను ఆడిన మూడు టెస్టుల్లో సగటు 63. అతని పేరు ధ్రువ్ జురెల్. అతను బ్యాటింగ్ చేయడం చూస్తుంటే సుదీర్ఘ ఫార్మాట్లో ఆడే నైపుణ్యాన్ని కలిగి ఉన్నాడని అర్థమైంది. జురెల్ను వికెట్కీపింగ్ బ్యాకప్ కోసం తీసుకొని ఉండొచ్చు. కానీ, అతను ఈ సిరీస్లో ఆడకపోతే నేను ఆశ్చర్యపోతాను. ఈ పర్యటనలో అతను తన సహచరులందరి కంటే క్లాస్గా కనిపించాడు. చాలామంది ఆటగాళ్లు మా పరిస్థితులకు అలవాటు పడలేకపోతున్నారు. జురెల్ మాత్రం బాగా ఆడుతున్నాడు. పేస్, బౌన్స్ను సమర్థవంతంగా ఎదుర్కొన్నాడు. అతను చాలామంది ఆస్ట్రేలియా అభిమానులను ఆకట్టుకుంటాడని భావిస్తున్నా. ఆసీస్ బౌలర్లు అతడితో జాగ్రత్తగా ఉండాలి" అని టిమ్ పైన్ వివరించాడు.. 23 ఏళ్ల ధ్రువ్ జురెల్ ఈ ఏడాది ఆరంభంలో ఇంగ్లాండ్తో జరిగిన ఐదు టెస్టుల సిరీస్లో అరంగేట్రం చేశాడు. రాజ్కోట్ వేదికగా జరిగిన మూడో టెస్టులో 46 పరుగులు చేశాడు. రాంచీలో జరిగిన తర్వాతి టెస్టులో తొలి ఇన్నింగ్స్లో (90), రెండో ఇన్నింగ్స్లో (39లి) పరుగులతో భారత్ విజయంలో కీలకపాత్ర పోషించాడు.

## బౌలింగ్ శైలి మార్చిన వరుణ్ చక్రవర్తి



గెబేహా: వరుణ్ చక్రవర్తి.. ఐపీఎల్లో అత్యుత్తమ ప్రదర్శనతో మిస్టరీ స్పిన్నర్గా పేరు తెచ్చుకుని 2021లోనే అంతర్జాతీయ అరంగేట్రం చేసిన ఆటగాడు. కానీ టీమ్ఇండియా తరఫున అంచనాలను అందుకోలేక చతికిలపడ్డాడు. శ్రీలంకతో అరంగేట్ర టీ20 సిరీస్లో రెండు వికెట్లే పడగొట్టాడు. అదే ఏడాది టీ20 ప్రపంచకప్లో ఒక్క వికెట్టూ తీయలేకపోయాడు. దీంతో జట్టులో చోటు గల్లంతైంది. మూడేళ్లు గడిచిపోయాయి. కట్ చేస్తే.. ఇప్పుడు భారత టీ20 జట్టులో కీలక స్పిన్నర్గా మారాడు. వరుసగా ఐపీఎల్ రెండు సీజన్లలో సత్తాచాటి ఈ ఏడాది అక్టోబర్లో బంగ్లాదేశ్తో సిరీస్తో పునరాగమనం చేసిన అతను.. ఇప్పుడు సఫారీ గడ్డపై సంచలన ప్రదర్శనతో సాగుతున్నాడు. రెండో టీ20లో భారత్ ఓడినప్పటికీ తన కెరీర్లో అత్యుత్తమ ప్రదర్శన (5/17)తో వరుణ్ అదరగొట్టాడు. అతని బంతులకు స్టంప్స్ ఎగిరిపోయి.. దక్షిణాఫ్రికా బ్యాటర్లు పెవిలియన్ చేరుతుంటే భారత అభిమానులకు భలే కిక్ వచ్చింది. మరి ఒకప్పటితో పోలిస్తే 33 ఏళ్ల ఈ తమిళనాడు ఆటగాడి బౌలింగ్లో ఏం మారిందనే ప్రశ్నకు.. వరుణ్ సమాధానం చెప్పాడు. "అంతర్జాతీయ స్థాయిలో విఫలమవుతుండటంతో నా బౌలింగ్ వీడియోలను మళ్లీ పరిశీలించా. సైడ్ స్పిన్ వేస్తున్నానని, అది అత్యున్నత స్థాయిలో పనిచేయడం లేదని తెలుసుకున్నా. ఆ తర్వాత నా బౌలింగ్ను పూర్తిగా మార్చుకున్నా. అందుకు రెండేళ్లు పట్టింది. తిరిగి స్థానిక లీగ్లో, ఐపీఎల్లో కొత్తగా బౌలింగ్ చేయడం మొదలెట్టా. అక్కడ ఫలితాలు వచ్చాయి. ఇప్పుడు అంతర్జాతీయ మ్యాచ్లోనూ రాణిస్తున్నా. నిలకడ, ఓవర్ స్పిన్తో అయిదు వికెట్ల ఘనత దక్కింది. ఓవర్స్పిన్కు పిచ్ నుంచి సహకారం లభిస్తుంది. ఇలాగే బౌలింగ్ చేస్తూ, జట్టు విజయాల్లో భాగమవుతాననే నమ్మకంతో ఉన్నా. గత మూడేళ్లు ఎంతో కఠినంగా గడిచాయి. అప్పుడు ఎక్కువగా క్రికెట్ ఆడాలనుకున్నా. దేశవాళీ లీగ్ (తమిళనాడు ప్రీమియర్ లీగ్)లో ఎక్కువ మ్యాచ్లాడా. నా బౌలింగ్ను అర్థం చేసుకునేందుకు ఇది ఉపయోగపడింది" అని వరుణ్ చెప్పాడు. కోల్కతా నైట్రైడర్స్ తరఫున ఐపీఎల్లో ఆడే వరుణ్.. గత రెండు సీజన్లలో వరుసగా 20, 21 వికెట్లు తీశాడు. ఈ సీజన్లో జట్టు టైటిల్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. అప్పుడా జట్టు మెంటార్గా ఉన్న గంభీర్ ఆ తర్వాత టీమ్ఇండియా కోచ్ పదవిని చేపట్టిన సంగతి తెలిసిందే. "బంగ్లాదేశ్తో సిరీస్కు గంభీర్ కోచ్. మేం చాలా మాట్లాడుకున్నాం. అతను నా పాత్రపై స్పష్టతనిచ్చాడు. 30-40 పరుగులిచ్చినా ఫర్వాలేదు కానీ వికెట్లు తీయాలని చెప్పాడు" అని వరుణ్ పేర్కొన్నాడు. "దక్షిణాఫ్రికాతో మ్యాచ్లో ఇన్నింగ్స్ విరామంలో ఫలితం గురించి పట్టించుకోకుండా ఉత్తమ ప్రదర్శన చేద్దామని సూర్యకుమార్ చెప్పాడు. మేం అందుకే ప్రయత్నించాం. తక్కువ స్కోరు ఉన్నప్పుడు దూకుడుగానే ఆడాలి. వికెట్లు తీస్తేనే గెలుస్తాం. తర్వాతి రెండు మ్యాచ్లోనూ మా దృక్పథం ఇలాగే ఉంటుంది. బలమైన బ్యాటింగ్ లైనప్ ఉన్న దక్షిణాఫ్రికాతో మాకు సవాలు తప్పదని ముందే తెలుసు. అలాంటి జట్టుపై ఉత్తమ ప్రదర్శన చేయడంతో మరింత మెరుగ్గా రాణించాలనే స్ఫూర్తి కలిగింది" అని వరుణ్ వెల్లడించాడు.

## ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ శుభారంభం

### మలేసియాను చిత్తుచేసిన డిఫెండింగ్ ఛాంపియన్



రాజ్ గిర్ (బీహార్): మహిళల ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీని డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ ఘనంగా మొదలెట్టింది. సోమవారం తొలి మ్యాచ్లో ఆ జట్టు 4-0 తేడాతో మలేసియాను చిత్తుచేసింది. సంగీత (8వ, 55వ నిమిషాల్లో) రెండు గోల్స్తో సత్తాచాటగా.. ప్రీతి దూబె (43వ), ఉదిత (44వ) చెరోసారి బంతిని గోల్పోస్టులోకి పంపించారు. ఆరంభంలో మలేసియా కాస్త జోరు ప్రదర్శించింది. అయిదో నిమిషంలోనే ఆ జట్టు పెనాల్టీ కార్నర్ (పీసీ) దక్కినా.. మన రక్షణశ్రేణి బలంగా నిలబడి గోల్ కాకుండా అడ్డుకుంది. అక్కడి నుంచి భారత్ వేగం పెంచింది. దాడులను ఉద్ధృతం చేసింది. రెండు నిమిషాల వ్యవధిలోనే టీమ్ఇండియాకు రెండు పీసీలు దక్కగా.. రెండోదాన్ని సద్వినియోగం చేసిన సంగీత జట్టు ఖాతా తెరిచింది. కానీ ఆ తర్వాత మరో గోల్ చేసేందుకు భారత్కు బాగానే సమయం పట్టింది. మధ్యలో పీసీలు, ఇతర గోల్ ప్రయత్నాలు విఫలమయ్యాయి. మూడో క్వార్టర్ చివర్లో బంతిని గోల్పోస్టులోకి పంపిన ప్రీతి ఆధిక్యాన్ని రెట్టింపు చేసింది. ఆ వెంటనే పీసీని ఉదిత గోల్గా మలచింది. ఆఖర్లో సంగీత అద్భుతమైన ఫీల్డ్ గోల్తో భారత్కు అదిరే ముగింపునిచ్చింది. భారత్ మంగళవారం తర్వాతి మ్యాచ్లో దక్షిణ కొరియాతో తలపడుతుంది.

# పాకిస్థాన్ ఎందుకు రావట్లేదు

### సూర్యకుమార్ ను ప్రశ్నించిన అభిమాని

కరాచీ: ప్రస్తుతం క్రీడావర్గాల్లో ఛాంపియన్స్ ట్రోఫీ అంశం చర్చనీయాంశంగా మారింది. ఆతిథ్య హక్కులను దక్కించుకున్న పాకిస్థాన్ టోర్నీ నిర్వహణకు ఏర్పాట్లలో నిమగ్నమైంది. అయితే, టోర్నమెంట్ను పాక్ నిర్వహిస్తే తమ జట్టును అక్కడికి పంపబోమని బీసీసీఐ ఐసీసీకి తేల్చిచెప్పింది. ఆటగాళ్ల భద్రతను దృష్టిలోఉంచుకొని చాలా ఏళ్లుగా టీమ్ఇండియా పాక్ పర్యటనకు వెళ్లట్లేదు. భారత్ తన వైఖరిని స్పష్టంచేయడంతో టోర్నీని హైబ్రిడ్ మోడల్లో జరపాలని ఐసీసీ.. పాక్ క్రికెట్ బోర్డును కోరింది. హైబ్రిడ్ విధానంలో భారత్ మ్యాచ్లను యూఏఈలో నిర్వహించాలనే ప్రతిపాదనను ఐసీసీ.. పీసీబీ ముందుంచినట్లు సమాచారం. హైబ్రిడ్ మోడల్లో జరిగినా ఆతిథ్య ఫీజును పూర్తిగా చెల్లిస్తామని ఐసీసీ చెప్పినట్లు తెలుస్తోంది. పాక్ మాత్రం అందుకు నిరాకరిస్తున్నట్లు సమాచారం. అయితే, ఈ వ్యవహారం గురించి టీ20 సిరీస్ కోసం సౌతాఫ్రికా పర్యటనలో ఉన్న సూర్యకుమార్యాదవ్కు ఓ ప్రశ్న ఎదురైంది. సూర్యకుమార్ యాదవ్, రింకుసింగ్ తదితర ఆటగాళ్లతో కలిసి బయటకు వెళ్లాడు. ఈక్రమంలో పాక్కు చెందిన ఓ అభిమాని ఛాంపియన్స్ ట్రోఫీ అంశాన్ని ప్రస్తావిస్తూ "మీరు పాకిస్థాన్కు ఎందుకు రావడం లేదో చెప్పండి" అని సూర్యకుమార్ను ప్రశ్నించాడు. దానికి సూర్య.. "బ్రదర్.. ఈ విషయం ఆటగాళ్ల చేతుల్లో లేదు" అని సమాధానమిచ్చాడు. మూడో మ్యాచ్ బుధవారం (నవంబర్ 13) జరగనుంది.




## భారత్కు వ్యతిరేకంగా ఐఓసీకి పాక్ లేఖ ?



న్యూఢిల్లీ: ఛాంపియన్స్ ట్రోఫీ వన్డే క్రికెట్ టోర్నీలో ఆడేందుకు రోహిత్ సేన పాకిస్థాన్ వెళ్లడంలేదని భారత్ స్పష్టంజేసింది. ఈమేరకు తమ నిర్ణయాన్ని అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ)కి ఇప్పటికే తెలియజేసింది. భారత్ నిర్ణయాన్ని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ)కి ఐసీసీ వివరించింది కూడా. అయితే.. భారత్ ఈ నిర్ణయం..రెండు దేశాల ఇతర క్రీడా సంబంధాలపైనా తీవ్రంగా పడే అవకాశం కనిపిస్తోంది. 2036 ఒలింపిక్స్ ఆతిథ్యం భారత్కు దక్కకుండా ఉండాలని పాకిస్థాన్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఛాంపియన్స్ ట్రోఫీకి తమ దేశం వచ్చేందుకు నిరాకరించడంతో భారత్ ఒలింపిక్ బిడ్ను వ్యతిరేకించాలని పాకిస్థాన్ భావిస్తున్నట్టు తెలిసింది. 2036 ఒలింపిక్స్కు బిడ్ వేయాలని నిర్ణయించు కున్నామంటూ భారత్ ఆసక్తి వ్యక్తీకరణ లేఖను అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ)కి ఇటీవల అందజేసిన సంగతి తెలిసిందే. 'క్రీడా పోటీలను భారత్ రాజకీయం చేసింది' అనే కోణంలో భారత్ వ్యతిరేకంగా ఐఓసీకి లేఖ రాయాలని నిర్ణయించినట్టు సమాచారం. అంతేకాదు..భారత్ బిడ్కు వ్యతిరేకంగా ప్రచారం చేయాలని కూడా పాకిస్థాన్ భావిస్తున్నట్టు తెలిసింది.

**పాకిస్థాన్ ఆటగాళ్లకు వీసా నిరాకరించిన భారత్**

ఢిల్లీ: ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఆతిథ్య హక్కులు పాకిస్థాన్ దక్కించుకున్న సంగతి తెలిసిందే. టోర్నీ పాక్లో జరిగితే తమ జట్టును అక్కడికి పంపబోమని బీసీసీఐ.. ఐసీసీకి తేల్చిచెప్పింది. ఈ విషయాన్ని ఐసీసీ.. పీసీబీకి తెలియజేసింది. టోర్నీని హైబ్రిడ్ మోడల్లో జరిగేలా అంగీకరించాలని కోరింది. దీనిపై పాక్ ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. ఈ వ్యవహారం కొనసాగుతున్నవేళ.. భారత్ కీలక నిర్ణయం తీసుకుంది. రాబోయే ఆసియా కప్ యూత్ స్క్రాబుల్ ఛాంపియన్షిప్, దిల్లీ కప్ టోర్నమెంట్ల కోసం చాలా మంది పాకిస్థాన్ ఆటగాళ్లకు వీసాలు ఇచ్చేందుకు భారత హైకమిషన్ నిరాకరించింది. తాజాగా ఆటగాళ్లకు వీసాలు జారీ చేయబోమని ప్రకటించింది.

# ఆస్ట్రేలియా మీడియాలో టీమిండియా మేనియా




## విరాట్ కోహ్లీ, యశస్వి జైస్వాల్ పై ప్రశంసల జల్లు

పెర్త్: నవంబర్ 22 నుంచి ఆస్ట్రేలియా, భారత్ మధ్య బోర్డర్-గావస్కర్ ట్రోఫీ ప్రారంభం కానుంది. ఈ సిరీస్ కోసం విరాట్ కోహ్లీ ముందుగానే ఆస్ట్రేలియాలో అడుగుపెట్టాడు. ఆదివారమే ఈ స్టార్ బ్యాటర్ పెర్త్ చేరుకున్నాడు. స్వదేశంలో న్యూజిలాండ్తో జరిగిన సిరీస్లో దారుణంగా విఫలమైన అతడు.. ఆసీస్పై రాణించాలనే పట్టుదలతో ఉన్నాడు. టీమ్ఇండియా యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ కూడా ఆస్ట్రేలియాకు చేరుకున్నాడు. కొంతకాలంగా ఈ యువ ఆటగాడు టెస్టుల్లో నిలకడగా ఆడుతున్న సంగతి తెలిసిందే. ఆసీస్తో జరిగే సిరీస్ లో అతడిపై భారీ అంచనాలున్నాయి. మరోవైపు, కోహ్లీ, యశస్వి జైస్వాల్ ను ఆస్ట్రేలియా మీడియా ప్రశంసలతో ముంచెత్తుతోంది. వీరిద్దరిని హైలైట్ చేస్తూ పలు పత్రికలు వార్తా కథనాలు ప్రచురించాయి. 'ది డైలీ టెలిగ్రాఫ్' వార్తా పత్రిక కోహ్లీ నిలబడి ఉన్న ఫొటోను ఫ్రంట్ కవర్ పేజీలో ప్రచురించింది. ఏ ఫార్మాట్లో ఎన్ని మ్యాచ్లు ఆడాడు, ఎన్ని పరుగులు, సెంచరీలు చేశాడు, సగటు ఎంత? అనే వివరాలను పొందుపర్చింది. అదే వార్తా పత్రిక గతంలో యశస్వి జైస్వాల్ను సెంచరీ చేసిన ఫొటోను ప్రచురించి 'కొత్త రాజు' అనే అర్థం వచ్చేలా హెడ్డింగ్ పెట్టింది. దీనికి హిందీ, పంజాబీ భాషలోనూ ఫాంట్లను జోడించింది. దీనికి సంబంధించిన చిత్రాలను భారత క్రీడాభిమానులు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేస్తూ ఖుషీ అవుతున్నారు. టీమ్ఇండియాకు బోర్డర్-గావస్కర్ ట్రోఫీ చాలా కీలకం. ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడకుండా డబ్ల్యూటీసీ ఫైనల్కు చేరాలంటే భారత్ 4-0తో ఈ సిరీస్ను సొంతం చేసుకోవాల్సి ఉంటుంది. స్వదేశంలో కివీస్ చేతిలో పరాభవం ఎదుర్కొన్న టీమ్ఇండియా.. కంగారుల గడ్డపై ఎలా ఆడుతుందనేది ఆసక్తికరంగా మారింది. భారత జట్టు గత రెండు పర్యటనల్లో ఆసీస్ను ఓడించడం విశేషం.

# ప్రభాస్ జైత్రయాత్రకు 22 ఏళ్లు

తెలుగు సినిమాను పాన్ ఇండియా స్థాయికి చేర్చిన హీరో రెబెల్ స్టార్ ప్రభాస్. ఆయన నట ప్రస్థానం నేటికి 22 ఏళ్లకు చేరుకుంది. 2022, నవంబర్ 11న ప్రభాస్ మొదటి సినిమా "ఈశ్వర్" ప్రేక్షకుల ముందుకొచ్చింది. తొలి చిత్రమే ఘన విజయం సాధించి ప్రభాస్ అప్రతిహత నట ప్రస్థానానికి పునాది వేసింది. ఈశ్వర్ లో ఎంతో ఆత్మవిశ్వాసంతో నటించిన ప్రభాస్‌ను చూసి ఫ్యూచర్ స్టార్ అని అప్పుడే డిక్లేర్ చేశారు. వారి అంచనాలు మించేలా స్టార్‌గా ప్రపంచ ఖ్యాతిని దక్కించుకుంటున్నారు ప్రభాస్.

'రాఘవేంద్ర', 'వర్షం', 'అడవిరాముడు', 'చక్రం', 'ఛత్రపతి', 'పౌర్ణమి', 'యోగి', 'మున్నా' 'బుజ్జిగాడు' 'బిల్లా', 'ఏక్‌నిరంజన్', 'డార్లింగ్', 'మిస్టర్ పర్‌ఫెక్ట్', 'రెబల్', 'మిర్చి' వరకు ప్రభాస్ జర్నీ ఒక ఫేజ్ అయితే బాహుబలితో ఆయన పాన్ ఇండియా జర్నీ బిగిన్ అయ్యింది. బాహుబలి రెండు చిత్రాల తర్వాత సాహో, సలార్, కల్కి 2898ఎడి సినిమాలతో దిగ్విజయంగా వరుస బ్లాక్ బస్టర్స్ అందుకుంటున్నాడు. ప్రభాస్ రెండు సార్లు(బాహుబలి 2, కల్కి 2898 ఎడి) వెయ్యి కోట్ల రూపాయల గ్రాస్ సినిమాలను ఖాతాలో వేసుకోవడం ఒక రేర్ రికార్డ్. ఓవర్‌సీస్ మార్కెట్‌లో పది మిలియన్లకుపైగా వసూళ్లను సాధించిన తొలి హీరోగా ప్రభాస్ నిలిచారు.

ప్రభాస్ ప్రస్తుతం భారీ పాన్ ఇండియా సినిమాలు లైనప్ చేసుకున్నారు. మారుతి డైరెక్షన్ లో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ది రాజా సాబ్, ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో హొంబలే ఫిలింస్ నిర్మిస్తున్న సలార్ 2, సందీప్ వంగా దర్శకత్వంలో టీ సిరీస్ నిర్మిస్తున్న స్పిరిట్, హను రాఘవపూడి దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న సినిమా.



# 'దిల్ రాజు డ్రీమ్స్' ద్వారా కొత్త టీంతో చిత్రాలు



కొత్త టాలెంట్‌ను ప్రోత్సహించే క్రమంలో 'దిల్ రాజు డ్రీమ్స్' లోగోను ప్రముఖ నిర్మాత దిల్ రాజు లాంచ్ చేశారు. త్వరలోనే వెబ్ సైట్‌ను కూడా లాంచ్ చేయబోతోన్నారు. ఈ మేరకు దిల్‌రాజు మీడియా సమావేశంలో దిల్ రాజు డ్రీమ్స్ గురించి అనేక విషయాలను పంచుకున్నారు.

కొత్త వాళ్లను, కొత్త కంటెంట్‌ను ఎంకరేజ్ చేసేందుకు ఈ దిల్‌రాజు డ్రీమ్స్‌ను ప్రారంభించాను. దర్శక, నిర్మాతలు, హీరో హీరోయిన్లు ఇలా ఎవ్వరైనా సరే ఇంట్రెస్ట్ ఉన్న వాళ్లు, కంటెంట్ ఉన్న వాళ్లు దిల్‌రాజు టీంను అప్రోచ్ అవ్వొచ్చు. ఈ మేరకు ఓ వెబ్ సైట్‌ను లాంచ్ చేయబోతు న్నాం. ఆ వెబ్ సైట్ ద్వారా మీ కంటెంట్ మా టీంకు చేరుతుంది. వారంలో ఒక రోజు నేను ఈ టీం తెచ్చిన స్క్రిప్ట్‌లను వింటాను. నా బర్త్ డే సందర్భంగా అయినా లేదా న్యూయర్ సందర్భంగా అయినా ఈ కొత్త వెబ్ సైట్‌ను లాంచ్ చేస్తాం. నాకు సన్నిహితులైన స్టార్ హీరోలను, దర్శకు లందరినీ పిలిచి ఆ వెబ్ సైట్‌ను గ్రాండ్‌గా లాంచ్ చేస్తాం. దీనిపై త్వరలోనే అప్‌డేట్ ఇస్తాం. ఇప్పటికే ఇద్దరు ఎన్నారై నిర్మాతలు దిల్ రాజు డ్రీమ్స్ ద్వారా రెండు ప్రాజెక్టులను చేస్తున్నారు. కొత్త వాళ్లందరికీ ఇదొక ప్లాట్ ఫాంగా ఉండాలని అనుకుంటు న్నాను. ఇక్కడ ఎలాంటి రికమండేషన్స్ ఉండవు. అందరూ వెబ్ సైట్స్ ద్వారానే అప్రోచ్ అవ్వాలి. 20 నిమిషాల స్క్రిప్ట్‌ను అందులో పెట్టాల్సి ఉంటుంది. అది మా టీం చూస్తుంది. ఆ తరువాత వడపోత కార్యక్రమం తరు వాత నా వద్దకు వస్తుంది. ఈ కొత్త కథలను వినేందుకు వారంలో ఒక రోజు ఇకపై తప్పకుండా కేటాయిస్తాను.

# కుబేర ఫస్ట్ గ్లింప్స్



సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న, నేషనల్ అవార్డ్-విన్నింగ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియన్ మూవీ 'కుబేర' ఫస్ట్ గ్లింప్స్ ఈ నెల15న విడుదల కానుంది. తాజాగా విడుదలైన పోస్టర్ నాగార్జునను మెలాంకోలిక్ లైట్‌లో ప్రజెంట్ చేస్తూ, క్యారెక్టర్ ఎమోషనల్ డెప్త్‌పై అందరిలో ఆసక్తిని పెంచింది. క్యూరియాసిటీ క్రియేట్ చేసిన పోస్టర్‌లో నాగార్జున ఖరీదైన సోఫాలో కూర్చుని ఆలోచిస్తున్నట్లు కనిపించారు. అతని చుట్టూ సంపద ఉన్నప్పటికీ, అతని కళ్ళలోని ఎమోషన్ ఒక కాంప్లికేట్ లైఫ్‌ని చూపిస్తున్నాయి.

కుబేర నుంచి ఇప్పటికే విడుదలైన ధనుష్, నాగార్జు, రష్మిక మందన్న క్యారెక్టర్ పోస్టర్స్ స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేశాయి. శేఖర్ కమ్ముల అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి SVCLLPపై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు నిర్మిస్తున్న కుబేర సస్పెన్స్ ఎలిమెంట్స్‌తో గ్రిప్పింగ్ యాక్షన్ థ్రిల్లర్. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాలో జిమ్ సర్భ్ కీలక పాత్ర పోషిస్తున్నారు.

# టాలీవుడ్ దర్శకుడి రెండో వివాహం



తన కంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుల్లో క్రిష్ జాగర్లమూడి ఒకడు. తన జీవితంలో మరో కొత్త అధ్యాయానికి నాంది పలికాడు. క్రిష్ వివాహం చేసుకోబోతున్నట్లు గత కొంతకాలంగా అనేక రకాల కథనాలు వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. ప్రేమ వివాహం చేసుకోవడానికి సిద్ధమైనట్లు టాక్ వచ్చింది. అందుకే షూటింగ్‌కి కూడా కాస్త బ్రేక్ ఇచ్చాడు. ఇక ఫైనల్‌గా నేడు హైదరాబా ద్‌కు చెందిన ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రీతి చల్లాను ఇటీవల వివాహం చేసుకున్నారు. ప్రీతి చల్లాకు రెండో వివాహం కాగా, క్రిష్‌కు కూడా ఇదే రెండో వివాహం. గతంలో ప్రీతి వివాహం చేసుకున్న కొన్నాళ్ళకు పలు కారణాల వల్ల ఆమె భర్తతో విడాకులు తీసుకుంది. ప్రీతికి కొడుకు కూడా ఉన్నాడు. క్రిష్ గతంలో రమ్య అనే డాక్టర్‌ను వివాహం చేసు కున్న విషయం తెలిసిందే. అయితే, వారి మధ్య కూడా వివాహ సంబంధాలు సజావుగా లేకపోవడంతో 2018లో విడా కులు తీసుకున్నారు. ఆ తర్వాత క్రిష్ సింగిల్‌గా ఉన్నాడు. ఇప్పుడు, ప్రీతి చల్లాతో మరో కొత్త జీవితానికి శ్రీకారం చుట్టడం అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ వివాహం హైదరాబాద్‌లోని అత్యంత సన్నిహితుల సమక్షంలో సింపుల్‌గా జరిగింది. క్రిష్ సినిమా రంగంలో తన సత్తాను నిరూపించుకున్న దర్శకుల్లో ఒకరు. ఆయన మొదట్లోనే 'గమ్యం' చిత్రంతో ప్రేక్షకుల మనసులను గెలుచుకున్నారు. ఈ సినిమా విమర్శకుల ప్రశంసలను అందుకోవడంతో పాటు మంచి కమర్షియల్ సక్సెస్ కూడా సాధించింది.

# నవంబర్ 14న 'రాబిన్‌హుడ్' టీజర్



హీరో నితిన్ యూనిక్ యాక్షన్, హీస్ట్ కామెడీ ఎంటర్‌టైనర్ 'రాబిన్‌హుడ్'. శ్రీలీల హీరోయిన్ గా నటిస్తున్నారు. వెంకీ కుడుముల దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని అత్యున్నత స్థాయి ప్రొడక్షన్, టెక్నికల్ వాల్యూస్ తో భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. మేకర్స్ క్రేజీ అప్డేట్ ఇచ్చారు. 'రాబిన్‌హుడ్' టీజర్ రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న 'రాబిన్‌హుడ్' టీజర్ నవంబర్ 14న రిలీజ్ కానుంది.

ఈ చిత్రాన్ని నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. సాయి శ్రీరామ్ డీవోపీగా పని చేస్తున్నారు. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ప్రవీణ్ పూడి ఎడిటర్, రామ్‌కుమార్ ఆర్ట్ డైరెక్టర్. ఎంటర్ టైనింగ్ అడ్వంచర్ 'రాబిన్‌హుడ్' క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 20న గ్రాండ్‌గా థియేటర్స్ లో విడుదల కానుంది.

# విజయ్ ఫొటోగ్రాఫర్‌గా సాహిబా



వరల్డ్ వైడ్ గా ఛాట్ బస్టర్స్ లో నిలిచిన "హీరియే" సాంగ్ తర్వాత టాలెంటెడ్ మ్యూజిక్ కంపోజర్, సింగర్ జస్లీన్ రాయల్ తన కొత్త సాంగ్ "సాహిబా"తో మరోసారి మ్యూజిక్ లవర్స్ ముందుకు రాబోతున్నారు. "హీరియే" పాటలో, స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ మెరవగా.. ఇప్పుడు "సాహిబా" మ్యూజిక్ ఆల్బమ్‌లో సెన్సేషనల్ స్టార్ విజయ్ దేవరకొండ నటించారు. విజయ్‌కు జోడీగా రాధిక మదన్ కనిపించను న్నారు. వీరు ఫస్ట్ టైమ్ స్క్రీన్ షేర్ చేసుకుంటు న్నారు. "సాహిబా" మ్యూజిక్ ఆల్బమ్‌కు సుధాంశు సరియా దర్శకత్వం వహించారు. తన సరికొత్త సంగీత శైలి, భావోద్వేగాలతో "సాహిబా" పాటను శ్రోతల ముందుకు తీసుకురాబోతున్నారు జస్లీన్ రాయల్. ఈ పాట చిరకాలం మ్యూజిక్ లవర్స్ మనసుల్లో నిలిచిపోయేలా రూపొందించారు. మేకర్స్ "సాహిబా" ప్రోమోని విడుదల చేశారు. ఈ సాంగ్ ప్రోమోలో విజయ్ దేవరకొండ ఫోటోగ్రాఫర్ గా కనిపించారు. విజయ్, రాధిక మదన్ స్క్రీన్ ప్రెజెన్స్ ఆకట్టుకుంది. "సాహిబా" కంప్లీట్ మ్యూజిక్ వీడియో ఈ నెల 15న విడుదల కానుంది.

# 'భైరవం' నుంచి గజపతి వర్మగా మనోజ్ మంచు



దర్శకుడు విజయ్ కనకమేడల డైరెక్ట్ చేస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ 'భైరవం' బిగ్గెస్ట్ స్టార్ కాస్ట్‌తో స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేస్తోంది. బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్ ఫస్ట్ లుక్ పోస్టర్స్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతిలాల్ గడ సమర్పణలో శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ హైబడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ చిత్రం నుంచి గజపతి వర్మగా రాకింగ్ స్టార్ మనోజ్ మంచు ఫస్ట్ లుక్ పోస్టర్ ని రిలీజ్ చేశారు, ఇది సోషల్ మీడియా, ఫిల్మ్ సర్కిల్‌లలో సంచలనం సృష్టించింది. ఈ చిత్రం రాకింగ్ స్టార్ మనోజ్ మంచు బిగ్ స్క్రీన్‌పై పవర్ ఫుల్ రిటర్న్‌ని సూచిస్తోంది. పోస్టర్‌లో, రాకింగ్ స్టార్ మనోజ్ మంచు గజపతి వర్మగా ఫెరోషియస్, రగ్గడ్ అవతార్‌లో కనిపించారు. పవర్ ఫుల్, ఇంటెన్స్ లుక్, బోల్డ్ ఫిజిక్, కమాండింగ్ స్క్రీన్ ప్రజెన్స్ తో అదరగొట్టారు. ఈ పోస్టర్ క్యూరి యాసిటీని రేకెత్తిస్తోంది. స్టైలింగ్ రాకింగ్ స్టార్ మనోజ్ మంచు ఇంతకు ముందు చూడని పాత్రలో కనిపించబోతున్నారు. ప్రతి రివీల్‌తో భైరవం చుట్టూ ఉన్న ఉత్సాహం పెరుగుతోంది. బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్ లుక్ పోస్టర్లు భారీ అంచనాలను నెలకొల్పాయి.

# 20 ఏళ్ల తర్వాత కూడా చెప్పుకునేలా 'మట్కా'

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'మట్కా'. కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి హై బడ్జెట్ తో నిర్మించారు. మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ మూవీ టీజర్, ట్రైలర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ జివి ప్రకాష్ కుమార్ కంపోజ్ చేసిన మట్కా ఆల్బమ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న 'మట్కా' నవంబర్14న ప్రేక్షకులు ముందుకు రానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ కరుణ కుమార్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.



మట్కా కథకి ఆద్యం ఎక్కడ పడింది ?

మట్కా కథకి ఆద్యం ఒక ఫ్యామిలీ మ్యారేజ్ ఫంక్షన్‌లో పడింది. మా అత్తగారిది వైజాగ్. ఓ మ్యారేజ్ ఫంక్షన్‌కి వెళ్ళినప్పుడు ఫ్యామిలీ అంతా కూర్చుని పిచ్చాపాటి మాట్లాడుకుంటున్నాం. మా వైఫ్ తరపున బంధువుల్లో ఒక అతను పంటర్‌గా పని చేశాడు. ఏజెంట్స్ లా అన్నమాట. అప్పుడు ఫస్ట్ టైం ఈ మట్కా గేమ్ గురించి విన్నాను. ఆ మాటల సందర్భంలో వైజాగ్ లో నైట్ క్లబ్బులు, క్యాబరీలు ఉండేవని తెలుసుకున్నాను. నేనెప్పుడూ వైజాగ్ వెళ్ళినా జగదాంబతో ఆగిపోయావడిని. వైజాగ్ వన్ టౌన్ గురించి, అక్కడ కల్చర్ తెలుసుకున్నప్పుడు చాలా ఆసక్తికరంగా అనిపించింది. అక్కడి నుంచి అసలు ఈ గేమ్ ఎవరిది అనేది పరిశోధించడం మొదలుపెట్టాను. ఒక కథకుడిగా దీన్ని 'వాడిపోయిన పువ్వులు' పేరుతో ఒక షార్ట్ స్టోరీగా రాయాలనుకున్నాను. కానీ రాస్తున్నప్పుడు ఇది సినిమా మెటీరియల్ అని అర్థమైంది. అప్పుడు ఒక ట్రీట్మెంట్ వెర్షన్ రాసుకున్నాను. అది ఫస్ట్ డ్రాఫ్ట్. ఈరోజు చూస్తున్నది 12 డ్రాఫ్ట్.

ఇందులో మీ మార్క్ చెప్పడానికి స్కోప్ దొరికిందా?

మన దగ్గర అద్భుతమైన కథలు, సాహిత్యం వుంది. మనం తీసినన్నీ గొప్ప సినిమాలు ఎవరూ తీయలేదు. 'మాలపిల్ల' అనే సినిమా అందరికంటే ముందు మనం తీశాం. గొప్ప సాహిత్యం, కథలు, కల్చర్ వున్న తెలుగు నేల మనది. తమిళం, మలయాళం కంటే సూపర్ రూటెడ్ కథలు మనదగ్గర వున్నాయి. 'మట్కా' నా స్టయిల్ అఫ్ స్టోరీ టెల్లింగ్‌తో ఒక కథని అందరినీ అలరించేలా చెప్పేలానే వుంటుంది. మట్కా పక్కా కమర్షియల్ సినిమా. చాలా స్టయిలీష్ ఫిల్మ్ మేకింగ్ లో చేసిన సినిమా.

# 'దేవకీ నందన వాసుదేవ'



అశోక్ గల్లా, అర్జున్ జంధ్యాల, లలితాంబిక ప్రొడక్షన్స్ 'దేవకీ నందన వాసుదేవ' పవర్‌ఫుల్ బ్యాటిల్ ఆఫ్ గుడ్ వర్సెస్ ఈవిల్ యాక్షన్ ప్యాక్డ్ ట్రైలర్ లాంచ్ తొలి సినిమా 'హీరో'తో ఆకట్టుకున్న యంగ్ హీరో అశోక్ గల్లా తన సెకెండ్ మూవీ 'దేవకీ నందన వాసుదేవ'తో వస్తున్నారు. గుణ 369 అర్జున్ జంధ్యాల దర్శకత్వంలో, లలితాంబిక ప్రొడక్షన్స్ పతాకంపై సోమినేని బాలకృష్ణ నిర్మించారు. నల్లపనేని యామిని సమర్పిస్తున్నారు. రానా దగ్గుబాటి, సందీప్ కిషన్ కలిసి ఈ చిత్రం థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేసి అశోక్ గల్లా, టీంకి శుభాకాంక్షలు తెలిపారు. సుదర్శన చక్రాన్ని కలిగి ఉన్న భూమిపై ఉన్న ఏకైక వాసుదేవ విగ్రహం గురించి వివరిస్తూ పవర్ ఫుల్ వాయిస్ ఓవర్‌తో ట్రైలర్ ప్రారంభమవుతుంది. అశోక్ గల్లా తన యాక్షన్-ప్యాక్డ్ పాత్రలో ఇంటెన్స్ ఫైట్ సీన్‌తో పరిచయం అయ్యారు. హీరో రానా మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. సాయి మాధవ్ నాకు రుణపడి ఉన్నాను అని చెప్పారు. కానీ నేనే ఆయనకి రుణపడి ఉన్నాను. నాకు కృష్ణం వందే జగద్గురుంతో 'కృష్ణతత్వం' అంటే ఏంటో నేర్పించింది ఆయనే. ఆయనని ఎప్పుడు కలిసిన 'దేవుడంటే సాయం' అనే ఒక లైన్ గుర్తు ఉంటుంది. ఆ ఒక్క పదం నా జీవితాన్ని మార్చేసింది. ఆ రోజు నుంచి నాకు వీలైన ఏ సహాయం చేయాలనుకున్న చేస్తాను.

# "ఓ హసీనా!"
## లిరికల్ వీడియో సాంగ్

ఇరవై ఏళ్ళ క్రితం వచ్చిన '6 టీన్స్' సినిమాకు సీక్వెల్‌గా కొత్త కంటెంట్‌తో రిఫ్రెషింగ్ ఫీల్‌తో వస్తున్న సినిమా రిస్క్- ఏ గేమ్ అఫ్ యూత్'. ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ ఘంటాడి కృష్ణ (జి కె) స్వీయ దర్శకత్వంలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎటువంటి పాత్రనైనా అవలీలగా పోషించి, ప్రేక్షకులను మెప్పించే రాజీవ్



కనకాల,అనీష్ కురువిళ్ళ ఈ చిత్రంలో ప్రత్యేక నటన శైలితో కనిపించబోతున్నారు. యూట్యూబ్ లో సంచలనం సృటించిన మనసా... చెలియా... వంటి వీడియో ఆల్బమ్స్‌లో పాపులర్ అయినా సందీప్ అశ్వా హీరోగా, తరుణ్ సాగర్, అర్జున్ ఠాకూర్, విశ్వేష్‌లు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. సన్య ఠాకూర్, జోయా ఝవేరి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం ప్రమోషన్స్‌లో భాగంగా నిన్న11.11 రాత్రి ఘం 11: 11నిలకు సెకండ్ సింగల్ లిరికల్ వీడియో సాంగ్‌ని ప్రముఖ నటుడు సత్యం రాజేష్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ నటుడు సత్యం రాజేష్ మాట్లాడుతూ..."నా కెరీర్ బిగినింగ్ లో... ఘంటాడి కృష్ణ సాంగ్స్ అప్పుటి సి డి ల్లో రిపీట్ చేస్తూ వినేవాడిని.

# రాకేష్ వర్రే జితేందర్ రెడ్డి పాత్రలో ఒదిగిపోయి నటించారు

## - కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



రాకేష్ వర్రే టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం జితేందర్ రెడ్డి. ఉయ్యాలా జంపాల, మజ్ను సినిమాలు తీసిన విరించి వర్మ దర్శకత్వం వహించారు. 1980 కాలంలో జగిత్యాల చుట్టు పక్కల జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన సినిమా 'జితేందర్ రెడ్డి'. ముదుగంటి క్రియేషన్స్ పై ముదుగంటి రవీందర్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. నిజ జీవిత సంఘటనల ఆధారంగా ఈ సినిమా తెరకెక్కడం ఆసక్తికర అంశం. ఈ సినిమా ఈ నెల 8న ప్రేక్షకులు ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. నేడు ఈ సినిమాని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చూసి జితేందర్ రెడ్డితో ఆయనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ : గతంలో నేను జితేందర్ రెడ్డి కలిసి భారతీయ జనతా పార్టీ యువ మోర్చాలో పనిచేసాము. ఆయన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, అఖిల భారత విద్యా పరిషత్ కార్యకర్తగా వ్యవహరించారు. ఆయన అప్పట్లోనే పేద ప్రజలను, బడుగు బలహీన వర్గాల ప్రజలను సంఘటితం చేసి వాళ్ళ కష్టాలను తెలు సుకొని వాళ్ల కోసం నిలబడిన వ్యక్తి. జాతీయ భావజాలంతో, వీరోచిత పోరాట పటిమతో చరిత్రలో తన కంటూ ఒక స్థానాన్ని సంపాదించుకున్న గొప్ప వ్యక్తి జితేందర్ రెడ్డి. వరంగల్‌లో అప్పట్లో జరిగిన అటల్ బిహారీ వాజ్‌పేయి సభకు తనవంతుగా జగిత్యాల ప్రాంతం నుంచి 50 బస్సుల ద్వారా పేద ప్రజలను, యువకులను సంఘటితం చేసి ఆ మీటింగ్ ని విజయవంతం చేసిన వ్యక్తి జితేందర్ రెడ్డి. తనకు ప్రాణహాని ఉందని తెలిసి కూడా వెనుతిరగకుండా ప్రజల కోసం ప్రజలతో ఉంటూ పోరాటం చేసిన వ్యక్తి. 72 బుల్లెట్లు ఆయన శరీరంలోకి దింపి నక్సలైట్లు అయనను ఏవిధంగా హత్య చేశారు అనేది ఈ సినిమాలో చూపించడం జరిగింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.